07-10Pg1exHMNWJQE.qxd:07-10Pg1exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1


మొజాయిక్ సాహిత్య వేదిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-10-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 246 పేజీలు: 16 వెల: 6.50




ఫ్రెడ్ రామ్స్‌డెల్ మేరీ ఇ.బ్రుంకోవ్ షిమోన్ సకాగుచి

## మెడిసిన్‌లో ముగ్గురికి నోబెల్

2లో

రోగనిరోధక శక్తిపై పరిశోధనలకు అత్యున్నత పురస్కారం

ఇద్దరు అమెరికన్లు, ఒకరు జపాన్ శాస్త్రవేత్త

## మోగిన బీహార్ నగారా

# రెండు దశల్లో ఎన్నికలు



సిఇసి జ్ఞానేష్ కుమార్

### నవంబరు 6, 11న పోలింగ్, 14న కౌంటింగ్

### షెడ్యూలు విడుదల చేసిన ఇసి

#### తెలంగాణలోని జూబ్లీహిల్స్ సహా 7 రాష్ట్రాల్లో 8 సీట్లకు ఉప ఎన్నికలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అక్టోబరు 10న తొలి దశ నోటిఫికేషన్ విడుదల కానుండగా, అక్టోబర్ 13న రెండో దశకు నోటిషికేషన్ జారీ కానుంది. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. బీహార్‌తో ఏడు రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ ఉప ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13న నోటిఫికేషన్ జారీ కానుండగా, నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. షెడ్యూల్ విడుదలైనందున తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఇసి వెల్లడించింది. సోమవారంనాడిక్కడ కేంద్ర ఎన్నికల కమిషన్ >>2

## పావలా వడ్డీకే

# విదేశీ విద్యా రుణాలు

విద్యార్థులకు ప్రభుత్వం హామీ

అన్ని హాస్టళ్లు రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్పు

అన్ని వర్గాలు బలోపేతం కావాలి

సంక్షేమ శాఖల సమీక్షలో సిఎం చంద్రబాబు



సోమవారం బిసి సంక్షేమ వాస్టళ్లు, త్రిపుల్‌ఐటి విద్యార్థులతో సిఎం చంద్రబాబునాయుడు భేటీ అయిన దృశ్యం

**విజయవాడ, అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యార్థులకు సిఎం నారా చంద్రబాబు నాయుడు మరోవరం ఇవ్వాలని నిర్ణయించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిమితి లేకుండా, ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని చెప్పారు. అలాగే దేశంలో ఐఐటి, ఐఐఎం నీట్ వంటి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింప చేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకురుణాలు ఇవ్వడంతోపాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సిఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామని అన్నారు. మరోవైపు బిసి విద్యార్థులు ఐఐటి, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేది తన సంకల్పమని, అధికారులు ఇందుకోసం కృషి చేయాలని సిఎం చెప్పారు. హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్లలో మౌలికవసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో హైజీన్ పరిస్థి >>2

## సుప్రీం సిజెపై దాడికి యత్నం

కోర్టు హాలులోనే షూ విసిరిన లాయర్

అతడిని అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది

నన్ను ప్రభావితం చేయలేరు: చీఫ్ జస్టిస్ గవాయ్



లాయర్ కిషోర్ రాకేశ్    సిజెఐ బిఆర్ గవాయ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** సుప్రీంకోర్టులో ఇవాళ సిజెఐ బిఆర్ గవాయ్‌పై ఓ లాయర్ తన షూ విసిరేందుకు ప్రయత్నించారు. సిజెఐ కూర్చున్న డయాస్ వద్దకు ఓ లాయర్ వెళ్లి తన కాలుకున్న షూను తీసి, జడ్జీ మీదకు విసిరే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఓ కేసు వాదనల సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే అక్కడే ఉన్న సెక్యూరిటి సిబ్బంది వెంటనే కలగజేసుకుని ఆ లాయర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని బయటకు తీసుకెళ్లారు. ఆ లాయర్‌ను కిషోర్ రాకేశ్‌గా గుర్తించారు. కోర్టు రూమ్ నుంచి బయటకు తీసుకెళ్తున్న సమయంలో ఆ లాయర్ సనాతన ధర్మంపై నినాదాలు చేసినట్లు తెలుస్తోంది. సనాతన్ కా అప్మాన్ నహీ సహింగే సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదని ఆ లాయర్ అన్నారు. సిజెఐ గవాయ్ >>2

## పెట్టుబడులు పెంచండి

### టాటాగ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలో భేటీ అయ్యారు. ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సిఇఒ సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సిఇఒ మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సిఇఒ మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సిఇఒ >>2

## కల్తీ దగ్గుమందు రాష్ట్రానికి రాలేదు..



### ఔషధాల నాణ్యతపై నిరంతర నిఘా

### - ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 12 మంది చిన్నారుల మరణాలకు దారితీసిన కల్తీ దగ్గు మందు సదరు కంపెనీ నుంచి రాష్ట్రానికి సరఫరా కాలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఔషధ దుకాణాలకు,ప్రభుత్వాసుత్రులకు సదరు కంపెనీ దగ్గు మందు పంపిణీ జరగలేదని వెల్లడించారు. తాజా పరిణామాలపై మంత్రి సత్యకుమార్‌కు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, రాష్ట్ర ఔషధ >>2




07-10pg2exHMNWJQEP.qxd:07-10pg2exHMNWJQEP.qxd 1/1/02 6:40 AM Page 1






సోమవారం 'స్వచ్ఛతా అవార్డుల ప్రదానం' కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

## త్వరలో 100 స్వచ్ఛ రథాలు అందుబాటులోకి

### స్వచ్ఛత అవార్డుల కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

### జై స్వచ్ఛ సేవక్ అంటూ జై కొట్టించిన ముఖ్యమంత్రి

### పారిశుధ్య కార్మికులు వీరులే: సిఎం

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు..

అపరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలనే దానిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు అన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణపై సిఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. కంగ్రాట్స్ నారాయణ అంటూ సభాముఖంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు. గతేడాది అక్టోబర్ 2కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందని గుర్తుచేశారు. ఏం చేస్తారో తెలియదు.. కానీ వచ్చే అక్టోబర్ 2కు మాత్రం చెత్త పూర్తిగా ఎత్తేయాల్సిందే.. ఎలా ఊడుస్తారో ఊడ్చకోమన్నానని చెప్పినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. దృఢ సంకల్పంతో పనిచేసిన నారాయణకు అభినందనలు అంటూ.. ప్రశంసలు కురిపించారు. ఈ అక్టోబరు 2 కంటే 15 రోజుల ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన ఇల్లు, మన ఊరు, మన వీధులను నిరంతరం శుభ్రంగా ఉంచుతోన్న పారిశుధ్య కార్మికులకు వందనం అన్నారు.అపరిశుభ్రతను తరిమేసే వాళ్లు నిజమైన వీరులు అని అభినందించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనికులు టెర్రరిస్టులను ఏరి వేశారున్నారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేసే పారిశుధ్య కార్మికులు కూడా వీరులే అన్నారు.

**రాత్రిపూట క్లీనింగ్ విధానం కూడా అమలు చేశాం**

గ్రీన్ పాస్ పోర్టు ద్వారా విద్యార్థులలో చెట్లు పెంచే అలవాటును పెంచుతున్నాం యూజ్ అండ్ త్రో పాలసీ కాదు... యూజ్‌రికవర్‌రీ యూజ్ పాలసీ అమలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు.

## మెడిసిన్‌లో ముగ్గురికి నోబెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** వైద్య రంగంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ పురస్కారం లభించింది. రోగనిరోధక వ్యవస్థ (పెరిఫిరల్ ఇమ్యూన్ టోలరెన్స్)పై పరిశోధనలకు గాను మేరీ ఇ.బ్రుంకోవ్, ఫ్రెడ్ రామ్స్ డెల్, షిమోన్ సకాగుచిలు అత్యున్నత అవార్డుకు ఎంపికయ్యారు. వారు చేసిన పరిశోధనలు క్యాన్సర్, ఆటో ఇమ్యూన్ రోగాలకు నూతన చికిత్సా విధానాల అభివృద్ధికి దోహదపడతున్నాయి. నోబెల్‌కు ఎంపికైన వారికి డిప్లొమా, బంగారం పతకంతో సహా 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్‌లు (సుమారు రూ.10.38 కోట్లు) అందిస్తారు. ఈ మేరకు నోబెల్ కమిటీ ఛైర్మన్ ఒల్లీ కాంపె ఒక ప్రకటనలో వెల్లడించారు. నోబెల్ పురస్కారం అందుకున్న వారిలో ఇద్దరు అమెరికన్లు, ఒక జపాన్ శాస్త్రవేత్త ఉన్నారు. మేరీ ఇ బ్రుంకోవ్ అమెరికాలోని సియాటెల్‌లో ఉన్న ఇన్సిటిట్యూట్ ఫర్ సిస్టమ్స్ బయోలజీలో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్న సోనోమా బయోథెరపాటిక్స్‌లో పనిచేస్తున్నారు. షిమోన్ సకాగుచి జపాన్‌లోని ఒసాకా యూనివర్సిటీలో విధులు నిర్వర్తిస్తున్నారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంలో ముగ్గురు పరిశోధకులు కీలక విషయాలను గుర్తించారు. శరీరంలోని అత్యంత శక్తివంతమైన రోగనిరోధక వ్యవస్థను నియంత్రించాల్సి ఉంటుందని, లేదంటే ఆ వ్యవస్థ మన శరీర అవయవాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. రోగనిరోధక వ్యవస్థ శరీరాన్ని దెబ్బతీయకుండా ఉండే పెరిఫరల్ ఇమ్యూన్ టాలరెన్స్ గురించి ముగ్గురు శాస్త్రవేత్తలు స్టడీ చేసినట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది. రోగనిరోధక వ్యవస్థలో సెక్యూర్టీ గార్డుల్లా పనిచేస్తున్న రెగ్యులేటరీ టీ కణాల గురించి శాస్త్రవేత్తలు ఆవిష్కరణ చేశారు. ఈ టీ కణాలు మన శరీరంపై ఇమ్యూన్ కణాలు దాడి చేయకుండా నివారిస్తాయని గుర్తించారు. టీ కణాల అధ్యయనంవల్ల మన రోగనిరోధక వ్యవస్థ పనితీరు విధానంఅర్థమవుతుందని, దీనివల్ల ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు డెవలప్ కావడంలేదన్న విషయం తెలుస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## సుప్రీం సిజెపై దాడికి యత్నం

>> మాత్రం ఆ ఘటన పట్ల ఎటువంటి అధైర్యానికి లోనుకాలేదు. కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని కోరారు. ఇలాంటి వాటి వల్ల ఎవరూ విచలితులు కావొద్దు అని, తామేమీ చలించడం లేదని, ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని సిజెఐ గవాయ్ పేర్కొన్నారు. అయితే కొన్ని రోజుల క్రితం సిజెఐ గవాయ్ ఓ కేసులో చేసిన వ్యాఖ్యల వల్లే ఈ ఘటన జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఖజురహోలోని ఏడు అడుగుల విష్ణు విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలని దాఖలు చేసిన కేసులో సిజెఐ గవాయ్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఆ కేసును ఆయన డిస్మిస్ చేస్తూ వెళ్లి ఆ దేవుడినే అడుక్కోవాలని కామెంట్ చేశారు. విష్ణువుకు వీరభక్తుడిని అని చెప్పుకుంటున్నావు కాదా, వెళ్లి ఆ దేవుడినే ప్రార్థించుకో, అదో ఆర్కియాలజీ సైట్ అని, దానికి ఎఎస్ఐ పర్మిషన్ అవసరం ఉంటుందని ఆ కేసులో సిజెఐ వ్యాఖ్యానించారు. ఖజురహో కేసులో సిజెఐ గవాయ్ చేసిన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో తీవ్ర దుమారం చెలరేగింది. మతపరమైన భావాలను కించపరిచినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ వివాదానికి ఆయన తనదైన స్టయిల్‌లో తెరిదించారు. రెండు రోజుల తర్వాత ఓ కేసులో స్పందిస్తూ తానేమీ ఏ మతాన్ని అమర్యాదపరచలేదన్నారు. అన్ని మతాలను గౌరవిస్తానని, కేవలం సోషల్ మీడియాలోనే తన వ్యాఖ్యలు ప్రచారం అయినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సిజెఐకి అండగా నిలిచారు. సోషల్ మీడియాల్లో కొన్ని సందర్భాల్లో ప్రతిచర్యలు భిన్నంగా ఉంటాయన్నారు.

## మీపై దాడి భారతీయులను ఆగ్రహానికి గురిచేసింది

### చీఫ్‌జస్టిస్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై షూ దాడిని ప్రధాని నరేంద్ర మోడీ ఖండించారు. భారత సిజెఐపై దాడికి యత్నించడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన సిజెఐతో మాట్లాడారు. మన సమాజంలో ఇలాంటి అనైతికమైన చర్యలకు తావు లేదని మోడీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌తో మాట్లాడాను. ఈరోజు ఉదయం సుప్రీంకోర్టు ఆవరణలో ఆయనపై జరిగిన దాడి భారతీయులను ఆగ్రహానికి గురి చేసింది. ఇలాంటి అనైతికమైన ఆమోదయోగ్యంకాని చర్యలకు మన సమాజంలో చోటు లేదు. సీజేఐపై దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

## స్వచ్ఛతలో దేశాన్ని అగ్రగామిగా నిలపడమే

## ప్రధాని మోడీ సంకల్పం

### రూ.96 వేల కోట్లతో పారిశుధ్య పనులు: మంత్రి సత్య కుమార్ యాదవ్

**శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబరు 06, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశంను పారిశుద్ధంలో అగ్రగామిగా ఉంచాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించుకున్నారని, అందుకోసం దేశ వ్యాప్తంగా 96 వేల కోట్ల రూపాయలతో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పుట్టపర్తి పట్టణంలో శిల్పారామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2014 అక్టోబర్ 2న ప్రారంభమైన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఇప్పటివరకు 96 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కు ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. దేశవ్యాప్తంగా 17 విభాగాల్లో సర్వేచేయగా అందులో రాష్ట్రానికి రెండు అవార్డులు దక్కడం విశేషమన్నారు. జిల్లాస్థాయిలో అవార్డులకు ఎంపికైన 47 మందిని అభినందించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రిఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ తాము నివసించే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే పరిశుభ్రతను పాటించడం ఒక బాధ్యతగా అలవాటుచేసుకోవాలన్నారు. తద్వారా పిల్లలకు డయేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడకుండా తగుజాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. పిల్లలు డయేరియా బారిన పడితే ఎదుగుదలతో పాటు ఆరోగ్యం క్షీణించి మృత్యువాత పడే అవకాశం ఉంటుందన్నారు.

గత 10 సంవత్సరాలలో డయే రియా, దోమకాటు వల్ల దాదాపు 60 వేల మందిని రక్షించినట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. గతంలో బహిర్భూ మికి వెళ్లాలంటే అక్క చెల్లెమ్మలు సూర్యోదయం మునుపు, సూర్యా అస్తమయం తర్వాత వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉండేదన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో 12కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిం చడం జరిగిందని, తద్వారా అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని నిలపడానికి ఈ కార్యక్రమం ఎంత గానో దోహద పడిందన్నారు.

**వారం - వర్జ్యం**

07-10-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
○ పౌర్ణమి ఉ.9.16, కృ.పాడ్యమి తె.5.54
రేవతి రా.1.26
వర్జ్యం : రా.7.11-8.27
దు.ఉ.8.22-9.10
ఉ.6.30-7.15
రాహుకాలం - మ.3.00-4.30

**వార్తాఫలం**

మేషం :దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

వృషభం: ఆరోగ్యం, వాహనాల విషయంలో కాస్త మెలుకువలోన వ్యవహరించండి.

మిథునం: కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

కర్కాటకం : మాట పట్టింపులో ఎంతో కాలంగా దూరమైన సన్నిహితులను కలుసుకుంటారు

సింహం:సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

కన్య : నూతన పెట్టుబడుల విషయంలో మెలుకువతో వ్యవహరించండి.

తుల : ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఉద్యోగులకు పదోన్నత పొందుతారు.

వృశ్చికం:ముఖ్యమైన వ్యవహారాలలో పెద్దల సలహాలు పాటించండి.

ధనుస్సు: సంతాన విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

మకరం: క్రమశిక్షణను పాటించడం వలన లాభపడతారు.

కుంభం:మీలోని ప్రతిభాపాటవాలు వెలుగు చూసే దిశగా ప్రయాణం సాగిస్తారు.

మీనం : ఒకానొక రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రయాణాలు.

శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్



సోమవారం పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు

### పైడిమాంబను దర్శించుకున్న

## గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**విజయనగరం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గజపతుల ఆడపడుచు శ్రీపైడితల్లి అమ్మవారిని మాన్సాస్ ఛైర్మన్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సోమవారం దర్శించుకున్నారు. సంప్రదాయానుసారం అశోక్ గజపతిరాజు కుటుంబ సమేతంగా కోట నుంచి బయలుదేరి, మేళ తాళాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాన్ని చేరుకొని పట్టు వస్త్రాలను సమర్పించారు. పైడిమాంబకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఆలయఅధికారులు అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అశోక్ గజపతిరాజు దంపతులకు ఆలయ పూజారులు ఆశీర్వచనం పలికి, అమ్మవారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో అశోక్ గజపతిరాజు కుమార్తె, విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఇతర ప్రముఖులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**యేడాదిలోగా ఆలయ అభివృద్ధి పనులు:**

ఏడాదిలోగా పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని అశోక్ గజపతిరాజు అన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే అభివృద్ధి పనులను మొదలు పెట్టామని, వచ్చే ఏడాది అమ్మవారి పండగ లోపల అవన్నీ పూర్తవుతాయని చెప్పారు. పైడితల్లి అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని ఆయన ఆకాంక్షించారు.

## కల్తీ దగ్గుమందు రాష్ట్రానికి రాలేదు..

>> నియంత్రణ పరిపాలనా ఇంచార్జి డైరెక్టర్ జనరల్, రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరీషా నివేదికలు అందచేశారు. కల్తీ దగ్గు మందు జాడ రాష్ట్రంలో లేనందున ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ సూచనలు అనుసరించి, రెండేళ్లలోపు ఉన్న చిన్నారులకు దగ్గు, జలుబుకు సంబంధించి ద్రవరూపంలో వైద్యులు మందులు సూచించొద్దని ఆదేశాలు పంపాలని అధికారులకు తెలిపారు. 'ఔషధ దుకాణాల వారికి సదరు కంపెనీ దగ్గు మందు సరఫరా జరిగినట్లు ఆనవాళ్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ల తనిఖీల్లో కనిపించలేదు. సదరు కంపెనీ నుంచి దగ్గు మందు పంపిణీ జరిగినట్లు దుకాణాల వారి వద్ద ఇన్వాయిస్‌లు కనిపించలేదు. దగ్గు మందు బాక్సులు దుకాణాల్లో కనిపించలేదు. డ్రగ్ ఇన్స్పెక్టర్ల ద్వారా తనిఖీల పరంపర ఇంకా జరుగుతూనే ఉంది. ఔషధ నియంత్రణ పరిపాలనా డైరెక్టర్ జనరల్ ప్రధాన కార్యాలయంలోని అధికార యంత్రాంగం నిత్యం పర్యవేక్షిస్తోంది" అని ఇంచార్జి డైరెక్టర్ జనరల్ గిరీషా ఆ నివేదికలో పేర్కొన్నారు. "ప్రభుత్వాసుపత్రులకు సరఫరా చేసేందుకు కొనుగోలుచేసే మందుల్లో సదరు కంపెనీ కల్తీ మందు లేదు. రాష్ట్రంలో 4 రకాల కంపెనీల దగ్గుమందులు వాడుతున్నాం. కాంబినేషన్ ఫార్ములేషన్ కాకుండా సింగిల్ మాలిక్యూల్ సిరప్ మా సంస్థ ప్రభుత్వాసుపత్రులకు పంపిణీ చేస్తోంది. మధ్యప్రదేశ్, రాజస్తాన్ రాష్ట్రాలలో కాంచీపురంకి చెందిన కంపెనీ శ్రీశాన్ ఫార్మస్యూటికల్స్ నుంచి కోల్డిఫ్ దగ్గు మందు కాంబినేషన్ రూపంలో సరఫరా జరిగింది. ఈ క్రమంలో డైఇథిలిన్ గ్లైకాల్ నిర్దిష్ట ప్రమాణాల కంటే అధిక మోతాదులో వాడిన కల్తీమందు ఆ రాష్ట్రాల్లో సరఫరా జరిగింది"అని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరిషా నివేదికలో వివరించారు.

## పెట్టుబడులు పెంచండి



సోమవారం టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేష్ భేటీ అయిన దృశ్యం

>> సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సిఇఒ వినాయక్ పాయ్, ఎస్ టి టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సిఇఒ బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో రాష్ట్ర అగ్రనేతల సమక్షాన ఈ నెలలో నిర్వహించనున్న టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. టాటా పవర్ రెన్యూవబుల్స్ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధి చేసే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసే మార్గాన్ని అన్వేషించాలని, రాష్ట్రంలో సెల్, మాడ్యూల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో టాటా ఎల్క్సి రీజనల్ ఆఫీస్/ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, తూర్పుతీరంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్‌లో సాఫ్ట్ వేర్ డిఫైండ్ వెహికిల్స్, అటానమస్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీస్, ఆధారిత మొబిలిటీ, మెడ్‌టెక్ ఇన్నోవేషన్‌ల వంటి రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించండి. టాటా ఆటోకాంప్ ఆధ్వర్యాన శ్రీసిటీలో ఎలక్ట్రిక్ వాహన భాగాలు, అధునాతన కంపోజిట్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించే అవకాశాలను అన్వేషించండి. ఇందుకు అవసరమైన భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రభుత్వం అందిస్తుంది. పెట్టుబడి పరిమాణాన్ని ఆధారంగా తీసుకుని ఇవి, ఎలక్ట్రానిక్ భాగాల తయారీ విధానంలో ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది. శ్రీసిటీలో ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి అవకాశాలను పరిశీలించండి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ నేతృత్వాన ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సంబంధించిన ఉత్పత్తి యూనిట్‌ను స్థాపించడానికి అవకాశాలను అన్వేషించండి. రక్షణ, భద్రతా వ్యవస్థల రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటులో ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండి. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్‌లో ఓసాట్ సదుపాయం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించండి. ఇందుకోసం అవసరమైన భూమిని కోరుకున్న ప్రదేశంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## విదేశీ విద్యా రుణాలు

>> తులు ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. నసనకోట, ఆత్మకూరు బిసి బాలికల పాఠశాలను రూ.2.65 కోట్లతో జూనియర్ కాలేజీగా ఉన్నతీకరించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. అలాగే తల్లికి వందనం పథకం నుంచి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌కు నిధులు ఇస్తామని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లు కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం చెల్లించాల్సి ఉందని వివరించారు. సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యత తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఇమామ్‌లు, పాస్టర్లకు బకాయిలు ఏమైనా ఉంటే వెంటనే విడుదల చేయాలన్నారు. హజ్ యాత్రకు దరఖాస్తుల గడువును పెంచేందుకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీ ఆడిట్ జరిగింది. ప్రస్తుతం వాటి ఆస్తుల స్థితిగతులు తెసుకునేందుకు మదింపు జరగాలన్నారు. ఆదరణ కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఆయా కుల వృత్తులకు ఉపయోగకరంగా ఉండాలని సిఎం అన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సిఎం అన్నారు. మత్స్యకార వర్గాలు సీవీడ్ లాంటి నూతన ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలన్నారు. వెనుకబడిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణతోనే ఆయా వర్గాలు ఎక్కువ ఆదాయాన్ని పొందగలవని చెప్పారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా. అందరికీ సంక్షేమ ఫలాలు దక్కేలాఅధికార యంత్రాంగం చూడాలని, సంతృప్తి పరచాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయ పరమైన ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పురోగతిలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బిసి భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 64 కులాల కార్పొరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు అన్ని వర్క్ షాపు నిర్వహించాలని సూచించారు. బిసి రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో ఈ ఏడాది ట్రిపుల్ ఐటికి ఎంపికైన వారిలో కొందరు విద్యార్థులు సమీక్షా సమావేశానికి ముందు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## రెండు దశల్లో ఎన్నికలు

>> ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి మీడియాతో మాట్లాడుతూ... బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 17 నూతన సంస్కరణలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఇవిఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగిస్తున్నట్లు చెప్పారు. 250 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అశ్వికదళాలతో గస్తీ నిర్వహించనున్నట్లు ఇసి పేర్కొంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వివరించారు. గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ కేటాయించామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌క్యాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం 4.53 లక్షల మందిని వినియోగిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్)తో ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగిందని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సమాధానమిచ్చారు.

బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు 38, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు 2 ఉన్నాయి. బీహార్‌లో 7.42 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. పురుష ఓటర్లు 3.92 కోట్లు, మహిళా ఓటర్లు 3.50 కోట్లు ఉన్నారు. 1,725 మంది ట్రాన్స్‌జెండర్స్ ఓటర్లున్నారు. 14 లక్షల మంది తొలి సారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వందేళ్లు పైబడి వయస్సున్న ఓటర్లు 14 వేల మందికి పైగా ఉన్నారని ఇసి పేర్కొంది. తొలి దశలో 121 స్థానాలకు, రెండో దశలో 122 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగనుంది. బీహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22లోపు ముగియనుంది. ఆ లోపే ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతోనే నవంబర్ 16కు ప్రక్రియ ముగించేలా కార్యాచరణ రూపొందించినట్లు ఇసి ప్రకటించింది.

**8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు**

బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. నవంబర్ 11న బీహార్ అసెంబ్లీ పోలింగ్ రెండవ దశతో పాటు ఈ ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు సిఇసి జ్ఞానేష్ కుమార్ తెలిపారు. నవంబర్ 14న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పాటు ఉప ఎన్నికల ఫలితాలు కూడా ప్రకటిస్తామని వెల్లడించారు. కాగా, తెలంగాణ, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, జార్ఖండ్, పంజాబ్, మిజోరం, ఒడిశా రాష్ట్రాల్లో ఖాళీ అయిన 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, పంజాబ్‌లోని తర్న్ తరణ్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సోహల్, మిజోరాంలోని డంపా నియోజకవర్గం ఎమ్మెల్యే లాల్రింట్లుంగా సైలా, ఒడిశాలోని నువాపాడ ఎమ్మెల్యే రాజేంద్ర ధోలాకియా మరణించిన నేపథ్యంలో ఆయా స్థానాలు ఖాళీ అయ్యాయి. జమ్ముకశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా రెండో స్థానంలో పోటీ చేసి గెలిచిన తర్వాత రాజీనామా చేసిన బుద్గామ్, ఎమ్మెల్యే దేవేందర్ సింగ్ రాణా మరణంతో ఖాళీ అయిన నగ్రోటా స్థానాలకు బైఎలక్షన్స్ జరుగనున్నాయి.

మరోవైపు రాజస్థాన్‌లోని అంటా ఎమ్మెల్యే కన్వర్‌లాల్ మీనా దోషిగా తేలి అనర్హత వేటు పటడంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. జార్ఖండ్‌లోని ఘట్సిలా నియోజకవర్గం ఎమ్మెల్యే రాందాస్ సోరెన్, దీంతో ఈ 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల కోసం ఇసి షెడ్యూల్ జారీ చేసింది.

## 'అమరావతి పోలవరం - స్వర్ణాంధ్ర 2047కు మూల స్థంభాలుగా నిలుస్తాయి'

**సచివాలయం,అక్టోబరు 6,ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో అమరావతి మరియు పోలవరం అభివృద్ధి రాష్ట్రం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించడంలో ప్రధాన స్థంభాలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర 20సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. ఈ దిశగా భారత ప్రధానమంత్రి వికసిత్ భారత్ 2047 సంకల్పంతో సయోధ్యగా రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. సోమవారం సచివాలయంలో రాజస్థాన్ ప్రణాళిక శాఖ అధికారులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని అవసరం ఏర్పడిందని అందుకనుగుణంగా ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం అమరాతిని రాజధాని నగరంగా ఎంపిక చేశారని తెలిపారు.ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ పోస్టర్ అండ్ పార్ట్నర్స రూపొందించిన 217 చకిమీవిస్తీర్ణంలో మాస్ట ర్‌ప్లాన్ ద్వారా అమరా వతి ఒక ఆధునిక, సుస్థిర,ప్రపంచ స్థాయి నగరంగా తీర్చి దిద్దబ డుతోందని చెప్పారు.

**ENDOWMENTS DEPARTMENT**
SRI KRISHNALAYAM
Pulivendula(T&M), Kadapa District
e- Procurement Tender
NIT.No.P/COE/446/2024 Dt:11.3.2024
E- Tenders are invited through the e-Procurement portal for **Construction of Dyana Mandiram on the South Side of the Main Temple**. Interesteed bidders May Visit the Official website **www.apeprocuremednt.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines.
Trustee

# కొండచరియలు జారకుండా

## తిరుమల ఘాట్‌రోడ్డులో 'రాక్‌బోల్టింగ్, రాక్ ఫెన్సింగ్'



ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:

భారీ వర్షాలు కురిసినా...ప్రకృతి వైపరీత్యాలతో వరదలొచ్చినా శేషాచలంకొండల్లోంచి బండరాళ్ళు ఘాట్‌రోడ్డుపై జారిపడకుండా తిరుమల తిరుపతి దేవస్థానం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఐఐటి చెన్నై,ముంబై నిపుణుల సూచనలతో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించిన టిటిడి ఇంజనీరింగ్ విభాగం అక్కడ తగిన రాక్‌బోల్టింగ్ విధానాన్ని అమలుచేసింది. ఇంకా అక్కడ రాళ్ళస్థితి, మట్టిరకం, రహదారి ఎత్తు వంటి పరిస్థితులను అంచనా వేసి తగిన బోల్టింగ్ డిజైన్ అమలుచేస్తున్నారు. ఈ తిరుమల రెండోఘాట్‌లో దాదాపు రాక్‌బోల్టింగ్ పనులు, రాక్ ఫెన్సింగ్ పూర్తికావస్తోంది. ఈ విధానంలో కొండగోడలలో ఉక్కుబోల్టులు బిగించి వాటిని కాంక్రీటులతో బలంగా ఉండేలా చూస్తున్నారు. ఆపై వాటిచుట్టూ ఇనుప వలలు బిగిస్తున్నారు. దీనివల్ల కొండల్లోని రాళ్ళు వానలొచ్చినా కదలకుండా ఉంటాయి. ఈ సాంకేతిక పనులతో భవిష్యత్తులో బలమైన వర్షాలు కురిసినా,వరదలు వచ్చినా కొండల్లోంచి మట్టి,బండరాళ్ళు జారడానికి అవకాశం లేకుండా టిటిడి ఇంజనీరింగ్ గట్టి చర్యలు చేపడుతోంది. గత మూడునాలుగునెలలుగా తిరుపతి నుండి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో రక్షణగోడలు మరమ్మతులు చేయడం, బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని తెలిసిన చోట్ల ఐఐటి నిపుణుల సూచనలతో బలమైన ఇనుపకంచెలా వేసి పూర్తిగా ఆ ప్రాంతాన్ని కప్పేస్తున్నారు. వర్షాలకు బండరాళ్ళు జారినా ఈ వలలోపలే చిక్కుకునేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతంలో ఎడతెరపి లేకుండా వరుసగా రెండుమూడురోజులు జోరువానొస్తే కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందనే భయం అటు టిటిడి అధికారుల్లో ఇటు భక్తుల్లో ఉండేది. తిరుమలకు చేరుకునే రెండోఘాట్ ప్రమాదకరమని, ఈ మార్గంలో కొన్నిచోట్ల మట్టిజారిపడి బండరాళ్ళు పడేప్రమాదం లేకపోలేదని దశాబ్ధకాలంక్రిందటే ఐఐటి నిపుణులు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారు. రెండోఘాట్‌లో దాదాపు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అధికారులు గోడలను ఎత్తు పెంచడం, ఇనుప కంచెగ్రిల్స్ వేయడం చేశారు. ఇప్పుడు కొండల్లో ఎక్కడ బండరాళ్ళు జారుతాయనేది గుర్తించిన నిపుణుల సూచనలతో రెండోఘాట్‌లో అలిపిరి వినాయకస్వామి గుడి దాటిన తరువాత లింకురోడ్డు మధ్య వరకు కొండచరియలు విరిగి పడే ప్రాంతాలను సూచాయప్రాయంగా గుర్తించిన ఇంజనీరింగ్ అధికారులు అందుకు తగ్గట్లు పనులు సాగిస్తున్నారు. శేషాచలం కొండల్లో దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి నాలుగుదశాబ్ధాల క్రిందట రోడ్డుమార్గం నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం ,ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై మరింత దృష్టి సారించింది.తిరుమలకు రెండవ ఘాట్‌రోడ్డు 18 కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే ఉంది. ఇందులో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు గుర్తించారు. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది.

## సిఎం పర్యటనకు ముందే వ్యవసాయ కళాశాలకు బాంబు బెదరింపు

### - అప్రమత్తమైన పోలీసులు

తిరుపతి,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:

ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు తిరుపతి జిల్లా స్వగ్రామం నారావారిపల్లి పర్యటనకు 24 గంటలు ముందుగానే హెలిప్యాడ్ ఎస్వీ వ్యవసాయకళాశాలలో బాంబులు పెట్టామనే నకిలీ మెయిల్ పోలీసులును పరుగులు తీయించింది. అప్పటికే హెలిప్యాడ్ ప్రాంగణంలో పోలీసులు భద్రతపరంగా మొహరించినా అనుమానాస్పదంగా వచ్చిన మెయిల్‌తో పోలీసులు,వ్యవసాయకళాశాల యాజమాన్యం ఆందోళన చెందింది. సోమవారం ఉదయం నకిలీ మెయిల్‌తో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు మరింత అప్రమత్తమయ్యారు. వెంటనే బాంబ్‌డిస్పోజల్ టీమ్, పోలీసు జాగిలాలను రంగంలోకి దించి అణువణువూ తనిఖీ చేశారు. అయితే ఎక్కడా ఎలాంటి బాంబులుగానీ, ఆర్డీఎక్స్ ప్రేలుడుపదార్థాలుగానీ లేవని తేల్చారు. దీంతో సిఎం పర్యటనలో మంగళవారం ఉదయానికి హెలిప్యాడ్ స్థలాన్ని కూడా ముందుజాగ్రతగా నారావారిపల్లి సమీపంలోని ఎ.రంగంపేటకు పోలీసు యంత్రాంగం మార్పుచేసింది. మొత్తంమీద తిరుపతి జిల్లాలో, కేంద్రంలో వరుసగా నకిలీ మెయిల్స్ మాత్రం పోలీసులకు కునుకులేకుండా చేస్తోంది.

# తిరుమల సమాచారం

## నేడు పౌర్ణమి గరుడసేవ



తిరుమల,అక్టోబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:

ఆశ్వయుజమాసం పౌర్ణమిగరుడసేవ మంగళవారం సాయంత్రం తిరుమలలో జరగనుంది. ప్రతినెలా పౌర్ణమికి మలయప్పస్వామికి గరుడసేవ నిర్వహించడం ఆనవాయితీ, మంగళవారం సాయంత్రం 7గంటలకు మలయప్పస్వామిని గరుడునిపై కొలువుదీర్చి ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. కాగా పదిరోజుల వ్యవధిలో మళ్ళీ గరుడవాహనసేవ తిరుమలలో జరగనుండటంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## స్వామివారి ఆశీస్సులందుకున్నాం: ప్రముఖులు



తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:

పవిత్రమైన పెరటాసి మాసంలో శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎవి రవీంద్రబాబు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## షిర్డీ యాత్రికుల కోసం తిరుపతి నుండి రెగ్యులర్ రైలు

### - అన్ని వర్గాలకు ప్రయోజనకరంగా ప్రయాణం



తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతి నగరం నుండి మరో పుణ్యక్షేత్రం షిర్డీకి రైల్వేశాఖ రెగ్యులర్‌గారైలును నడుపుతోంది. ఈ రైలును ఇటీవల పూర్తిస్థాయిలో యాత్రికుల సౌలభ్యంకోసం మార్పుచేస్తూ రైల్వే అధికారులు షెడ్యూల్ ఖరారుచేశారు. సిఎం చంద్రబాబు కోరికతో రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుని తిరుపతి-షిర్డీ మధ్య రెగ్యులర్‌రైలును నడిపేలా చూసింది. భక్తుల నుండి వస్తున్న డిమాండ్‌తో ,విజ్ఞప్తి మేరకు 07637/07638 నంబర్లతో నడుస్తున్న రైలును రెగ్యులర్ సర్వీస్‌గా మార్చింది. రెండు పుణ్యక్షేత్రాల మధ్య యాత్రికులు సులభంగా దేవుళ్ళ దర్శనం చేసుకునేలా చూస్తోంది. తిరుపతి నుండి బయలుదేరే ఈ రైలు రేణిగుంట, ధర్మవరం, రాయచూర్, షోలాపూర్, దౌండ్ వంటి ప్రధాన స్టేషన్‌లలో ఆగుతుంది. ఈ రైలు రెగ్యులర్‌గా చేయడంతో షిర్డీకి వెళ్ళే యాత్రికులకు మరింత సులభప్రయాణం కానుంది. అంతేగాక ఈ రైలు తిరుపతినుండి బయలుదేరిన తరువాత రేణిగుంట, గూడూరు, నెల్లూరు,ఒంగోలు, చీరాల,తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, నడికుడిలో ఆగుతుంది.తెలంగాణరాష్ట్రంలో మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్‌ల రైల్వేస్టేషన్‌లలోనూ ఆగుతుంది. రెగ్యులర్‌గా నడవడం వల్ల షిర్డీ-తిరుపతి మధ్య ప్రయాణీకులకు ముందుగానే తమ యాత్ర ప్రణాళిక సిద్దంచేసుకునే వీలుకలిగింది. సాధారణ బోగీలతో బాటు ఏసి కోచ్‌లు కలిగి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుంది.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరుపతి వెళ్లే ప్రత్యేక రైళ్లు తిరుచానూరు వరకు..

గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 06, ప్రభాత వార్త:

వివిధ ప్రాంతాల నుండి తెలుగురాష్ట్రాలమీదుగా తిరుపతివెళ్ళేపలు ప్రత్యేక రైలు సర్వీసులను తిరుచానూరు వరకే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్‌తిరుచానూరు సికింద్రాబాద్ ల మధ్య తిరిగే నెంబర్ 07009/10 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 09 నుంచి, నాందేడ్ తిరుచానూరునాందేడ్ మధ్య తిరిగే నెంబర్ 07015/16 రైలును ఈనెల 11 నుంచి, చర్లపల్లి సికింద్రాబాద్‌చర్లపల్లి మధ్య తిరిగే నెంబర్ 07017/18, జాల్నాతిరుచానూర్ జాల్నా మధ్య తిరిగే నెంబర్ 07609/10, చర్లపల్లితిరుచానూరుచర్లపల్లి మధ్య తిరిగే నెంబర్ 07251/52 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను తిరుపతి నుంచి కాకుండా తిరుచానూరు వారికే నడుపుతున్నామన్నారు.

## పలువురు ఐపిఎస్‌ల రిటైర్మెంట్ జాబితాను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:

ఏపీలో పలువురు ఐపీఎస్ ల రిటైర్మెంట్ జాబితాను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.ఇందుకు సంబంధించిన వివరాలను అనుసరించి 1990 బ్యాచ్ కు చెందిన అంజనీ కుమార్. 31.01.2026 సంవత్సరంలో పదవీ విరమణ చేస్తారు. 1991 బ్యాచ్ కు చెందిన మాదిరెడ్డి ప్రతాప్. 30.06.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేస్తారు. 1992 బ్యాచ్ కు చెందిన పి. సీతారామాంజనేయులు. 31.08.2026 సంవత్సరంలో పదవీ విరమణ చేస్తారు. 1992 బ్యాచ్ కు చెందిన కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి. 30.04.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేస్తారు. 1993 బ్యాచ్ కు చెందిన పీవీ సునీల్ కుమార్. 30.06.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేసారు. 1994 బ్యాచ్ కు చెందిన ఎన్. బాలసుబ్రమణ్యం. 31.10.2026 సంవత్సరంలో పదవీ విరమణ చేస్తారు. 2005 బ్యాచ్ కు చెందిన జి.. పాల్ రాజు. 31.01.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేస్తారు. 2015 బ్యాచ్ కు చెందిన కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి. 31.03.2026 సంవత్సరంలో పదవీ విరమణ చేస్తారు.

# మేధోమథనంతో మరింత మెరుగైన సేవలు

### - పౌర సేవల్లో సంతృప్తి స్థాయే ముఖ్యం

### - వాట్సప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెరగాలి: సిఎం చంద్రబాబు



విజయవాడ అక్టోబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:

వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలు మరింత మెరుగు పరిచేందుకు అధికారులు మేధోమథనం జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పౌర సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆర్టీజీఎస్, పౌర సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి, సీఎస్ కే.విజయానంద్, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థాయి పెంచడంపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రజల నుంచి ఐవీఆర్ఎస్‌తో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా వెల్లడిస్తున్న అభిప్రాయాల్లో సానుకూలత ఏ స్థాయిలో ఉంది, అసంతృప్తి ఎక్కడెక్కడ ఉందన్న సమాచారాన్ని క్రోడీకరించాలని సూచించారు. తద్వారా సమస్య మూలాలను కనుగొని వాటిని వేగంగా పరిష్కరించటం ద్వారా ప్రజల్లో సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరుచుకోవచ్చని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ డేటా లేక్‌లో అపారమైన సమాచారం నిక్షిప్తమై ఉందని తద్వారా డేటా ఆధారిత నిర్ణయాలను వేగంగా తీసుకునేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రం యూనిట్‌గా ప్రభుత్వం 19 విభాగాల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రతీ రోజూ దృష్టి సారించాలని అలాగే ప్రతీ 15 రోజులకూ ఒకసారి సమాచార సేకరణ చేయాలని సూచించారు. వీటిపై ప్రతీ నెలా ఆడిట్ నిర్వహించి ప్రతీ మూడు నెలలకూ ఓ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. దీనికోసం రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గం స్థాయిలో సమాచారం తీసుకుని విశ్లేషించాలని పేర్కొన్నారు. 15 నెలలుగా ప్రజల్లో సంతృప్తి స్థాయి క్రమంగా మెరుగు పడుతోందని ఇది మరింత పెరగాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవల్లో ప్రజలు ఎలా స్పందిస్తున్నారన్నదే ప్రధాన అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా రెవెన్యూ రికార్డులు తారుమారై వివాదాలు పెరిగాయని... వాటిని సరిచేస్తున్నట్టు సీఎం తెలిపారు. ప్రజలకు అందిస్తున్న సేవల ప్రమాణాలను మెరుగుపరుచుకుని సంతృప్త స్థాయిని పెంచుకోవాలని సీఎం సూచించారు. ప్రభుత్వ శాఖలు, అధికారులు, ఉద్యోగుల పనితీరు విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో నైపుణ్యాలు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో కొందరు సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందడం లేదని, అలాంటివారి అర్హతలు పరిశీలించి వారు కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు పొందేలా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్న 730 సేవల వినియోగం మరింతగా పెంచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా సులభంగా అందుతాయనే భావన ప్రజల్లో విస్తృతమైతే ఎక్కువగా వినియోగించే ఆస్కారం ఉంటుందన్నారు. దీనికి తగినట్టుగా ప్రజల్లో అవగాహన మరింత పెంచాలని సూచించారు. డ్రోన్ల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రైవేటు వినియోగం కూడా పెరిగేందుకు ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైద్య రంగంతో పాటు వ్యవసాయ రంగంలోనూ డ్రోన్ల వినియోగం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటనకు వస్తున్న దృష్ట్యా డ్రోన్ సిటీకి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సీసీ కెమెరాలను ట్రాఫిక్ సహా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు.

## కల్తీ మద్యం మాఫియాకు మూల విరాట్ జగనే

### టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:

కల్తీ మద్యం మాఫియాకు మూల విరాట్ జగనే అని టీడీపీ ఎమ్మెల్సీ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. గత 5 ఏళ్ల వైఎస్సార్సీపీ పాలనలో కల్తీ మద్యంతో జగన్ మద్యం మాఫియా ముఠా రూ. 3,500 కోట్లు కొల్లగొట్టారని దుయ్యబట్టారు. గత 5 ఏళ్ల కల్తీ మద్యంతో పేదల ప్రాణాలు తీసి, మహిళల పుస్తెలు తెంచి ఆ పాపపు సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నేడు కల్తీ మద్యం వ్యవహారంలో బాధ్యులపై సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. నాడు కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన వైఎస్సార్సీపీ నేతలపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని నిలదీశారు. గతంలో విజయవాడలో వైఎస్సార్సీపీ నేత మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి 6 మంది ప్రాణాలు కోల్పోతే ఏం చేశారని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది ప్రాణాలు కోల్పోతే బాధ్యులపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తిరుమల ఆలయ సంప్రదాయాలపై మళ్లీ మాటల యుద్ధం

### - ఆలయ పవిత్రతను ధ్వంసం చేశారన్న భూమన

### - ఆనవాయితీని అపచారమనడం సిగ్గుసిగ్గు.. భానుప్రకాశ్

తిరుపతి,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:

హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిదేవస్థానం సంప్రదాయాలు, ఆలయ మర్యాదలపై మళ్ళీ మాటలయుద్ధం మొదలైంది. అటు వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడంతో ఇలాంటివన్నీ గత ఐదేళ్ళ తప్పిదాలు సమయంలో కనబడలేదా?అంటూ ప్రస్తుత బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీవారి సేవకుడిగా సేవలందిస్తున్నారు. ఆయనకు గత నెలలో తండ్రిని కోల్పోవడంతో జరిగిన పెద్దకర్మ అనంతరం టిటిడి తరపున సంప్రదాయంగా ఆయన నివాసానికి వెళ్ళి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ అర్చకులు పరివట్టం కట్టడం, వేదాశీర్వచనంచేయడం, ప్రసాదాలు అందజేశారు. ఇదంతా ఆలయ సంప్రదాయంగానే సాగింది. అయితే శ్రీవేంకటేశ్వరస్వామి సేవకుడిగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆలయ మర్యాదలను మంట గలుపుతున్నారని మాజీ టిటిడి ఛైర్మన్,వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి దాన్ని రాద్ధాంతం చేస్తూ సోమవారం తిరుపతిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ బిఆర్‌నాయుడు పట్ల వ్యక్తిగతంగా తనకు ఎలాంటి ద్వేషం లేదని, ఆయన వ్యవహారాలు, ఎప్పుడు ఎలా ఉండాలో తెలియక ఆలయ మర్యాదలను మంటలో గలుపుతున్నారని విమర్శించారు. వెంకయ్యచౌదరిని పరామర్శించిన తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోందని అన్నారు. అయితే ఈ విమర్శలను బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తప్పులు చేయడం, తప్పుడు మాటలు మాట్లాడటం కరుణా కర్‌రెడ్డికి అలవాటైపోయిందని ఎద్దేవాచేశారు. 2023లో అప్పటి టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు మరణిస్తే పెద్దకర్మ తంతు పూర్తయ్యాక ఆలయ మర్యాదల ప్రకారం ఆ గ్రామానికి వెళ్ళి ఆ అధికారికి పరివట్టం కట్టడం, ప్రసాదాలు అందజేసి వేదపండితులు వేదాశీర్వచనం అందించినపుడు అది నీకు అపచారంగా అనిపించలేదా;?ఛైర్మన్ హోదాలో అప్పుడు కళ్ళుమూసుకున్నావా అని ఘాటుగా స్పందించారు.

## ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడిని ఖండించిన 'సుంకర'



విజయవాడ ,అక్టో బరు 6,ప్రభాతవార్త

భారత దేశ సర్వోన్నత న్యాయ స్థాన ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడి ప్రయత్నం న్యాయ వ్యవస్థపై,భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించవల్సి వస్తుందని ఆల్ ఇండియా లాయర్ యూనియన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రధాన న్యాయమూర్తి గవాయి రాజ్యాంగాన్ని రక్షించడం లోను,రాజ్యాంగం నిర్ధేశించిన మౌలిక సూత్రాలలో ఒకటైన భౌతిక ధర్మాన్ని రక్షించడం లోనూ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, ఈ దాడి ఒక వ్యక్తి న్యాయమూర్తిపై చేసిన వ్యక్తిగత దాడి కాదని, భారత దేశ రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని వ్యతిరేకించే శక్తుల ప్రయత్నంగా చూడాల్సి ఉందన్నారు.

## కేంద్రసాయం, రాష్ట్ర సహకారంతో గాడిన పడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్

### విశాఖ స్టీల్ పై సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన




విజయవాడ, అక్టోబర్6, ప్రభాతవార్తప్రతినిధి

విశాఖ ఉక్కు కర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని... ఇది ఆహ్వానించదగిన పరిణామంగా సిఎం అన్నారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయటపడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సి ఉందన్నారు. గత ఏడాది కాలంలో తీసుకున్న చర్యలు, సమిష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేయడంతో పాటు గరిష్ట ఉత్పత్తి స్థాయికి తీసుకువెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో తీసుకున్న చర్యలను, వచ్చిన ఫలితాలను సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం చంద్రబాబు చొరవ తీసుకుని ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో నాడు కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ.11,440 కోట్ల సాయం అందించింది. ఇందులో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టడం జరిగింది. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్య గణనీయంగా పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా.... ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరింది. ఇది మంచి పరిణామం అని దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సిఎం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ అధికారులకు సూచించారు. మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సిఎం సూచించారు. దీని కోసం అంతా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు, తిరిగి పూర్వవైభవం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని సిఎం తెలిపారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని సిఎం స్టీల్ ప్లాంట్ అధికారులకు తెలిపారు. అలాగే ప్రతినెలా సిఎస్ స్థాయిలో ప్లాంట్ పై రివ్యూ చేయాలని ప్లాంట్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సిఎండి అజిత్ కుమార్ సక్సేనా, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జివిఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎంజెపి స్కూళ్ల అభివృద్ధికి సహకరించండి

### కేంద్రమంత్రి రాందాస్ అథవాలేతో మంత్రి సవిత



విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:

రాష్ట్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల(ఎంజేపీ స్కూళ్లు) అభివృద్ధికి సహకరించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి డాక్టర్ రాందాస్ అథవాలేను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత కోరారు. రాష్ట్రంలో డి.ఎన్.టి. కులాల లబ్ధిదారులు వివిధ స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వాటికి కూడా పరిష్కారం చూపాలని కోరారు. విజయవాడలోని ఓ హోటల్లో కేంద్రమంత్రి డాక్టర్ రాందాస్ అథవాలేను మంత్రి సవిత సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి రూ.66 కోట్లు మంజూరు చేయాలని కోరారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A
స్థిరాస్తి (లు) యొక్క ఇ-వేలం విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
విశాఖపట్నం బ్రాంచి: PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సవితా ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్డు, ఎలైట్ సోర్టీ షోరూమ్‌పైన, విశాఖపట్నం-530003

[illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారు(లు)/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం మరియు తేది (B) | స్వాధీనత తరహా(C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు వెల (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణ చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | [illegible] (K) |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| HOU/VSKP/0219/648799, B.O.: విశాఖపట్నం, బలివాడ SV ఈశ్వరరావు, బలివాడ శైలజ కుమారి | రూ.3082495.06 19.07.2021 తేదీ నాటికి | భౌతికంగా స్వాధీనత | ఫ్లాట్ నం. 401, మూడవ అంతస్తు, [illegible] రెసిడెన్సీ, సర్వే నం.: 42 2a2 [illegible], విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530018, ఇండియా | రూ. 2645000 | రూ. 264500 | 27-10-2025 | రూ. 10,000 | 15.10.2025 [illegible] | 28.10.2025 [illegible] | తెలియదు |

[illegible] 9948562888/9703801419/7428193765 [illegible] www.pnbhousing.com [illegible]

ప్రదేశము : విశాఖపట్నం, తేది : 06.10.2025
సం/- అధీకృత అధికారి, M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

వార్త

మధ్యవర్తి మాట, అడవిలోని బాట ఎంతవరకు తీసుకెళ్తాయో ఎవరికీ తెలియదు.

-రాఛెల్

# ఔషధలీల..మృత్యుహేల

సాధారణ దగ్గు వారం రోజుల్లో దానంతటదే తగ్గిపోతుంది. అదే కోరింత దగ్గయితే చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంటుందని తాజా అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. కోరింత దగ్గు పీడితులు ఊపిరి పీల్చుకునేటప్పుడు కంగు కంగుమనే శబ్దంతో దగ్గువస్తుంది. కోరింత దగ్గయితే అంటు రోగమేనని చెప్పకతప్పదు. ఈ రెండింటికి తేడా తెలియక దగ్గు సంకేతాలు తెలియగానే పిల్లలకు వెంటనే దగ్గు మందు ఇచ్చేసి అదే తగ్గిపోతుందులే అనుకోవడం కద్దు. కానీ దగ్గు మందు నాణ్యత బెడిసి కొట్టి మధ్యప్రదేశ్‌లో 14 మంది చిన్నారులను పొట్టన పెట్టుకుంది. ఈ సంఘటన గురించి తెలియగానే కేంద్ర ఆరోగ్య శాఖ మెళకువ తెచ్చుకుంది. ఎక్కడైనా దుస్సంఘటనలు జరుగగానే అప్పటికప్పుడు ప్రక్షాళన నిర్ణయాలు తీసుకోవడం మన పాలకులకు అలవాటే. ఇక్కడా ప్రభుత్వం ఆ మేరకు స్పందిస్తోంది. నిబంధనలు పాటించని కంపెనీల లైసెన్సులను రద్దు చేస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 'కోల్డ్రిఫ్' దగ్గు మందులను వాడిన వారిలో తీవ్ర 'అనారోగ్య లక్షణాలు కనపడి అసువులు బాశారు. చాలా రాష్ట్రాలు సత్వరం ఆ మందులను నిషేధించాయి. ప్రాణాపాయానికి కారణమైన మందులను తమిళనాడు కాంచీపురంలో ఓ ఔషధ తయారీ సంస్థ నుంచి బయటికొచ్చింది. అలాంటి నాసిరకం మందులను కనిపెట్టాల్సింది ఆరోగ్యశాఖ కింద పనిచేసే ఔషధ నియంత్రణ విభాగమే. కానీ మార్కెట్‌లోకి విడుదలై పసిపిల్లల ప్రాణాలు తీసే వరకు తెలియలేదంటే ఏమనుకోవాలి. దీనికి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖే బాధ్యత వహించాలి. కాగా 'కోల్డ్రిఫ్' సిరప్‌ను తయారు చేసిన శ్రేసన్ ఫార్మస్యూటికల్స్ మీద చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఉద్యుక్తమయ్యింది. ముందే తీసుకోవాల్సిన చర్యలు తర్వాత తీసుకుంటే ఏమవుతుంది? కొన్ని ప్రాణాలు బలైపోయాయి. మధ్యప్రదేశ్‌లోని బేటుల్ జిల్లా, ఆమ్లాబ్లాక్‌లో ఇద్దరు చిన్నారులు ఈ సిరప్ వాడాక మరణించారు. దాంతో ఛింద్వారా జిల్లాలోని పరాసియా ప్రజారోగ్య కేంద్రం పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రవీణ్ సోనిపై కేసు నమోదు చేశారు. ఆ డాక్టరు చాలా మందికి అదే సిరప్‌ను సిఫారసు చేశారు. ఈ సిరప్‌ల 10నాణ్యతా ప్రమాణాల్లో 9 మాత్రమే అనుగుణంగా ఉన్నాయని గుర్తించారు. ఈ మందు కలుషితమైనట్లు గుర్తించి దాని తయారీ కంపెనీపై తమిళనాడు రెగ్యులేటరీ అథారిటీ ఎఫ్‌డిఎ చర్యలు తీసుకొంది. దాని లైసెన్సును రద్దు చేయమని సిడిఎస్‌సిఓకు సిఫారసు చేసింది. ఇవన్నీ ఏదైనా దుస్సంఘటన జరిగినప్పుడు తీసుకునే చర్యలే. వీటిలో ప్రత్యేకత ఏమీలేదు. ఆ బ్యాచ్ సిరప్ సరుకుకు ఎలా అనుమతిచ్చి, మార్కెట్‌లోని విడుదలై, డాక్టర్‌ల చేత సిఫారసు చేయబడిందంటే వీటికి ఇందులో ఎవరి నిర్లక్ష్యం ఎంత ఉందో పసికట్టి వారిపై చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం. ఈ మందు వాడిన పిల్లలకు మూత్రపిండాల సమస్యలు వచ్చాయి. మూత్ర పిండాలు వాచిపోయి క్రియాటినైన్ లెవెల్స్ మారిపోయి తీవ్ర సమస్యలు తలెత్తాయి. మూత్రం బంద్ అయ్యింది. ఒక కేసులో లెప్టోస్పైరోసిస్ పాజిటివ్ కనపడింది. ఇంత సీరియస్ సంఘటనలో కూడా ప్రభుత్వ విభాగాల అలసత్వం బయటకు రాకుండా ఏవేవో సమర్థింపులుచేసుకుంటున్నారు. పైగా గ్రామీణ ప్రాంతం నుంచి ఆ చిన్నారులు రావడాన్ని కూడా ఒక అవకాశంగా మార్చుకోవాలని చూశారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టడం వారి నేరం కాదు. కానీ సంఘటనకు ఎవరూ బాధ్యత వహించడం లేదు. వైద్యులు దగ్గుమందులు రాసేటప్పుడు హేతుబద్ధంగా వ్యవహరించాలని కేంద్రప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇక్కడ 'హేతుబద్ధత'కు అర్థం తెలియక కొంత మంది డాక్టర్లు సందేహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో విడుదలైన దగ్గుమందులో రసాయనాలుంటాయని ప్రిస్క్రిప్షన్ రాసే మందు ఎలా తెలుస్తుందో జవాబు దొరకని ప్రశ్న. ఉదంతం జరిగాక ప్రాణాపాయంలో ఉన్న చిన్నారులకుఎలాంటి వైద్యసహాయం అందలేదు. మరణించిన చిన్నారులకు పోస్టుమార్టెమ్ కూడా వెంటనే జరుగలేదు. ఇవన్నీ ప్రభుత్వ వైఫల్యాన్ని వెల్లడిస్తోంది. 'కోఫ్రిడ్' దగ్గు మందు కిడ్నీలకు హాని కలిగించే విషపూరిత పదార్థాలతో కలుషితమైందని అనుమానిస్తున్నారు. కేవలం ఆ బ్యాచ్ సిరప్ ఎస్ఆర్ 13ను మాత్రమే నిషేధించారు. ఈ బ్యాచ్ సిరప్‌లు మరె క్కడా వాడకుండా సీజ్ చేసే ప్రక్రియ మొదలైంది. ఇలా అనంతర జాగ్రత్తలు చిన్నారుల ప్రాణాలు నిలబెట్టలేవు. కనుక సిరప్‌లు తయారయ్యే ఫార్మసీ కంపెనీల వద్దనే సంపూర్ణ స్థాయిలో పరీక్ష, విశ్లేషణ, పర్యవేక్షణ పటిష్టం చేయాల్సిన అవసరముంది. తీరా నాసిరకం ఔషధాలు బయటికొచ్చి రోగి శరీరంలోకి ప్రవేశించాక చేతులుకాలాక ఆకులు పట్టుకున్న చందాన ఉంటుంది. 'కోల్డ్రిఫ్' దగ్గుమందును ల్యాబ్‌లలో పరీక్షించి చూస్తే డైథిలీన్ గ్లైకాల్ (డిఇజి) ఇథైలీన్ గ్లైకాల్ (ఈజీ)గా పిలిచే ప్రమాద రసాయన ఆన వాళ్లున్నాయి. ఈ రెండూ మానవ శరీరం లోని మూత్రపిండాలు, కాలేయంలతో పాటు నాడీ వ్యవస్థలను దెబ్బతీస్తాయి. చిన్న ఫార్మా కంపెనీలు తమ ఔషధ ఉత్పత్తులను మార్కెటింగ్ సందర్భంలో డాక్టర్లకు తృణమో ఫణమో ఆశ చూపిస్తారు. ఆ నేపథ్యంలోనే డాక్టర్లు కొన్ని మందులను వాడమని సిఫార్సు చేయడం సహజం. డా.ప్రవీణ్ సోనీ ప్రభుత్వ డాక్టరు. కానీ తన ప్రైవేటు ప్రాక్టీసులో చిన్న పిల్లలకు పై నాసి రక మందును సిఫారసు చేశారు. అదే ఆయన తప్పిదమైంది. ప్రతి విషాద ఉదంతం జరిగినప్పుడు ఆ తర్వాత మరో విషాదం జరుగకూడదని మన స్ఫూర్తిగా, చిత్తశుద్ధితో సంకల్పం చెప్పుకుంటే తప్ప మానవ జీవన ప్రమాణాలను పెంచలేము.

> బలవంతంగా పనిచేసే పది మంది కంటే ఒక స్వచ్ఛంద కార్యకర్త మేలు.
>
> 
>
> రాధాకృష్ణన్

> మేధావి అంటే మరెవరో కాదు. ప్రతి చిన్న, పెద్ద విషయాన్ని స్పష్టంగా చూడగలవాడే మేధావి.
>
> 
>
> బైరన్

# యువత సామాజిక బాధ్యతను గుర్తెరగాలి

**చదువు లక్ష్యం కేవలం ఉద్యోగమే కాదని జీవితాన్ని అర్థవంతంగా ఆనందంగా జీవించడమని వారు గుర్తించాలి. ఈ యువత దేశాన్ని ఉద్ధరించుతుందన్న ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. భూమి ఆకాశాలను ఏకం చేసే సత్తా కూడా వారికి ఉంది. పట్టుదల, వైద్యం వారి సొంతం. వారి ఆలోచనలను సరైన దిశలో మళ్లిస్తే వారు అద్భుతాలు సృష్టించగలుగుతారు. హత్యలు, ఆత్మహత్యల లాంటి వాటికి జోలికి పోకుండా తమ ఉన్నత స్థితి, సామాజిక పురోగతి లాంటి వాటికి బాటలు వేయాలి. సామాజిక స్థితిగతులను వారు అధ్యయనం చేయాలి. అన్యాయాన్ని ఎదిరించాలి. అక్రమాలకు అడ్డుకట్టు వేయాలి. కులమత రహిత సమాజానికై తమ వంతు పాత్ర పోషించాలి. చిన్నచిన్న విషయాలకి కృంగిపోతే, కునారిల్లితే వారు ముందుకు సాగలేరు. ముళ్లదారులను పూలదారులుగా మలుచుకుంటూ వారి ప్రయాణం సాగాలి. యువతే నవ సమాజాన్ని నిర్మించాలి.**

శ్రీశ్రీ కుమార్

నేటి విద్యార్థులే భావిభారత పద నిర్దేశకులు. రేపటి సమాజానికి మార్గదర్శకులు, విద్యార్థులు ఆదర్శవంతమైన యువతిగా రూపుదిద్దుకొని ఒక నీతి నిజాయితీ, నిబద్ధతతో కూడిన వ్యవస్థను రూపొందిస్తారని వారి పైన తల్లిదండ్రులకే కాదు అందరికీ ఉండే ఒక ఆశావహ అభిప్రాయం, ఆకాంక్ష. ఉన్నతమైన ఆశయాలతో మెరుగైన సమాజాన్ని నిర్మిస్తారని వీరిపై అందరికీ ఉండే ఒక సహజమైన విశ్వాసం కానీ కొద్ది సంవత్సరాలుగా పరిశీలిస్తే విద్యార్థులు రకరకాల దురలవాట్లకులోనై చెడు మార్గం పట్టడం గమనించవచ్చు. కారణాలు ఏమైనా కావచ్చు. కానీ రేపటి రోజుకు వీరు ఆశాకిరణం లాగాకాక సంఘ వ్యతిరేక శక్తులుగా కూడా తయారవుతున్నట్లు మనకు అవగతమవుతున్నది. ముఖ్యంగా విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం చాలా తరచుగా వింటున్నాం. కొద్దిమంది మరో అడుగు ముందుకేసి వాటి స్మగ్లింగ్‌లో కూడా పట్టుబడుతున్నారు. ఇలాంటి సంఘటనల వల్ల కాబోయే యువతపై మనం పెంచుకున్న విశ్వాసం సన్నగిల్లుతున్నది. ఇలాంటి దురలవాట్లకు లోనైవారు చివరకు సంఘవిద్రోహశక్తులుగా మారే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రవర్తనను ముందే పసిగట్టి కౌన్సిలింగ్ ద్వారానో కఠిన చర్యల ద్వారానో అరికట్టాల్సిన ఆవశ్యకత బాధ్యత తల్లిదండ్రులపైన, అధ్యాపకులపైన ఎంతో ఉంది. ఎన్ని చట్టాలున్నా, ఎన్ని చర్యలున్నా తగ్గకుండా నడుస్తున్న మరో దురలవాటు ర్యాగింగ్. కేవలం సీనియర్లు జూనియర్ల మధ్యన ఒక పరిచయం స్నేహభావం వెల్లివిరియాలనే సదుద్దేశంతో మొదలైన ఈ ప్రక్రియ విద్యార్థిలోకాన్ని ఒకజాడ్యం లాగా ఆవహించింది. వారి జీవితాలను కబళిస్తున్నది. సీనియర్లు జూనియర్ విద్యార్థులను వికృత క్రీడలతో విచిత్రమైన చేష్టలతో దానిని వింత పుంతలు తొక్కించారు. పర్యవసానంగా ఈ బాధను తట్టుకోలేకపోయిన సున్నిత మనస్కులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న సంఘటనలు మనకు తెలుసు. పోలీసు కేసులు రిజిస్టర్ అవుతున్నా, టిసిలు ఇచ్చిన సంఘటనలున్నా ఈ ర్యాగింగ్ రోగం తగ్గిన దాఖలాలు లేవు. రకరకాల రూపాలలో విశృంఖలంగా సాగుతూనే ఉన్నది. దీనిని సంపూర్తిగా సమూలంగా అరికట్టకపోతే ఈ దుష్ట సంస్కృతిని నిర్మూలించకపోతే మరిన్ని విలువైన ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. నాగర్ కర్నూల్ సూర్యాపేట, మెడికల్ కళాశాలలో సంఘటనలు సమాజాన్ని కదిలించి వేశాయి. చిత్తూరు జిల్లాలోనూ సీనియర్లు ఒక జూనియర్ విద్యార్థిని తమ రూములో చిత్రహింసలకు గురిచేసి తాము చేసిన ఘనకార్యాన్ని వీడియో కూడా తీయడం దారుణం. కళాశాల యాజమాన్యం కూడా ఇలాంటి సంఘటనల్లో మౌనం పాటించడం శోచనీయం. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దవలసిన అధ్యాపకులు, యాజమాన్యం తగిన సమయంలో స్పందించకపోతే దాని పరిణామాలు అనూహ్యంగానే ఉంటాయి. గత తొమ్మిది ఏళ్ల వ్యవధిలో 2024-25 సంవత్సరంలో అత్యధికంగా ర్యాగింగ్ కేసులు నమోదు కావడం బాధాకరం. 2022-24 మధ్య 51 ఆత్మహత్యలు కేవలం ర్యాగింగ్ వల్లనే జరిగినట్లు నివేదికలు తెలుపుతున్నాయి. వృత్తి విద్యాకళాశాలలు ర్యాగింగ్‌కు కేంద్రాలుగా నిలపడం బాధాకరం. విద్యార్థులు యువత తామను కున్నవి జరగకపోతే తట్టుకోలేకపోతున్నారు. మానసికంగా కృంగిపోతున్నారు. అది వారికి ఇష్టమైన కోర్సు కావచ్చు, ఉద్యోగం కావచ్చు. తనకు నచ్చిన మొబైల్ కొనివ్వలేదని ఆత్మహత్యలకు పాల్పడిన వారు, మొబైల్ వాడనివ్వలేదని కూడా మరికొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్న సంఘటనలు మనం చదువుతున్నాం. విద్యార్థులు ఈ రకంగా



సున్నిత మనస్కులుగా తయారు కావడం వారి భవిష్యత్తుకు మంచిది కాదు. తల్లిదండ్రులు కూడా వారిని ఆ విధంగా పెంచకూడదు. తాము అనుకున్న మార్కులు రాలేదనిర్యాంకు రాలేదని కూడా తీవ్రచర్యలకు పాల్పడుతున్నారు. మార్కులు, ర్యాంకు, కోర్సు ఇవి మాత్రమే జీవితం కాదనేది వారు గుర్తించాలి. పాఠశాలల్లో కళాశాలల్లో కూడా వారికి తరచుగా కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించుతూ వారిని దృఢ మనస్కులుగా తయారు చేయాలి. పరీక్షలు మార్కులు ర్యాంకులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ జీవితం ఒకటేనని వారు గుర్తించేలా చేయాలి ఒంటరిగా తిరిగేవాళ్లను అన్యమనస్కంగా ఉండే వారి మీద ఒక కన్నేసి ఉండాలి. అనుమానాస్పద ప్రవర్తనను పరిశీలిస్తూ ఉండాలి. ఉద్యోగార్థులు తమ ప్రయత్నంలో విఫలమైతే విరక్తిచెందుతారు. మరోమారుప్రయత్నం చేసి సాధించవచ్చుననే మనోధైర్యం వారిలో కల్పించాలి. వైఫల్యాలే భవిష్యత్తులో విజయాలకు సోపానాలని వారికి బోధించాలి. వారికి జీవితంపై ఆశ కలిగేలా చేయాలి. ఉద్యోగమే కాదు ఉపాధి అవకాశాలు గూర్చి వారికి అవగాహన కల్పించి, అవకాశాల గూర్చి కూడా వారికి తెలియజేసి వారిని ఆ దిశగా ఆలోచింపజేయాలి. జీవిత సత్యాలను, జీవన నైపుణ్యాలను వారికి నేర్పడం ద్వారా సమాజానికి ఉపయోగపడేలా వారిని తీర్చిదిద్దవచ్చు. మరి కొందరు ప్రేమ విఫలమైందనే మనోవ్యథలో కూడాకృంగిపోతున్నారు. తల్లిదండ్రులకు సమాజానికి భారంగా మిగిలిపోతున్నారు. అలాంటి వారి మనసు మళ్లించి మంచి వ్యాపకంలో వారిని తీరిక లేకుండా ఉండాలి. వారి అభిరుచిని బట్టి పని అప్పగిస్తే వారు ఇష్టపూర్తిగా చేసి విజయాన్ని ఆస్వాదిస్తారు. ఒత్తిడిని జయించే శక్తి సామర్థ్యాలు కలిగేలా చేయడం ద్వారా విద్యార్థులను యువతను సన్మార్గంలో పెట్టి వారితోనే సమాజంలో మార్పు తీసుకురావచ్చు. సామాజిక సేవ, రాజకీయాల వంటివి కూడా వారిని సరైన దిశలో నడిపిస్తాయి. వారి శక్తి వారు తెలుసుకునేలా చేయడంలోనే విజయ రహస్యం దాగి ఉంది. దేశం గర్వించదగిన ఎందరో మహానుబావుల చరిత్రలు చదివించడం ద్వారా వారిలో జీవితం పట్ల ఆసక్తిని కలిగించవచ్చు. సమాజంపట్ల బాధ్యతను పెంచవచ్చు. విద్యార్థులలో యువతలో ఎందుకింత నైరాశ్యం ఆవహించింది? అసలు వారి చదువుల్లోనే ఏదో ఒక లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. భాషల పట్ల నిర్లక్ష్యం పెరిగింది. భాషా వాచకాలలో ఎన్నో నీతి కథలు, ఆదర్శ పురుషుల జీవిత గాథలు, జీవన నైపుణ్యాలు నేర్పే విషయాలు ఇంకా జీవన విధానం తెలిపే అనేక విషయాలు ఉంటాయి. మారిన కాలమాన పరిస్థితులలో తరగతి బోధనలో భాషలు మూలన పడ్డాయి. ప్రాముఖ్యత కోల్పోయాయి. కంప్యూటర్ యుగం కావడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే టెక్నికల్ కోర్సులకు డిమాండ్ సహజంగానే పెరిగింది. గ్రంథాలయాల్లో పుస్తకాలకు చెదలు పట్టాయి. పుస్తక పఠనం విద్యార్థుల్లో యువతలో పూర్తిగా పడిపోయింది. అందువల్ల వారు మానసిక దుర్బలులవుతున్నారు. చదువు, మొబైల్, టీవీ, కంప్యూటర్ ఇంతకుమించి వారికి వేరే ప్రపంచం లేకుండా పోయింది. అందులోనే వారు ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఆప్తులైన స్నేహితుడు కూడా కరువయ్యారు. ఆటలు ఏనాడో మరిచిపోయారు. శారీరక వ్యాయామం, శ్రమ పూరిగా మరుగున పడింది. ఆటంటే నేడు క్రికెట్ మాత్రమే. ఆటల ద్వారా స్నేహభావం గెలుపోటములు వాటి విలువ తెలుస్తుంది. క్రీడా స్ఫూర్తిని జీవితంలో కూడా ఉపయోగించగలుగుతారు. పాఠశాలల్లో కళాశాలల్లో గత నాలుగు దశాబ్దాలుగా ఎన్నికలు లేకుండా చేశారు. దాంతో వారికి సామాజిక స్పృహ, ప్రతినిధులు, చట్టసభలు, చర్చలు ఇంకా వాదనల లాంటి వాటికి దూరమయ్యారు. రాజకీయ జ్ఞానం కూడా బొత్తిగా కొరవడుతున్నది. సామాజిక శాస్త్రాల పట్ల పాలకుల నిర్లక్ష్య ధోరణి దీనిని మరింత పెంచింది. సామాజిక బాధ్యత కూడా యువత నేడు గ్రహించడం లేదు. చదువు లక్ష్యం కేవలం ఉద్యోగమే కాదని జీవితాన్ని అర్థవంతంగా ఆనందంగా జీవించడమని వారు గుర్తించాలి. ఈ యువత దేశాన్ని ఉద్ధరించుతుందన్న ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. భూమి ఆకాశాలను ఏకం చేసే సత్తా కూడా వారికి ఉంది. పట్టుదల, వైద్యం వారి సొంతం. వారి ఆలోచనలను సరైన దిశలో మళ్లిస్తే వారు అద్భుతాలు సృష్టించగలుగుతారు. హత్యలు, ఆత్మహత్యల లాంటి వాటికి జోలికి పోకుండా తమ ఉన్నత స్థితి, సామాజిక పురోగతి లాంటి వాటికి బాటలు వేయాలి. సామాజిక స్థితిగతులను వారు అధ్యయనం చేయాలి. అన్యాయాన్ని ఎదిరించాలి. అక్రమాలకు అడ్డుకట్టు వేయాలి. కులమత రహిత సమాజానికై తమ వంతు పాత్ర పోషించాలి. చిన్న చిన్న విషయాలకి కృంగిపోతే, కునారిల్లితే వారు ముందుకు సాగలేరు. ముళ్ళదారులను పూలదారులుగా మలుచుకుంటూ వారి ప్రయాణం సాగాలి. యువతే నవ సమాజాన్ని నిర్మించాలి. ●

# ఇది జీవన సౌలభ్యమా! వ్యాపార సౌకర్యమా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ట్రంప్ సుంకాల భారం నుంచి మన దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రధాని జీఎస్టీ రేట్లు తగ్గించారా ? లేక అధిక జీఎస్టీ రేట్ల వలన ఎకానమీ ఆర్థిక మాంద్యం వైపుపోతున్నదనా? దేశంలో అధిక జీఎస్టీ రేట్ల వల్ల పడిపోయిన సార్థక డిమాండ్‌ను సరుకులు మార్కెట్లను పెంచి ఉత్పత్తులు ఉద్యోగిత ఆదాయాలు దేశంలో పెంచి ప్రజల జీవన సౌలభ్యం పెంచేందుకా? మన దేశంలో ఉన్నది జీవన సౌలభ్యమా? వ్యాపార సౌలభ్యమా? జీవన సౌలభ్యం అయితే సమాజంలో జీవనస్థితిగతుల నాణ్యతను సూచించేది. అంటే ఆర్థికఅవకాశాలు విద్యా వైద్య వసతులు, మౌలిక సదుపాయాలు పర్యావరణ స్వచ్ఛతమొదలైన అంశాల ప్రాతిపదికన జీవన సౌలభ్యస్థాయిని నిర్ధారిస్తారు. వ్యాపార సౌలభ్యం అంటే దేశంలో ఒక ప్రాంతంలో వ్యాపారాన్ని ప్రారంభించడం, నిర్వహించడం వాటిలో ఉన్న నియమ నిబంధనలో వ్యాపార అభివృద్ధికి దోహదపడుతున్నాయా లేదాఅనేది వ్యాపార సౌలభ్యాన్ని నిర్ణయిస్తాయి. ఉదాహరణకు జీఎస్టీ రేట్ల తగ్గింపును తీసుకుందాము. ఆ రేటు తగ్గింపుతో వినియోగదారులకు ఇప్పుడు 200000కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుందని అధికారిక అంచనా. మరి ఇంతకాలం వసూలు చేసినది? జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నందువలన మన జిడిపిలో కుటుంబ రుణాలపెరుగుదల 40శాతంవరకు ఉన్నదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అంటే ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. మరొకవైపు కుటుంబాల పొదుపు జిడిపిలో 18.1 శాతానికి పడిపోయింది. ప్రజలు ఇంతవరకు చేసిన రుణాలను తీర్చుకోగలరా? ఈ నేపథ్యంలో దేశం, ప్రజల జీవన సౌలభ్యంమాటేమిటి? మొన్నటి వరకు ఐదు స్లాబ్‌ల జిఎస్టి పన్ను విధానంతో జీవన సౌలభ్యాన్ని కోల్పోయామా? వ్యాపార సౌలభ్యం జరిగిందా? ఈ ఐదు స్లాబుల జీఎస్టీ రేటు దేశంలో డిమాండ్‌ను తగ్గిపోయేట్టుగా చేసిందా ముఖ్యంగా చిన్నతరహా కుటీర పరిశ్రమలు2020-24 మధ్యకాలంలో49342 సంస్థలు మూతపడి 3.18 లక్షల మంది ఉపాధి కోల్పోయారు. 2014లో మేక్ ఇన్ ఇండియా ప్రారంభించినప్పటి నుంచి ఉత్పాదక రంగంవాటా మన జిడిపిలో 16.7శాతం నుంచి 13శాతానికి పడిపోయింది. నిరుద్యోగం ఎక్కువైంది. అయితే దేశంలో ప్రతి ఏటా 80 లక్షల మంది లేబర్ మార్కెట్కు చేరుకుంటున్నారు. వారిలో రెండు శాతం కూడా ఉపాధి పొందలేకపోతున్నారు. ప్రస్తుతం జీఎస్టీ రెండు స్లాబులగా తగ్గించడం వలన మూతపడిన పరిశ్రమలు తెరుచుకుంటాయా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి? 2014లో మన ప్రధాని మేక్ ఇన్ ఇండియా పథకాన్ని ప్రారంభిస్తూ భారతదేశం కేవలం ఒక మార్కెట్ గా కాకుండా ఒక ఉత్పత్తి కేంద్రంగా కూడా ఉండాలని ప్రపంచమార్కెట్ను కైవసం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఆనాటి స్వదేశీ ఉద్యమం తరహాలో ఈనాడు స్వయం పోషకత్వం కోసం మేకిన్ ఇండియా ఆత్మనిర్భర భారత్ ఇలాంటి పథకాలను మన ప్రధాని జాతీయ వాదమని దేశభక్తి అని ప్రజల ఐక్యతను ఆశిస్తూ చేస్తున్న పాలనలో ఈ జీఎస్టీ పన్నుల విధానంతో దెబ్బతిన్నాయని భావించడం జరిగి ఇప్పుడు జిఎస్టిరేట్లను తగ్గించుచున్నారా? లేక ట్రంపు సుంకాల భారం నుంచి మన ఆర్థికవ్యవస్థను కాపాడేందుకు. అంతర్జాతీయ శ్రామిక సంస్థ ప్రకారం దేశంలో 2024లో బలహీనమైన ఉపాధి అవకాశాలున్నాయని ధరలు ఎక్కువగాను ఆదాయాలు తక్కువగాను వినియోగ వస్తువుల డిమాండ్ పడిపోయిందని ఫలితంగా పెట్టుబడులు కూడా తగ్గిపోతున్నాయని తెలియజేసింది. 2014లో కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రపంచీకరణ వలన అద్భుతమైన ఫలితాలు మన ఆర్థికవ్యవస్థలో లభిస్తాయని ఎక్కువ గానే ఆశ పెట్టుకున్నారు. మనదేశంలో తయారీ రంగంలో ఏటా14 శాతం వృద్ధి రేటును అందిస్తామని 2022 నాటికి దేశంలో తయారీరంగంలో10కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు కల్పించారు. కానీ తయారీ రంగంలో వృద్ధి రేటుఆరు శాతం వరకు కూడా పెరగలేదు. అటు అమెరికా ప్రెసిడెంట్ సుంకాల వలన ఇటు దేశంలో మనప్రధాని పన్నుల విధానం వలన దేశ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారు. ●



# ప్రజావాక్కు

### డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలు

ప్రస్తుతం పెరుగుతున్న సైబర్‌నేరాలలో 'డిజిటల్ అరెస్టు' ఒక కొత్త వల. నేరగాళ్లు తాము ప్రభుత్వ అధికారులు, సీబీఐ లేదా సైబర్ పోలీసులు అని నటిస్తూ బాధితులకు కాల్ చేస్తారు. తప్పుడు కేసుల్లో నిందితులమని, ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదయ్యాయని భయపెడతారు. వెంటనే జరిమానా చెల్లించాలని, లేకపోతే అరెస్ట్ చేస్తా మని బెదిరిస్తారు. కొన్నిసార్లు పర్సనల్ డాక్యుమెంట్లు పంపమని, బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వమని ఒత్తిడి తెస్తారు. ఇలా నిర్దోషుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు దోచుకుంటున్నారు. నిపుణులు హెచ్చరిస్తూ, ఇలాంటి పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. గుర్తింపుకార్డు చూపించినానేరుగా నమ్మకూడదు. ఎప్పుడూ బ్యాంక్ సమాచారం, పాస్‌వర్డ్‌లు పంచకూడదు. అనుమానం కలిగితే సంబంధిత అధికారిక వెబ్‌సైట్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ద్వారా నిజానిజాలు తెలుసుకోవాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### దేశాన్ని తూలనాడటం మానుకోవాలి

పార్లమెంట్‌లో అపోజిషన్ నాయకుడైన రాహుల్ గాంధీని కాబోయే ప్రధానమంత్రి వరుసలోని వారని అంటారు. ఈయనకు దేశ రాజకీయాలపై మంచి పట్టు ఉన్నదని తెలుసున్న విషయమే. కాని ఎక్కడ ఏలా మాట్లాడాలో ఇంకాచాలాతెలుసుకోవాలి. పరంపరగా వచ్చిన కాంగ్రెసు వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న రాహుల్ ఇంకా రాజకీయాలలో పరిపక్వతచెందాల్సింది చాలా ఉంది. ముఖ్యంగా ఇతర దేశాలకు వెళ్ళినప్పుడు మాతృదేశంపై కువిమర్శలు చేయ కూడదు కదా! గతంలో ఎంతోమంది ప్రభుత్వ వ్యతిరేక రాజకీయులు ఇతర దేశాలకు వెళ్ళినా దేశాన్ని, అప్పటి ప్రభుత్వాన్ని తులనాడలేదే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఉపాధి హామీ మంచి ఉపకరణం

తెలంగాణ అంటే ఒకనాడు పల్లేర్లు మొలిసిన భూములు కనిపించేవి. ఇప్పుడు పచ్చని పసరికలు కనబడుతున్నాయి. దానికి ప్రధాన కారణం ప్రాజెక్టులతో పాటు విరివిగా కురుస్తున్న వర్షపాతం అయితే ప్రభుత్వ లెక్కల ప్రకారమే తెలంగాణలో బీడు భూమి5శాతం అయితే ఉపాధి హామీని ఉపయోగించి ఆ బీడు భూమిని సాగులోకి తెవొచ్చు.

- భారత అవినాష్, జనగామ

### పెరుగుతున్న మందుబాబుల ఆగడాలు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ వున్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యం మత్తులోవాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంతమాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటి పడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. ప్రధానంగా రహదారులను సైతంఅడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు. మద్యం దుకాణాలవద్ద పర్మిట్‌రూం అందుబాటులో ఉన్నా.. చాలావరకు వినియోగించుకోవడం లేదు. అధికారుల తనిఖీలు అంతగా లేకపోవ దంతో ఈ తతంగంగా సాగిపోతోంది.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

### ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గించాలి

జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లో బస్సు చార్జీలు రెండు మూడు స్టాపులకు ఐదునుండి పది రూపాయల చొప్పున పెంచింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం అవుతుంది. నెలకు అదనంగా ఐదువందల రూపాయలపై చిలుకపడే అవకాశంఉంది. ఇప్పుడు ఉన్న చార్జీలలో యాభైశాతం పెంచారు. కావునా వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వం పెంచిన చార్జీలు తగ్గించాలి. ఇంట్లోమహిళలకు ఉచితబస్సు ఇచ్చిపురుషులకు చార్జీలు పెంచడం సరికాదు. కుటుంబంపైనే భారం పడే అవకాశం ఉంది. గతంలో కూడా బస్సు చార్జీలు పెంచారు. ఇప్పుడు కూడా పెంచడంతో సామాన్యులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### విభజించు పాలించు


ఆంగ్లేయులు నేర్పిన సమయపాలనకు, అత్యంత విలువనిచ్చిన గాంధీజీని తుపాకితో కాల్చిచంపిన కిరాతకుడైన గాడ్సేను హీరోగా అభివర్ణిస్తూ, అతనిని పొగుడుతూ అతను ఆరోజు గాంధీను ఎందుకు కాల్చాడో అతని మనోగతం తెలిపే అతను వ్రాసిన లేఖను ఇప్పుడు సుప్రీంకోర్టు అనుమతితో బహిర్గతం చేస్తూ, కొత్త విషయం అంటూ చెత్త విషయాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో దుర్మార్గమైన భావజాలం గలఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తయిందని ఆ సంస్థ పేరుమీద ఒక వంద రూపాయల నాణెం విడుదల చేయడంలో ఔచిత్యం ఏమిటో.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

# తెల్ల బంగారం.. రైతు శ్రమకు గ్లోబల్ గౌరవం

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన పత్తి పంట కేవలం వస్త్ర పరిశ్రమకే కాదు, కోట్లాది మంది రైతుల జీవనాధారంగా నిలుస్తుంది. తెల్ల బంగారం అని పిలువబడే ఈ పంటకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం కల్పించడం లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐక్యరాజ్య సమితి వాణిజ్యాభివృద్ధి సదస్సు వంటి అంతర్జాతీయ సంస్థలు కలిసి 2019లో మొదటిసారిగా ప్రపంచ పత్తిదినోత్సవాన్ని ప్రారంభించాయి. 2019 అక్టోబర్ 7న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ (నీతివీ) ఆధ్వర్యంలో జరిపారు. పత్తి ఉత్పత్తి దారులు, వ్యాపారులు, దుస్తుల తయారీ పరిశ్రమ, రైతులు, ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ఈ పంట ప్రాధాన్యాన్ని గుర్తు చేసుకునే రోజు ఇది. పత్తి కేవలం ఒక పంట మాత్రమే కాదు, అది లక్షలాది మంది రైతుల జీవనాధారం, దుస్తుల పరిశ్రమకు మూలాధారం, ప్రపంచ వ్యాపార చరిత్రలో ఒక ప్రధాన విభాగం. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం పత్తిపంట ప్రాధాన్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించటం, దాని ఉత్పత్తి, వ్యాపారం, పర్యావరణ అనుకూలత, ఆర్థిక ప్రాధాన్యతలపై అవగాహన కల్పించడం. పత్తి రైతులు ఎదుర్కొనే సమస్యలు, ధరల మార్పులు, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై చర్చించటానికి, స్థిరమైన సాగు పద్ధతులను ప్రోత్సహించటానికి ఈ దినోత్సవం ఒక అంతర్జాతీయ వేదికగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఎనభైకి పైగా దేశాలు పత్తిని సాగు చేస్తున్నాయి. చైనా, భారతదేశం, అమెరికా, బ్రెజిల్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. వీటిలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పత్తి సాగు దేశంగా నిలుస్తుంది. దేశంలోని మహారాష్ట్ర, తెలంగాణ, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు పత్తి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఎండ ప్రాంతాలు, వర్షాధారిత భూభాగాలుపత్తి సాగుకు అత్యంత అనుకూలమైనవిగా గుర్తించబడ్డాయి. భారతదేశం ప్రపంచ పత్తి ఉత్పత్తిలో కీలక స్థానం కలిగి ఉంది. చైనా తరువాత భారత్ ప్రపంచంలో రెండవ అతి పెద్ద పత్తి ఉత్పత్తిదారు. దేశవ్యాప్తంగా సుమారు 130 లక్షల హెక్టార్ల భూమిలో పత్తిసాగు జరుగుతోంది. సంవత్సరానికి సగటున 360-400 లక్షల గింజల బేళ్ల పత్తిఉత్పత్తి



అవుతుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు ప్రధాన పత్తి ఉత్పత్తి ప్రాంతాలు. భారతదేశం ప్రపంచ పత్తి ఎగుమతుల్లో కూడా మొదటి మూడు స్థానాల్లో ఉంటుంది. 'మేడ్ ఇన్ ఇండియా కాటన్' అనే పేరుతో భారత పత్తి ప్రపంచ మార్కెట్లో నాణ్యతకు ప్రతీకగా నిలుస్తోంది. పత్తిపంట కేవలం వస్త్ర తయారీకి మాత్రమే కాకుండా అనేక అనుబంధ రంగాలకు ప్రాణాధారంగా నిలుస్తుంది. పత్తి విత్తనాల ద్వారా నూనె, పిండి, పశువుల మేత తయారీ జరుగుతుంది. అలాగే టెక్స్టైల్ మిల్లులు, హ్యాండ్లూమ్ పరిశ్రమలు, తాడు తయారీ, మెడికల్ కాటన్ ఉత్పత్తులు వంటి అనేక రంగాలకు పత్తి ప్రధాన ముడి సరుకుగాఉంది. ఈ విధంగా పత్తి పంట దేశ ఆర్థికవ్యవస్థలో కీలక స్తంభంగా నిలుస్తుంది. ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా పత్తి రైతుల సంక్షేమం, వారికి సరైన ధర భరోసా, కొత్త రకాల విత్తనాల అభివృద్ధి, నీటివనరుల సమర్థ వినియోగం, పర్యావరణ అనుకూల సాగు విధానాల ప్రోత్సాహం వంటిఅంశాలపై ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు చర్చలు నిర్వహిస్తాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ పరిధిలో ప్రారంభమైన 'కాటన్4' ప్రాజెక్టు (బుర్కినా ఫాసో, చాడ్, మాలి, నైజర్) పత్తి ఉత్పత్తి దేశాల అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి కోసం రూపొందించ బడింది. పత్తి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడే పంట. ఇది సహజమైన, బయో డిగ్రేడబుల్ ఫైబర్ కావడంతో ప్లాస్టిక్, పాలిస్టర్ వంటి కాలుష్య కారక పదార్థాలకు ప్రత్యామ్నాయం అందిస్తుంది. పత్తి ద్వారా తయారయ్యే వస్త్రాల పర్యావరణానికి మేలు చేసే స్థిరమైన వినియోగ పదార్థాలుగా నిలుస్తాయి. 'కాటన్ ఈజ్ లైఫ్' అనే నినాదం పత్తి మనిషి జీవితంలో ఉన్న అంతర్భాగాన్ని ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో ఈ రోజు సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు పత్తి రైతుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణలు, విత్తనాల ప్రదర్శనలు, ఎగుమతుల ప్రోత్సాహం, టెక్స్టైల్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాల పరిచయం వంటి అనేక కార్యక్రమాలు ఈ రోజున నిర్వహించ బడతాయి. పత్తి పంట కేవలం వ్యవసాయం కాదు, అది గ్రామీణ భారత ఆర్థిక జీవితానికి నాడిగాఉంది. రైతుల కృషి, కూలీల శ్రమ, పరిశ్రమల అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ "రైతుల కృషి, కూలీల శ్రమ, పరిశ్రమల అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణఈ అన్ని కలిపి పత్తిని నాగరికతకు ప్రతీకగా నిలుస్తాయి. అందువల్ల అక్టోబర్ 7 ప్రపంచ పత్తి దినోత్సవం కేవలం ఒక పంటకు గౌరవ దినం కాదు, అది రైతుల శ్రమకు, ప్రకృతి ప్రసాదానికి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అంకితమైన విశ్వమానవ ఉత్సవం. తెల్ల బంగారం అయిన పత్తి సమృద్ధి మానవ సమాజ అభివృద్ధికి మూలాధారం. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

7-10Pg5.qxd:7-10Pg5.qxd 1/1/02 6:10 AM Page 1



ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం..

## పదవి చేపట్టిన నెలకే ప్రధాని

# సెబాస్టియన్ రాజీనామా!



**ప్యారిస్, అక్టోబరు 6:** ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఫ్రాన్స్ నూతన ప్రధాని సెబాస్టియన్ లెకోర్నూ తాజాగా రాజీనామా చేశారు. పదవి చేపట్టిన నెల రోజుల్లోనే అధికారం నుంచి ఆయన దిగిపోయారు. గత నెల జాతీయ అసెంబ్లీ జరిగిన విశ్వాస పరీక్షలో ప్రధాని ఫ్రాకోయిస్ బేరౌ ఓడిపోవడంతో.. సెబాస్టియన్‌ను తదుపరి ప్రధానిగా అధ్యక్షుడు ఎమ్మాన్యువల్ మాక్రన్ నియమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సెబాస్టియన్ ప్రధాని బాధ్యతలు చేపట్టారు. తర్వాత రాజకీయ పార్టీలతో వారాల తరబడి సంప్రదింపులు జరిపిన అనంతరం ఆదివారం తన మంత్రివర్గాన్ని కూడా నియమించారు. సోమవారం మంత్రివర్గం తొలి సమావేశం కూడా నిర్వహించనుంది. మంత్రివర్గాన్ని నియమించిన గంటల వ్యవధిలోనే ప్రధాని సెబాస్టియన్ రాజీనామా చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఆయన రాజీనామాను అధ్యక్షుడు మాక్రన్ ఆమోదించినట్లు తెలుస్తోంది. కాగా, గత రెండేళ్లలో ఫ్రాన్స్‌లో రెండుసార్లు తాత్కాలిక ప్రభుత్వం నడిచింది. ఫ్రాన్స్ పార్లమెంట్‌లో ప్రధాని విషయంలో భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ప్రధాని నియామకం మాక్రన్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతం ఆయన వద్ద రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. కొత్త ప్రధానిని నియమించడం లేదా జాతీయ అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించడమే. గత రెండేళ్ల నుంచి ఇదే సమస్య వస్తున్నా.. ఎన్నికలు నిర్వహించేందుకు మాత్రం దేశాధ్యక్షుడు మొగ్గు చూపలేదు. ఒకవేళ ఈసారి ఎన్నికలకు వెళ్తే, ప్రభుత్వాన్ని రద్దు చేసిన 29 నుంచి 49 రోజుల మధ్య ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి ప్రధాని వ్యక్తిని అధ్యక్షుడు నియమిస్తారు.



# ఆఫ్రికా నుంచి డ్రగ్స్ అక్రమ రవాణా

## ప్రమాదకరంగా కొనసాగిస్తున్న స్మగ్లర్లు

## సినిమా ఫక్కీలో డ్రగ్స్ మాఫియా దందాలు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ఆఫ్రికా దేశాలకు చెందిన డ్రగ్స్ మాఫియా డాన్‌లు తమ దేశాల నుంచి మాదకద్రవ్యాలను స్మగ్లర్ల ద్వారా ప్ర మాదకర పరిస్థితుల్లో భారత్‌కు రవాణా చేస్తున్న తీరు పోలీసులు, డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఆఫ్రికా దేశాలైన దక్షిణాఫ్రికా, టాంజానియా, కెన్యా సహా ఇంకొన్ని దేశాలకు చెందిన బీద వారిని ఒక పద్ధతి ప్రకారం ఎంచుకుని వారి కడుపు, మల ద్వారాల వద్ద ప్రమాదకరమైన కొకైన్, హెరాయిన్ వంటి డ్రగ్స్‌ను వుంచి భారత్‌కు పంపుతున్న అక్కడి డ్రగ్స్ డాన్‌లు ఇక్కడి సర్కారీ విభాగాలకు కొ త్త సవాళ్లు విసురుతున్నారు. వాస్తవానికి ఈ పద్ధతులు కొత్తవి కాకున్నా ఏదైనా తేడా వస్తే డ్రగ్స్ తరలిస్తున్న స్మగ్లర్ల ప్రాణాలు పోవడం ఖాయంగా చెప్పాలి. ఒకవేళ పోలీసులకు దొరికిపోతే జీవితాంతం భారత్‌లోని జైళ్లలో మగ్గాల్సి వుంటుంది. ఇలా గడచిన పదేళ్ల కాలంలో 200 మంది వరకు ఆఫ్రికా దేశాలకు చెందిన స్మగ్లర్లు భారత్‌లోని పలు జైళ్లలో మగ్గుతుండగా వీరిలో వంద మంది శిక్షలు అమలైన వారున్నారు. కాగా పట్టుబడ్డ డ్రగ్స్ స్మగ్లర్లలో మంది మహిళలు వుండడం గమనార్హం. మరోవైపు ప్రమాదకరంగా డ్రగ్స్‌ను స్మగ్లింగ్ చేస్తున్న స్మగ్లర్ల శరీరాల్లో వుంచిన డ్రగ్స్‌ను వెలికి తీసే ందుకు పోలీసులు వారిని నాలుగైదు రోజుల పాటు ఆసుపత్రుల్లో వుంచాల్సి వస్తోంది. డ్రగ్స్ మాఫియా ఆగడాలు, అడ్డగోలు వ్యవహారాలు సినిమా తరహాలో చిత్ర విచిత్రంగా వుంటున్నాయి. తమ ఏజెంట్ల కడుపులో లేదా శరీరంలోని మరేదైనా భాగంలో మాదకద్రవ్యాలను దాచి వుంచుతారు. ఆ తరువాత తమ ఏజెంట్లను తాము పంపా ల్సి న చోటుకు నిర్ణీత వ్యవధిలో పంపు తారు. అయితే కొన్నిసార్లు నిర్ణీత సమయంలో స్మగ్లర్లు చేరకపోతే వారి ఆరోగ్యం పాడై ఉన్నచోటే మరణిస్తుంటారు. ఈ తరహా టెక్నిక్‌లను ఇప్పుడు ఆఫ్రికా కు చెందిన మాదకద్రవ్యాల డాన్‌లు అనుసరిస్తున్నారు. ఇందులో భాగంగా ముందుగా తమ తమ దేశాలలో బీద వారిని ముఖ్యంగా మహిళలు, మ ధ్య వయస్సు వారిని ఎంచుకుని వారికి దండిగా డబ్బులు ఇస్తారు. ఆ కుటుంబాలలో ఒకరు లేదా ఇద్దరిని ఎంచుకుని వారి కడుపులో మాదకద్రవా ్యలను నోటి ద్వారా మింగించడం లేదా ఆపరేషన్లు చేసి కడుపులో దాచి వుంచుతారు. దీని తరువాత ఆ వ్యక్తులను ఆఫ్రికా దేశాల నుంచి దుబాయ్ మీదుగా భారత్‌లోని పలు నగరాలకు పంపుతుంటారు. ఇక్కడ వీరు రాగానే డ్రగ్స్ మాఫియా డాన్‌ల అనుచరులు రహస్య ప్రాంతానికి తీసుకు వెళ తారు. అనంతరం తమకు బాగా పరిచయం వున్న వైద్యుల ద్వారా ఆపరేషన్లు చేయించి వారి కడుపులో వున్న డ్రగ్స్‌ను వెలికితీస్తారు. దీని తరువాత సదరు వ్యక్తులను వారం పది రోజుల పాటు ఆసుపత్రుల్లోనే వుంచి వైద్యం అందించి కోలుకున్న తరువాత తిరిగి వారి దేశాలకు పంపిస్తారు. ఇలా ఒకసారి భారత్‌కు ప్రమాదకరంగా డ్రగ్స్ తీసుకు వచ్చినందుకు ఆఫ్రికా దేశస్తులకు మూడు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు అందుతుంది. ఇదే సమయంలో ఏదైనా తేడావచ్చి ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు పది లక్షల రూపాయల వరకు అందజేస్తారు. ఇంత డబు ్బలు ఆ దేశంలోని బీదవారికి జాక్‌పాట్ తగిలినంతగా చెప్పాలి. ఇలా ప్రమాదకరంగా కడుపులో డ్రగ్స్‌ను దాచుకుని ప్రయాణాలు చేస్తున్న వారు రెం డు లేదా మూడు రోజుల వ్యవధిలోనే డ్రగ్స్‌ను బయటకు తీయకుంటే మరణించడం ఖాయంగా చెప్పాలి. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ము ంబాయితో బెంగళూరు, చెన్నై శంషాబాద్ విమానాశ్రయాలలో తరచూ శరీరాలలో హెరాయిన్, కొకైన్ సహా పలు రకాల డ్రగ్స్‌ను మాత్రలు, లేదా పొ ట్లాల రూపంలో దాచుకుని వస్తూ ఇక్కడ కస్టమ్స్ అధికారులకు దొరికిపోతున్న తీరు డ్రగ్ మాఫియా ఆగడాలు ఏ స్థాయికి చేరాయో ఊహించుకోవ చ్చు. శంషాబాద్ విమానాశ్రయంలో ఏడాదిన్నర క్రితం టాంజానియాకు చెందిన ముగ్గురు వ్యక్తులు కడుపులో హెరాయిన్ దాచి వుంచి హైదరాబాద్‌కు రాగా అప్పటికే వారి ప్రయాణం మూడు రోజులు దాటడంతో తీవ్ర అస్వస్తతకు లోనవడం, సరిగ్గా నడవలేక పోవడంతో డిఆర్ఐ అధికారులు అ నుమానించి వెంటనే విమానాశ్రయంలోనే స్కానింగ్ చేయగా వారి కడుపులో డ్రగ్స్ వున్న విషయం రట్టయ్యింది. ఇందులో మొదటి వ్యక్తి కడుపులో 57 మాత్రలు, రెండవ వ్యక్తి కడుపులో 108 మాత్రలు వున్నాయి. వీరిద్దరిని వారం రోజుల పాటు ఆసుపత్రిలో వుంచి చిన్నపాటి ఆపరేషన్లు చేసి కడుపులోని మాదకద్రవ్యాలను వెలికితీశారు.

# లక్షల స్కాలర్‌షిప్ లభించినా వీసా తిరస్కరణ

## అమెరికా వెళ్లాలనుకున్న భారత్ విద్యార్థికి అనూహ్య అనుభవం




**కొలంబియా, అక్టోబరు 6:** అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో ఉన్న భారతీయ విద్యార్థులను ఆందోళనకు గురిచేసే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ప్రపంచ ప్రఖ్యాత కొలంబియా యూనివర్సిటీలో జర్నలిజం చదివేందుకు ఏకంగా 1,00,000 డాలర్ల (సుమారు రూ. 88 లక్షలు) భారీ స్కాలర్‌షిప్ సాధించిన భారత విద్యార్థికి అమెరికా ప్రభుత్వం ఊహించని షాకిచ్చింది. చదువు పూర్తయ్యాక అతను తిరిగి భారత్‌కు వెళ్లడనే అనుమానంతో స్టూడెంట్ వీసాను నిరాకరించింది. భారత్‌కు చెందిన 27 ఏళ్ల కౌశిక్ రాజ్, కొలంబియా యూనివర్సిటీలో జర్నలిజం కోర్సులో ప్రవేశానికి ఎంపికయ్యాడు. దీనికి తోడు సుమారు రూ. 88 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌ను కూడా సాధించాడు. దీంతో తన కల నెరవేరినట్లేనని భావిస్తున్న తరుణంలో అమెరికా వీసా ఇంటర్వ్యూ తర్వాత అతనికి నిరాశే ఎదురైంది. అధికారులు అతని వీసా దరఖాస్తును తిరస్కరించారు. చదువు పూర్తయిన తర్వాత కౌశిక్ తిరిగి తన సొంత దేశానికి వెళతాడన్న నమ్మకం తమకు కలగడం లేదని వీసా తిరస్కరణ పత్రంలో అధి కారులు స్పష్టంగా పేర్కొన్నారు. అమెరికా నిబంధనల ప్రకారం, స్టూడెంట్ వీసా (ఎఫ్1) కోసం దరఖాస్తు చేసుకున్నవారు తమ చదువు తాత్కాలికమేనని, ఆ తర్వాత తమ దేశానికి తిరిగి వెళ్లేందుకు బలమైన కుటుంబ, సామాజిక బంధాలు ఉన్నా యని నిరూపించు కోవాల్సి ఉంటుంది. కౌశిక్ విషయంలో ఈ నిబంధన నెరవేరలేదని అధికారులు తేల్చిచెప్పారు. ఈ అనూహ్య పరిణామంపై కౌశిక్ రాజ్ స్పందించాడు. నా కుటుంబం, బంధువులు అందరూ భారత్‌లోనే ఉన్నారు. అయినా నాకు వీసా నిరాకరించడం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నాడు. వీసా అధికారులు తన సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించడం వల్లే ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని అతను అనుమానం వ్యక్తం చేశాడు. గతంలో తాను జర్నలిస్టుగా పనిచేసినప్పుడు రాసిన కథనాల లింకులను సోషల్ మీడియాలో పంచుకున్నా నని, వాటిని చూసిన అధికారులు తాను అమెరికాలో స్థిరపడటానికే వస్తున్నానని అపార్థం చేసుకుని ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయంపై అప్పీల్ చేసుకునే అవకాశం లేదని, కావాలంటే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. అమెరికా వీసా అనేది ఒక అవకాశం మాత్రమే కానీ, హక్కు కాదని ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. ఈ పరిణామం అమెరికాలో ఉన్నత విద్య కోసం ప్రయత్నిస్తున్న ఇతర భారతీయ విద్యార్థుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.



## బిజెపి ఎంపి ఖగేన్ ముర్ముపై దాడి!

**కోల్‌కతా, అక్టోబరు 6:** పశ్చిమబెంగాల్ లో భారీ వర్షాలు, వరదలు సంభవించడంతో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు వెళ్లిన బీజేపీ ప్రతినిధి బృందం పై సోమవారంనాడు దాడి జరిగింది. జల్‌పాయ్‌గురి జిల్లాలో బీజేపీ ప్రతినిధుల కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో మాల్దా ఉత్తర్ ఎంపీ ఖగెన్ ముర్ము తీవ్రంగా గాయపడ్డారు. సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ సైతం గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రికి తరలించారు. దాడిలో ఈ ఇద్దరు నేతలు ప్రయాణిస్తున్న వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు వెళ్తున్న తమ పార్టీ ప్రతినిధి బృందంపై దాడి వెనుక తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఉందని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఆరోపించారు. టీఎంసీ గూండాలు నార్త్ మాల్దాకు రెండుసార్లు ఎంపీగా ఉన్న ఖగెన్ ముర్ముపై దాడి చేశారు. కోల్‌కతా కార్నివాల్‌లో మమతా బెనర్జీ మునిగిపోయారు. టీఎంసీ, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఏమాత్రం వరద సహాయక చర్యలను పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు, కార్యకర్తలు మాత్రమే బాధితులను ఆదుకుంటున్నారు. టీఎంసీ బెంగాల్‌లో క్రూరత్వం రాజ్యమేలుతోందని సామాజిక మాధ్యమం ఎక్స్‌ఖి ఆయన పేర్కొన్నారు. మాల్దా ఉత్తర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఎంపీగా ఆయన రెండోసారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2006 నుంచి 2019 వరకూ హాబీబ్‌పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆయన సేవలందించారు.

## ఎమ్జీఆర్ విగ్రహాం ధ్వంసం

### యధాస్థానంలో ఏర్పాటు చేసిన స్థానికులు

**చెన్నై, అక్టోబర్ 6:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకె వ్యవస్థాపకుడు ఎంజి రామచంద్రన్ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేశారు. మధురై జిల్లా తిరుప్పం కుంద్రం నియోజకవర్గంలోని అవనియాపురంలో ఈ సంఘటన జరిగింది. ప్రసిద్ధ జల్లికట్టు అరేనా సమీపంలో ఉన్న 3.5 అడుగుల ఎంజిఆర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. పీఠం నుంచి ఆ విగ్రహాన్ని పెకలించడదాన్ని సోమవారం ఉదయం స్థానికులు గమనించారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న అన్నా డిఎంకె నేతలు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. కూలిన ఎంజిఆర్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేశారు. ఈ సంఘటనపై నిరసన తెలిపారు. బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అవనియాపురం పోలీసులకు పార్టీ జిల్లా నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. మరోవైపు అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి ఈ సంఘటనను ఖండించారు. ఎంజిఆర్ కీర్తి, విధానాలను ఎదుర్కోలేని వారు ఈ పిరికి చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులు నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## బీహార్ ఎన్నికలకు 11 మందితో ఆప్ జాబితా

**పాట్నా, అక్టోబరు 6:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 11 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) సోమవారం విడుదల చేసింది బీహార్‌లో ఆప్ పోటీ చేస్తుండటం ఇదే మొదటిసారి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ 'ఇండియా' కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పటికీ ఈసారి బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ప్రకటించారు. ఈ విషయాన్ని ఆప్ ఢిల్లీ విభాగం చీఫ్, సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా ఆ తర్వాత ధ్రువీకరించారు. ఆప్ అభ్యర్థులు వీరే.. ఆప్ ప్రకటించిన 11 మంది అభ్యర్థులలో డాక్టర్ మీరాసింగ్-బెగుసరాయ్ (బెగుసరాయ్), యోగి చౌపల్-కుషేశ్వర్‌స్థాన్ (దర్భంగా). అమిత్‌కుమార్‌సింగ్-తరియ (సారణ్), భాను భారతీయ-కస్బా (పూర్ణియా), సౌభద యాదవ్-బేనిపట్టి (మధుబని), అరుణ్‌కుమార్ రజక్-ఫుల్వారి షరీఫ్ (పాట్నా), డాక్టర్ పంకజ్‌కుమార్-బంకీపూర్ (పాట్నా), అష్రాఫ్ ఆలం-కిషన్ గంజ్ (కిషన్‌గంజ్), అఖిలేష్ నారాయణ్ ఠాకూర్-పరిహార్ (సీతామర్హి), అశోక్‌కుమార్‌సింగ్-గోవింద్‌గంజ్ (మోతిహారి), మాజీ కెప్టెన్ ధర్మరాజ్‌సింగ్-బక్సర్ (బక్సర్) ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్-2025ను ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించింది. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరుగనుంది. నవంబరు 14న కౌంటింగ్ జరుగుతుంది కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో 2020లో మూడు విడతలుగా ఎన్నికలు జరిగాయి.

## సంక్షిప్తంగా..

### దక్షిణ చైనా సముద్ర జలాల్లో ఐఎన్ఎస్ సహ్యాద్రి



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** భారతీయ యుద్ధ నౌక ఐఎన్ఎస్ సహ్యాద్రి దక్షిణ చైనా సముద్రంలో మోహరిస్తున్నారు. గడిచిన రెండు వారాల్లో ఆ వివాదాస్పద జలాల్లో భారతీయ యుద్ధ నౌక సంచరించడం ఇది రెండో సారి. ప్రస్తుతం ఐఎన్ఎస్ సహ్యాద్రి మూడు రోజుల పాటు మలేషియాలో ఉన్నట్లు నేవీ ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ చైనా సముద్రంలో ఈస్ట్రన్ ఫ్లీట్ ను డిప్లాయ్ చేస్తున్నారని, ఇండోపసిఫిక్ ప్రాంతంలో కూడా యుద్ధ నౌకల మోహరింపును బలపేతం చేస్తున్నట్లు నేవీ పేర్కొన్నది. ఐఎన్ఎస్ సహ్యాద్రి బాధ్యతాయుతంగా ఆపరేషనల్ డిప్లాయ్‌మెంట్‌లో పాల్గొన్నదని, ఇండోపసిఫిక్ సముద్ర ప్రాంతంలో సెక్యూర్టీ భాగస్వామి బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్లు నేవీ పేర్కొన్నది. రెండు వారాల క్రితమే మరోయుద్ధ నౌక ఐఎన్ఎస్ నిస్తార్ ఇండో పసిఫిక్ రీచ్‌లో పాల్గొన్నది. పది రోజుల పాటు ఆ ఈవెంట్ జరిగింది. సింగపూర్ వేదికగా జరిగిన పసిఫిక్ రీచ్ విన్యాసాల్లో అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ దేశ నౌకలు కూడా పాల్గొన్నాయి.

### దుర్గామాత నిమజ్జన ర్యాలీలో ఘర్షణలు, పలువురికి గాయాలు

**కటక్, అక్టోబరు 6:** ఒడిశాలోని కటక్ నగరంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దుర్గామాత విగ్రహ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా చెలరేగిన హింసతో అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంలో 36 గంటల పాటు కర్ఫ్యూ విధించి, 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను, సోషల్ మీడియాను నిలిపివేశారు. శాంతిభద్రతలను పునరుద్ధరిం చేందుకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వ హిస్తున్నారు. దుర్గా నిమజ్జన ఊరేగింపులో డీజే సౌండ్ విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం మొదలైంది. ఈ వాగ్వాదం కాస్తా తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఒకరిపై ఒకరు రాళ్లు, సీసాలతో దాడులు చేసుకోవడంతో ఆ ప్రాంతం రణరంగంగా మారింది.

ఈ హింసాత్మక ఘటనలో ఎనిమిది మంది పోలీసుల సహా మొత్తం 25 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే భారీగా పోలీసులు మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

### బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడాలి: ఢిల్లీ సిఎం



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** సమాజంలో విజ్ఞాన జ్యోతిని వెలిగిస్తున్నది బ్రాహ్మణులేనని, వారి సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం పనిచేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా అన్నారు. ఢిల్లీలోని పీతంపురలో శ్రీ బ్రాహ్మణ సభ నిర్వహించిన అఖిల భారత బ్రాహ్మణ మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభలో రేఖా గుప్తా మాట్లాడుతూ, "సమాజంలో ఎవరైనా విజ్ఞాన దీపాలను వెలిగిస్తున్నారంటే అది మన బ్రాహ్మణ సమాజమే. వారు శాస్త్రాలనే కాదు, శస్త్రాలను కూడా పూజిస్తారు. నేటి సమాజాన్ని, దేశాన్ని కాపాడాలంటే శాస్త్ర, శస్త్రాలు రెండూ ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. బ్రాహ్మణులు ఎల్లప్పుడూ జ్ఞానాన్ని పంచుతూ, ధర్మాన్ని ప్రచారం చేస్తూ, మంచిని పెం చుతూ సమాజ హితం కోసం పాటుపడ్డారని ఆమె కొనియాడారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, బ్రాహ్మణులను ముందుకు తీసుకెళ్లేందుకు వారి సంక్షేమానికి కట్టుబడి ఉండాలని ఆమె సూచించారు.

### వైద్యవిద్యార్థినిపై పదే పదే లైంగిక దాడి


**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** దేశ రాజధాని ఢిల్లీలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. పార్టీ పేరుతో హోటల్‌కు పిలిచి, 18 ఏళ్ల ఎంబీబీఎస్ విద్యార్థినిపై ఒక యువకుడు, అతడి స్నేహితులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ దారుణాన్ని వీడియో తీసి, నెలరోజుల పాటు ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ పలుమార్లు అత్యాచారం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుల కోసం గాలిస్తున్నారు. వాయవ్య ఢిల్లీలోని ఆదర్శ్ నగర్‌లో ఈ ఘటన జరిగింది. హర్యానాలోని జింద్‌కు చెందిన బాధితురాలు ఢిల్లీలో హాస్టల్‌లో ఉంటూ ఎంబీబీఎస్ చదువుతోంది. అదే ప్రాంతానికి చెందిన 20 ఏళ్ల యువకుడు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. వీరిద్దరికీ ముందునుంచే పరిచయం ఉంది. సెప్టెంబర్ 9న తన ఇద్దరు స్నేహితులతో కలిసి పార్టీ చేసుకుందామని నమ్మించి బాధితురాలిని హోటల్ గదికి పిలిచాడు. అక్కడ ఆమెకు ఇచ్చిన కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపారు. ఆమె స్పృహ కోల్పోయాక ప్రధాన నిందితుడు అత్యాచారం చేయగా, మిగిలిన ఇద్దరు ఆ దారుణాన్ని వీడియో తీసి, ఆ తర్వాత వారు కూడా లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ సోమవారం నాడు బద్రీనాథ్‌ను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడి నివాసంలో తేనీరు సేవించిన దృశ్యం

## ఎవరెస్టుపై మంచు తుపాను.. చిక్కుకుపోయిన 1000 మంది


**బీజింగ్, అక్టోబరు 6:** ప్రపంచంలోనే అతిపెద్ద పర్వతం ఎవరెస్టుపై మంచు తుపాను బీభత్సం సృష్టించింది. దీంతో వేల అడుగుల ఎత్తులో దాదాపు 1000 మంది పర్వతారోహకులు మంచు శిఖరంపై చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు స్థానికులతో కలిసి అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. టిబెట్‌లో ఎవరెస్టు పర్వతం తూర్పువాలు వైపు శుక్రవారం సాయంత్రం నుంచి దట్టంగా మంచు కురుస్తోంది. ఆదివారానికి అది మంచు తుపానుగా మారింది. దీంతో దాదాపు 1000 మంది క్యాంప్ సైట్ల వద్ద చిక్కుకుపోయారు.



వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 350 మందిని రక్షించి క్యుడాంగ్ అనే చిన్న టౌన్‌షిప్‌కు తరలించారు. ఎవరెస్టుపైకి వెళ్లే మార్గాల్లో భారీగా మంచు చరియలు పడి దారులు మూసుకుపోయాయి. దీంతో వాటిని తొలగించేందుకు వందలాది మంది స్థానికులు, రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు. సాధారణంగా ఈ వైపు నుంచే పర్వతారోహకులు, హైకర్లు ఎక్కువగా ఎవరెస్టు పైకి వెళ్లేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పుడు చైనాలో సెలవులు కావడంతో ఈ రద్దీ మరింత ఎక్కువగా ఉంది. అదే సమయంలో మంచు తుపాను సంభవించడంతో వీరంతా పర్వతంపై చిక్కుకుపోయారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో హైకర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కొంతమంది హైకర్లు హైపోథెర్మియా బారిన పడినట్లు రెస్క్యూ బృందం వెల్లడించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శనివారం నుంచి ఎవరెస్టు పైకి వెళ్లేందుకు అనుమతులు నిలిపివేశారు. సాధారణంగా అక్టోబరులో ఈ మంచు పర్వతంపై ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉంటాయి. మరోవైపు, నేపాల్‌లో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే.

## ద్వారపాలకుల బంగారు తాపడం మాయం!

## సిట్ దర్యాప్తునకు ఆదేశించిన కేరళ హైకోర్టు



**తిరువనంతపురం, అక్టోబరు 6:** కేరళలోని సుప్రసిద్ధ శబరిమల దేవాలయంలోని ద్వారపాలకుల విగ్రహాల బంగారం మాయ మవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. బంగారు పూత పూసిన రాగి పలకల నుంచి బంగారం మాయమవడంపై కేరళ హైకోర్టు తాజాగా సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు విజిలెన్స్ బృందం ఈ విషయంపై తన ప్రాథమిక దర్యాప్తుపై మధ్యంతర నివేదిక సమర్పించిన అనంతరం కేరళ హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలిచ్చింది. దర్యాప్తును గోప్యంగా నిర్వహించాలని, నివేదికను నేరుగా కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది. 2019లో ద్వారపాలకుల విగ్రహాలకు ఉన్న బంగారు పూత పూసిన రాగి పలకలను తాపడం కోసం తొలగించారు. దీని కోసం స్పెషల్ కమిషనర్ నుంచి కానీ, కోర్టు నుంచి కానీ ముందస్తు అనుమతి తీసుకోలేదు. కనీసం సమాచారం ఇవ్వలేదు. అప్పుడు వాటి బరువు 42.8 కిలోలు. కానీ ఈ రాగి పలకలు చెన్నైలోని ఓ సంస్థకు చేరేసరికి వీటి బరువు 38.258 కేజీలు మాత్రమే ఉంది. అంటే 4.54 కేజీల బంగారం తగ్గిపోయింది. ఓ భక్తుడి ద్వారా వాటిని చెన్నైకి పంపడం కూడా వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా తీవ్రమైన, వివరణ లేని వ్యత్యాసం అని పేర్కొంది. వాస్తవానికి ఈ ద్వారపాలకుల విగ్రహాలను 1999లో 40 ఏళ్ల వారంటీతో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ, కేవలం ఆరేళ్లకే తాపడంలో లోపాలు తలెత్తడంతో మరమ్మతులు చేపట్టాల్సి వచ్చింది. 2019లో ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మరమ్మతులు చర్యలు చేపట్టింది. అయితే, వారు స్పెషల్ కమిషనర్‌కు గానీ, కోర్టుకు గానీ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ బంగారు రేకులను తొలగించడం వివాదానికి కారణమైంది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు దర్యాప్తునకు ఆదేశించింది. ఇదిలా ఉంటే ఈ వ్యవహారంపై అసెంబ్లీలో కూడా తీవ్రస్థాయిలో వాగ్వాదాలు జరిగాయి. శబరిమలలో బంగారం మిస్ కావడంపైయుడిఎఫ్ సభ్యులు అసెంబ్లీలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. దీనితో స్పీకర్ ఎఎన్ షంసీర్ సభను రేపటికి వాయిదావేసారు.

7-10pg6exHMNWJQE.qxd:7-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1



# రైతుల ఆత్మహత్యల్లో ఏపి @ 3

● ఎన్‌సిఆర్‌బి తాజా నివేదికలో వెల్లడి



**విజయవాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) సమాచారాన్ని అనుసరించి దేశ వ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడవ స్థానంలో ఉంది. ఇటీవల ఎన్‌సిఆర్‌బి నివేదిక విడుదల చేసిన లెక్కల ప్రకారం మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో రైతులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకున్నారని వెల్లడించింది. ఈ ఐదు రాష్ట్రాల్లో బిజెపి పాలిత రాష్ట్రమైన మహారాష్ట్రనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. 2023 సంవత్సరంలో రైతులు, వ్యవసాయ కార్మికులు మొత్తం 10,786 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఎన్‌సిఆర్‌బి నివేదిక పేర్కొంది. ఇక మహారాష్ట్రలో 38.5 శాతం, కర్ణాటకలో 22.5 శాతం రైతులు ఆత్మహత్యలతో మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. వ్యవసాయ రంగంలో 2023 సంవత్సరంలో 10,786 ఆత్మహత్యల్లో 4,690 మంది రైతులు, 6,096 మంది వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దేశంలో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో (2023లో 1,71,418 ఆత్మహత్యలు) వ్యవసాయ రంగానికి చెందిన ఆత్మహత్యలు 6.3 శాతంగా ఉన్నాయి. ఇక 4,690 మంది రైతుల ఆత్మహత్యల్లో 4,553 మంది పురుషులు, 137 మంది మహిళా రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2023లో వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు 6,096. ఇందులో 5,433 మంది పురుషులు, 663 మహిళా కార్మికులు చనిపోయారు. రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. 2023లో ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు 8.6 శాతం. మధ్యప్రదేశ్ 7.2 శాతం, తమిళనాడు 5.9 శాతం మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

రైతుల ఆత్మహత్యలే లేని రాష్ట్రాల జాబితాలో పశ్చిమబెంగాల్, బీహార్, ఒడిశా, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మణిపూర్, మిజోరామ్, నాగాలాండ్, త్రిపుర, చండీగఢ్, ఢిల్లీ, లక్షద్వీప్‌లు నిలిచాయి.



# త్వరలో అమరావతికి సీఆర్డీఏ ఆఫీస్

● రాజధాని అభివృద్ధి పనుల పర్యవేక్షణ మెరుగు ● ప్రాంతీయ కార్యాలయంగా విజయవాడ ఆఫీసు

● తుది దశకు చేరుకున్న క్రడా భవన నిర్మాణం ● ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటుకు చర్యలు

**విజయవాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఆర్డీఏ(క్రడా) ప్రధాన కార్యాలయాన్ని విజయవాడ నుంచి రాజధాని అమరావతికి మార్చనున్నారు. ఆ దిశలో అమరావతి క్రడా కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి క్రడా పూర్తి స్థాయి కార్యకలపాలు అమరావతికి మార్చే దిశలో ప్రయత్నాలు చేస్తోంది. విజయవాడలో ఇప్పుడున్న జీ ప్లస్ 2 భవనం ఖాళీ చేయకుండా సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంగా ఉపయోగించనున్నట్లు తెలిసింది. భవనాల ప్రణాళికలు, రెండు జిల్లాల్లోని మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన విభాగాలు ఇక్కడి నుంచే పని చేయనున్నాయి. ఈ పరిణామాల నడుమ అమరావతిలో నిర్మాణంలో ఉన్న సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం పనులు చివరి దశకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రాజధానికి కార్యాలయం రావడం వల్ల పర్యవేక్షణ మరింత పెరగనుంది. నిర్మాణ పనులూ వేగం పుంజుకోనున్నాయి. అటు రైతులకు ఇటు అధికారులకు సమయం ఆదా కావడంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గనున్నాయి. భవిష్యత్తులో రెండో విడత భూములను సమీకరించనున్న దృష్ట్యా ఇక్కడే అధికార యంత్రాంగం కొలువుదీరడం వల్ల సీఆర్డీఏ కార్యకలాపాలు వేగవంతమవుతాయి. ప్రతి వారం నిర్వహించే గ్రీవెన్స్ సెల్ కోసం అదనపు కమిషనర్ విజయవాడ నుంచి తుళ్లూరుకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై రాజధానిలోనే ప్రతి సోమవారం అన్ని విభాగాధిపతులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయనున్నారు.

విజయవాడలో ఇప్పుడున్న జీ ప్లస్ 2 భవనం మరీ ఇరుకుగా ఉండడంతో రోజు వారీ కార్యకలాపాలకూ కష్టంగా ఉంటోంది. పాత కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ బృందాలు వచ్చినప్పుడు సమావేశాల నిర్వహణ సమస్యగా మారుతోంది. కొత్త ప్రాంగణం ప్రారంభంతో ఈ సమస్యలు ఉండవు. సీఆర్డీఏ అధికారులు విజయవాడలో విధులు నిర్వహిస్తూ అక్కడి నుంచి రాజధానికి క్షేత్ర పర్యటనలకు వెళ్లాలంటే సమయం వృథా అవుతోంది. త్వరలో అధికార యంత్రాంగం యావత్తు అమరావతిలోనే కొలువుదీరనుండడంతో ఈ ఇబ్బందులూ ఇక ఉండవు. కౌలు, ప్లాట్లు, ఇతర సమస్యలను విన్నవించుకునేందుకు విజయవాడకు వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల వారి సమయం వృథా అవుతోంది. ప్రతి వారం నిర్వహించే గ్రీవెన్స్ సెల్ కోసం అదనపు కమిషనర్ విజయవాడ నుంచి తుళ్లూరుకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై రాజధానిలోనే ప్రతి సోమవారం అన్ని విభాగాధిపతులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయనున్నారు. ఇక క్రడా నూతన భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం, కాల్ సెంటర్, క్యాంటీన్, ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఉంటాయి, మొదటి అంతస్తులో సమావేశ మందిరాలు, 2, 3, 5 అంతస్తులలో సీఆర్డీఏ కార్యకలపాలు, 4వ అంతస్తులో సీడీఎంఏ (పురపాలక శాఖ డైరెక్టరేట్), 6వ అంతస్తులో ఏడీసీఎల్ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్), 7వ అంతస్తులో పురపాలక శాఖ మంత్రి పేషీ, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, ప్రజారోగ్య శాఖ ఈఎన్‌సీ, సీడీఈ, ఎస్‌డీఈ కార్యాలయాలు ఉంటాయి. రాజధాని నగరంలోని కీలకమైన ప్రాంతాలు, భవనాలకు సంబంధించి సూక్ష్మ నమూనాలను ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ప్రదర్శనకు ఉంచుతారు. అమరావతి బృహత్ ప్రణాళికను ఈ కేంద్రంలోని నమూనాల ద్వారా చూడొచ్చు. సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ, రాజ్‌భవన్, సీఎం నివాసం, ఉద్యానాలు, రహదారుల నెట్‌వర్క్, ఏపీ ఎన్‌ఆర్‌టీ భవనం, క్వాంటమ్ వ్యాలీ తదితర వాటి డిజైన్లు వీక్షించవచ్చు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు నిందితుడు సర్పంచే

● అరెస్టు , జుడీషియల్ కస్టడీకి తరలింపు ● ఎస్పీ తుషార్ డూడి వెల్లడి



**చిత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన కేసులో దేవళంపేట గ్రామ సర్పంచ్ గోవిందయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో సోమవారం ఎస్పీ తుషార్ డూడి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీ అర్ధరాత్రి 2 గంటలకు దేవళంపేట గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు ఒక షాపును పెట్రోల్ పోసి నిప్పు అంటించారని సమాచారం అందడంతో వెదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య సంఘటనా స్థలంకు వెళ్ళి అక్కడ వర్గాల మధ్య విభేధాలు తలెత్తకుండా పరిస్థితిని నియంత్రించి స్థలంను పరిశీలించారని తెలిపారు. ఈ ఘటనపై బొమ్మనపల్లి పంచాయతీ సెక్రటరీ రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటసుబ్బయ్య కేసు నమోదు చేశారు. నగరి డిఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ నేతృత్వంలో కార్వేటినగరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతప్ప, ఎస్ఐ వెంకటసుబ్బయ్యతో కలిసి మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంను సందర్శించి అక్కడికి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఎఫ్‌ఎస్‌ఎల్ టీమ్స్‌ను పిలిపించి కొన్ని నమూనాలను సీజ్ చేశారన్నారు. ఈ క్రమంలో అందుబాటులో వున్న సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి ఈ ఘటనకు పాల్పడింది ఆ గ్రామ సర్పంచ్ గోవిందయ్య అని నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రక్కనే వున్న మిన్నెల అనే మహిళ చిల్లర అంగడికి నిప్పు పెట్టారని, ఈ మేరకు సర్పంచ్ గోవిందయ్యకు ఫోన్ చేసి సమాచారం అందించిందన్నారు. సర్పంచ్ గోవిందయ్య సంఘటనా స్థలం చేరుకుని, తనకు ప్రతి విషయంలో అడ్డు వస్తున్నాడని సతీష్‌నాయుడు అనే వ్యక్తిపైకి ఈ నేరంను తోసి లబ్ది పొందాలని భావించిన సర్పంచ్ గోవిందయ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి స్వలాభం పొందడానికి ప్రయత్నించాడని విచారణలో నిర్ధారణ అయ్యిందన్నారు. ఈ మేరకు సర్పంచ్ గోవిందయ్యను ఆదివారం సాయంత్రం 6 గంటలకు కార్వేటినగరం బస్ స్టాప్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకుని, జుడీషియల్ కస్టడీకి తరలించామని ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో నగరి డిఎస్పీ సయ్యద్ మహ్మద్ నజీర్, కార్వేటినగరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతప్ప, వెదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్

# సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా విప్లవాత్మక మార్పులు

- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విజయవాడ భవానీపురంలోని హరిత బెరంపార్క్‌లో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్‌గా మందలపు రవికుమార్‌తో మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీలకు వినియోగిస్తూ, అదేవిధంగా సామాన్య ప్రజలకు చేరవేసి తద్వారా శాఖల అభివృద్ధిలో, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలలో భాగస్వామ్యులు కావాలని మందలపు రవికుమార్‌కు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ మందలపు రవి కుమార్ మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్‌గా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సొంగ రోషన్ కుమార్, బడేటి రాధాకృష్ణ (చంటి), మద్దిపాటి వెంకటరాజు, కామినేని శ్రీనివాస్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జునరావు, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, భవన నిర్మాణ, కార్మిక సంఘం అధ్యక్షులు, తాడేపల్లిగూడెం టీడీపీ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి), ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ మంతెన రామరాజు, పశ్చిమగోదావరి మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ ముళ్లపూడి బాపిరాజు, ఎన్‌ఆర్‌ఐ కోఆర్డినేటర్ కోమటి జయరామ్, నాగరాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

నేడు కర్నూలులో రాష్ట్రస్థాయి జయంత్యుత్సవం

**విజయవాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదిన రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయింతిని నిర్వహించనున్నామన్నారు. కర్నూలులో నిర్వహించే కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్ సహా పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

# పేదల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం

● మంత్రి పొంగూరు నారాయణ ● 70 తోపుడు బండ్లు, ఐదు ఇస్త్రీ బండ్లు నిరుపేదలకు పంపిణీ



**నెల్లూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త -వైద్యం:** పేదరికం నుంచి వచ్చాను కాబట్టే పేదల కష్టాలు తెలుసని, అందుకే సొంత నిధులతో తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం 75 మంది పేదలకు తోపుడు బండ్లు, ఐదు ఇస్త్రీ బండ్లు మంత్రి అందజేశారు. ఇప్పటి వరకు 476 మందికి తోపుడు బండ్లు మంత్రి ఆధ్వర్యంలో అందజేశారు. పూరి గుడిసెలో పుట్టి ఎన్నో కష్టాలు పడ్డానని, తనకు కష్టం విలువ తెలుసు కాబట్టే పేదలకు సాయం చేస్తున్నానని, పేదలు నిరుపేదలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. తమ కష్టాలను తెలుసుకొని తమకు అండగా నిలిచిన మంత్రి నారాయణకు చిరు వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ స్మార్ట్ స్ట్రీట్‌లో వ్యాపారాలు చేసే 120 మంది మెప్మా మహిళలకు ఒక్కొక్కరికి లక్ష ఆర్ధిక సహాయం ఇచ్చామన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ 4 ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ ప్రెసిడెంట్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# పెండింగ్ నిధులు విడుదల చేయండి

- కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేకు మంత్రి బాల వీరాంజనేయస్వామి వినతి

**విజయవాడ, అక్టోబర్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి రావాల్సిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు విజయవాడ వివంత హోటల్‌లో సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలేని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మంత్రి డా.స్వామి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు అభివృద్ధి, సంక్షేమ అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి రావలసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ నిధులు రూ.34 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి కేంద్రం 50 శాతం సబ్సిడీ నిధులు ఇవ్వాలని మంత్రి స్వామి కోరారు. రాష్ట్రంలో ఎస్సి విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించామని మంత్రి స్వామి కేంద్ర మంత్రికి వివరించారు. నెల రోజుల్లో అట్రాసిటీ పెండింగ్ నిధులు విడుదల చేస్తామని కేంద్ర మంత్రి చెప్పారని, అన్ని అంశాలకు ఆయన సానుకూలత తెలిపినట్లు మంత్రి డా. స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కి అన్ని విధాల సహకరిస్తున్న ప్రధాని మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.



# పిడుగు పాటుకు ఒకరి మృతి

**నెల్లూరు (బిట్రగుంట), అక్టోబర్ 6 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలోని పాత బిట్రగుంటకు చెందిన నాశన రామచంద్రయ్య(40) ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందాడు. పశువుల మేతకు పశువులను తోలుకొని వెళ్లగా ఒక్కసారిగా పిడుగులు పడటంతో షాక్‌కు గురై మృతి చెందాడు. రామచంద్రయ్యకు ఇద్దరు కుమార్తెలు. విషయం తెలుసుకున్న అధికారులు సోమవారం మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కావలి ఆస్పత్రికి తరలించారు.





# కుండల తయారీపై ఆధునిక సాంకేతిక శిక్షణ

**విజయవాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ చేతివృత్తి పనులు చేసుకునే వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని తమ కుటుంబ ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పి.ఈశ్వర్ తెలిపారు. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద ఎలక్ట్రిక్ కుండల తయారీ చక్రాలు ఉపయోగించడం పై 10 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం గణపవరంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ... శిక్షణా తరగతులు వినియోగించుకుని ఆధునిక పద్ధతులు ద్వారా ఉత్పత్తి ఏ విధంగా పెంచుకోవాలి ఆధునిక యంత్రాలను ఏ విధంగా ఉపయోగించాలి తెలుసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మెలకువలు తెలుసుకొని తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడం అదేవిధంగా తమ ఉత్పత్తుల ద్వారా గణపవరం ఖ్యాతిని పెంచాలని తెలియపరిచారు. అసిస్టెంట్ డైరెక్టర్, ఆర్.ఎల్.ఎన్.మూర్తి తదితరులు ప్రసంగించారు. అదేవిధంగా శిక్షణ పొందిన వారందరికీ మెరుగైన టూల్స్ ఎక్విప్మెంట్ కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం పంచాయతీ సెక్రటరీ పి. శివరామకృష్ణ రావు, మాస్టర్ ట్రైనర్ కె ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎపి, కర్ణాటక సహకరించుకుంటే అద్భుత ప్రగతి

- జస్టిస్ వి.గోపాల గౌడ అమృత మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**విజయవాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు పరస్పరం సహకారంతో అభివృద్ధి సాధించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఇరు రాష్ట్రాల మధ్య ఎన్నో ఏళ్లుగా బలమైన సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. లక్షలాది తెలుగు కుటుంబాలు కన్నడ నేలపై ప్రశాంతంగా జీవిస్తూ... ఇక్కడి సామాజిక, సాంస్కృతిక విలువలను బలపరుస్తున్నారు అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం అనంతపురం, కర్నూలు, సత్యసాయి జిల్లాల్లో 57 పాఠశాలల్లో కన్నడ మాధ్యమంలోనే విద్యను అందిస్తూ కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు, భాషను కాపాడుతున్నామని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు మనల్ని బలంగా కలిపే వారధిలా ఉండాలి తప్పితే విడదీయకూడదు. ఇరుగు, పొరుగు రాష్ట్రాలుగా సోదరభావంతో స్నేహపూర్వక వాతావరణంలో పరస్పర గౌరవ భావంతో సహకారం అందించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. జస్టిస్ వి.గోపాల గౌడ 75వ జన్మదిన అమృత మహోత్సవంలో పవన్‌కల్యాణ్ పాల్గొని, ప్రసంగించారు. రాజ్యాంగ పరిరక్షణకు పదవి బాధ్యతల్లో ఉంటూ ఎంత సేవ చేశారో... పదవీ విరమణ తరవాత కూడా రాజ్యాంగ రక్షణకు నిరంతర పోరాటం చేస్తున్న గొప్ప న్యాయ కోవిదులు జస్టిస్ వి.గోపాల గౌడ అని పవన్ కల్యాణ్ కొనియాడారు. జనసేన పార్టీ సిద్ధాంతాల విషయంలో గానీ, పార్టీ పోరాటాల్లో గానీ ఆయన అండగా నిలిచిన తీరు నాకు ఎప్పటికీ గుర్తే అని చెప్పారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎదిగిన తీరు ఎంతో స్ఫూర్తిదాయక మన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారాలకు ఇప్పటికీ ఆయన నవ యువకుడిలా ముందుండి పోరాడుతున్నారని పేర్కొన్నారు. న్యాయవిద్య అభ్యసించి బెంగళూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ఎన్నో అద్భుతమైన తీర్పులు నిక్కచ్చిగా, నిజాయతీగా అందించిన వ్యక్తిగా జస్టిస్ వి.గోపాల గౌడ నిలిచిపోతారని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న నీటి సమస్య గురించి చాలా మంది తన దృష్టి తెచ్చారు. పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వి.సోమన్న తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ గోపాల గౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ

హుండీ లెక్కింపుల్లో రు.3.57 కోట్లు



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ జరుగుతుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఉదయం 5.55లకు శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ప్రారంభమై విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగుస్థంబాల సెంటర్, సితార, పాలఫ్యాక్టరీ, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణవీధిల గుండా తిరిగి ఆలయానికి చేరుకుంటుందన్నారు. భక్తులు విరివిగా పాల్గొనాలన్నారు. దుర్గమ్మవారికి భక్తులు దసరా ఉత్సవాల్లో హుండీల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.3,57,92,078ల నగదు, 122 గ్రాముల బంగారం, 9కేజీల 700 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ 52 యుఎస్ డాలర్స్, 55 సింగపూర్ డాలర్స్, 30 యుఎఇ దినార్లు, 5 కెనడా డాలర్లు, 3 సౌదీ రియాల్స్, 7.5 కువైట్ దినార్లు లెక్కింపులో లభించాయన్నారు. మొత్తం 50 హుండీలు, 237 బ్యాగులు లెక్కించారన్నారు. మంగళవారం లెక్కింపు కొనసాగుతుందన్నారు. దుర్గమ్మవారిని సోమవారం ఇన్‌కంటాక్స్ ప్రిన్సిపల్ కమీషనర్ సునీతా బిల్లా దర్శించుకున్నారు.



ఇన్‌కంటాక్స్ కమీషనర్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

7-10 pg 9.qxd:7-10 pg 9.qxd 1/1/02 6:16 AM Page 1



# చేదోడు వాదోడుగా... !



వ్యవసాయంలో పురుషులతో సమానంగా పనిచేస్తారు మహిళలు. కానీ వారి పనికి ప్రాధాన్యం తక్కువ. కొన్నేళ్లుగా ఆ పద్ధతిని మారుస్తూ స్త్రీలూ ఈ రంగంలో తమదైన ప్రతిభను కనబరుస్తున్నారు. అలాంటి వారిలో ఒకరు రేఖా కుజూర్. మహిళల్ని ఆర్థికంగా శక్తిమంతం చేయాలనే ప్రభుత్వ ఆశయానికి ముందే... ఛత్తీస్‌గఢ్, కోర్బా జిల్లాలోని బొట్లీ గ్రామంలో ఈ పురోగతి మొదలైంది. దానికి కారణం రేఖనే.

ఈమెకు ముగ్గురు పిల్లలు. పెద్ద అమ్మాయిని రాయ్‌గఢ్‌లోని ఓ కళాశాలలో చేర్చి... అక్కడికి సమీపంలోని వనాన్‌చల్ గ్రామానికి మకాం మార్చారు. ఊరుకాని ఊరిలో కుటుంబాన్ని పోషించాడానికి భర్త పడుతున్న కష్టాన్ని చూసి... తనకు చేదోడుగా ఉండాలనుకున్నారు. అందుకు వ్యవసాయాన్ని సాధనంగా ఎంపిక చేసుకున్నారు. ఐదుఎకరాల భూమిలో సాగు మొదలు పెట్టారీమె. జీతం సరిపోక అప్పు కోసం చేయాల్సిన పరిస్థితి తెలిసిన వారు కూడా డబ్బులడుగుతాం మొహం చాటేసేవారు. ఈ అరకొర జీతాలతో ఇల్లు గడవడం కష్టమని అర్థమైంది. అందుకని పనిచేయాలనుకున్నా. అప్పుడే నాబార్డ్ తోటల పెంపకం ప్రారంభించింది. 2014లో మామిడి మొక్కల్ని నాటాను. పొదుపు గ్రూపులో రూ.లక్ష రుణం తీసుకుని అంతర పంటలుగా బత్తాయి, నిమ్మ, సీతాఫలం, జీడి మొక్కల్ని వేశాను. ఇలా ఎనిమిది నుంచి తొమ్మిది పంటలు ఏకకాలంలో పండిస్తున్న మహిళగా నాకు గుర్తింపు వచ్చింది. ఆ స్ఫూర్తితోనే సాగు తరగతులకు హాజరై... కూరగాయలు పండించడాన్నీ తెలుసుకున్నా. ఆ నైపుణ్యంతో ఆకుకూరలు, టొమాటో, అల్లం, పచ్చిమిర్చి, వంకాయ వంటి వాటిని సాగు చేయడం మొదలుపెట్టారు. నా భర్త సహాయంతో పశుపోషణ కూడా ప్రారంభించా, మేకల పెంపకంతో మొదలై... ఇప్పుడు కోళ్లు, గొర్రెలూ, బాతులూ, పందులూ వరుసగా పెంచుతున్నా. ఇంటి వెనకున్న చిన్న చెరువులో చేపల్ని కూడా పెంచుతున్నా. కొద్ది కాలంలోనే అన్నీ మంచి ఫలితాలను ఇచ్చాయి. ఇప్పుడు నా కుటుంబానికి సరిపడా ఆహారాన్ని నేనే పండించగలుగుతున్నా. మిగిలింది అమ్మి, ఆదాయం పొందుతున్నా. వీటన్నింటి కోసం రేయింబవళ్లు శ్రమించా. నా భర్త, పిల్లలు వీలున్నప్పుడు సహాయం చేసేవాళ్లు అనే రేఖకు అక్కడి ప్రభుత్వం ఉత్తమ మహిళా రైతు పురస్కారంతో సత్కరించింది. అంతేకాదు, కొత్తగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రయత్నించాలనుకునే మహిళలకు ఈమె విజయాన్నే పాఠంగా చెపుతున్నారు నాబార్డ్ అధికారులు. ఆమె గ్రామంలోనే కాకుండా, చుట్టు పక్కల గ్రామాలూ, జిల్లాల మహిళలకూ వ్యవసాయంలో మెలకువలను నేర్పుతున్నారు. □

# ఖైదీల్లో మానసిక మార్పు కోసం !



**పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం లేదంటారు. నేరం చేసి జైలు జీవితం గడుపుతున్న చాలామంది ఖైదీలు ఇలాంటి పశ్చాత్తాప భావనకే లోనవుతారు. తాము చేసిన తప్పును సరిదిద్దుకొని సమాజంలో తలెత్తుకొని జీవించాలనే ఇలాంటి ఖైదీలకు పునరావాసం కల్పించేందుకు తన వంతుగా కృషి చేస్తున్నారు 83 ఏళ్ల అరుణా సరీన్.** ఏళ్లకేళ్లుగా జైల్లో మగ్గుతోన్న ఖైదీల్లో సత్ప్రవర్తన నింపేందుకు గత పాతికేళ్లుగా వారికి యోగా పాఠాలు చెబుతున్నారామె. ఈ విధంగానే రోజూ ఉదయం మూడు గంటల పాటు తానూ జైల్లోనే గడుపుతున్నారు. ఇలా ఇప్పటివరకు దాదాపు 50 వేల మంది ఖైదీల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిన ఈ యోగా టీచర్ స్ఫూర్తిదాయక ప్రయాణం మీకోసం..!

**ఖైదీల పునరావాసంలో భాగంగా..** శిక్ష కాలంలో వారికి వివిధ వృత్తి నైపుణ్యాలు నేర్పించడం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, జీవనోపాధి అవకాశాలను చూపించడం.. శిక్షణ పొందుతున్నారు. ఈ కోరనే వాళ్లలో సత్ప్రవర్తనను పెంపొందిస్తూ.. సమాజంలో తలెత్తుకునేలా చేయడం దీని ముఖ్యోద్దేశం. ఇలా నాలుగ్గోడల మధ్య మగ్గుతున్న ఖైదీలకు యోగా పాఠాలు చెప్పడం కూడా ఇందులో ఓ భాగమే! గత పాతికేళ్లుగా ఈ పనిలోనే నిమగ్నమయ్యారు అరుణ.



**......అలా తొలిసారి జైలుకెళ్లా!** అయితే ఈ మధ్యలోనే తన భర్త మరణించడంతో మానసిక వేదనకు గురైన అరుణ.. ఈ ధ్యాన ప్రక్రియతోనే ఈ బాధ నుంచి బయటపడ్డానంటోంది.

యోగా, ధ్యానం.. వంటి వ్యాయామాలు మన మానసిక ఆరోగ్యాన్ని ఎలా పెంచుతాయో నా భర్త చనిపోయినప్పుడు అనుభవపూర్వకంగా తెలుసుకున్నా. ఈ బాధ నుంచి బయటపడి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సెంటర్‌లో యోగా టీచర్‌గా పనిచేస్తున్న శాఖ.. ఈ సంస్థ ఢిల్లీకి చెందిన ఓ టీచర్ జబల్ వచ్చింది. ఈ సమయంలోనే స్థానికంగా ఉన్న జైల్లో యోగా తరగతులు నిర్వహించారు. నన్ను తనతో చేరమని ప్రోత్సహించారు. అలా జైల్లోకి అడుగుపెట్టడం, ఖైదీల్ని కలుసుకోవడం అదే తొలిసారి. ఆ వాతావరణం నన్ను భయపెట్టలేదు సరికదా.. అక్కడికెళ్లాక ఒక రకమైన ఆత్మీయ భావన నాకు కలిగింది. ఆపై యోగా తిరిగే సెషన్ పూర్తి చేసుకొనివచ్చేశాం. ఇలా ఖైదీల్లో స్ఫూర్తి నింపే ఈ ప్రయత్నం సాకెంతో నచ్చింది. అంటోన్న అరుణ.. ఖైదీలకు యోగా పాఠాలు చెప్పడానికి ఈ సందర్భమే ప్రేరణ అని అంటున్నారు.

**రోజూ మూడు గంటలు..** ప్రస్తుతం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నిర్వహిస్తున్న 'ప్రిజన్ ప్రోగ్రామ్'లో భాగమైన అరుణ.. ఈ నేపథ్యంలోనే మధ్యప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న జైళ్లలోని ఖైదీలకు యోగా పాఠాలు నేర్పుతున్నారు. తొలుత జబల్‌పూర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ సెంట్రల్ జైలులోని ఖైదీలకు యోగా పాఠాలు బోధించాను. ఇప్పుడు ఈ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 జైళ్లలోని ఖైదీలకు యోగాతో పునరావాసం కల్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాధారణంగా ఉదయాన్నే చాలామంది గుడికి వెళ్తారు.. కానీ నేను జైలుకు వెళ్తాను. ఆదివారాలు, ప్రభుత్వ సెలవులు మినహాయిస్తే.. రోజూ దాదాపు మూడు గంటల పాటు ఖైదీలతోనే సమయం గడుపుతా. ఈ విధంగానే వాళ్లతో వివిధ రకాల యోగాసనాలు సాధన చేయిస్తా. అలాగే ధ్యానం, శ్వాస సంబంధిత వ్యాయామాలు.. వంటివీ 3 నేర్పిస్తా. అందరిలో ఒత్తిడి, యాంగ్జైటీ, ఆందోళనలను దూరం చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్నీ " పెంపొందిస్తాయి. అంటున్నారు అరుణ.

**వేలాది మంది రాతలు మార్చి..!** 'ఆర్ట్ ఆఫ్ లివిఖింగ్ చేపట్టిన 'ప్రిజన్ ప్రోగ్రామ్' దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల జైళ్లలో మగ్గుతున్న లక్షలాది మందిలో స్ఫూర్తి నింపుతోంది. వీళ్లలో సుమారు 50 వేల మందికి తన యోగా పాఠాలతో చేరువయ్యారు అరుణ. అయితే ఈ శిక్షణలో చాలామంది మంచి మార్పులు తీసుకొచ్చినట్లు అనుభవపూర్వకంగా చెబుతున్నారీ యోగా టీచర్. □

# ఇంటర్వ్యూలో ఇలా వద్దు..



కొంతమందికి ఇంటర్వ్యూ అంటేనే భయం, ఆందోళనలతో చెమటలు పడుతుంటాయి. మరి ఈ సమస్య నుంచి బయట పడేదెలా అంటారా.. ఈ చిట్కాలు మీ కోసమే.

- ✦ చాలామంది ఇంటర్వ్యూకి కొన్ని రోజుల ముందే అన్నీ చదువుకుని, ప్రాక్టీస్ అయి సిద్ధంగా ఉంటారు. తీరా భయంతో తెలిసిన ప్రశ్నలకీ సమాధానం తప్పుగా చెబుతుంటారు. తరవాత అయ్యో నాకు తెలుసు కదా అనుకుంటారు. దీనికి కారణం వారు మానసికంగా సన్నద్ధం కాలేకపోవడమే. ఇలాంటి సందర్భంలోనే మన బలహీనతలను బలంగా ఉపయోగించుకోగలగాలి. మీకు అంతగా ఇబ్బందిగా ఉంటే నేను అసౌకర్యంగా ఫీలవుతున్నాను అని వారికి చెప్పండి. వారే అర్థం చేసుకుంటారు. లేదా ఇంటర్వ్యూకి వెళ్లే ముందు ఒకసారి అద్దం ముందు సాధన చేయండి. కాస్త భయం పోతుంది.
- ✦ ఇంటర్వ్యూకి సమయపాలన చాలా ముఖ్యం. ఆలస్యంగా వెళితే మీకు టైమ్ మేనేజ్‌మెంట్ లేదు అనుకుంటారు. ఈ సమయపాలనను బట్టే ఈ ఉద్యోగానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో వారికి తెలుస్తుంది. అందుకే ఎప్పుడైనా ఇంటర్వ్యూకి 15 నిమిషాల ముందు చేరుకోవడం మంచిది. అంతేకాదు, కొన్ని కంపెనీలు దుస్తుల కోడ్ పెడుతుంటాయి. వాటిని తప్పకుండా అనుసరించాలి. ఎందుకంటే మన డ్రెసింగ్‌ని బట్టీ కొన్నిసార్లు ఉద్యోగానికి ఎంపిక చేసే అవకాశం ఉంటుంది.
- ✦ ఇంటర్వ్యూలో ప్రవర్తన కూడా చాలా ముఖ్యం. కొంతమంది కంగారులో ఫోన్ ఆన్‌లో పెట్టి ఇంటర్వ్యూ గదిలోకి వెళ్తుంటారు. అదేమో అప్పుడే మోగుతుంది. నిర్లక్ష్యంగా పరిగణిస్తారు జాగ్రత్త! ఆదేకాదు అవతలివారు మాట్లాడుతున్నప్పుడు మీరు దిక్కులు చూసినా, అతిగా నవ్వినా క్రమశిక్షణ లేదు అనుకుని రిజెక్ట్ చేస్తారు. కాబట్టి లోనికి వెళ్లేముందే అన్నీ సరిచూసుకోండి. ఇంటర్వ్యూ చేసేవాళ్లపట్ల మర్యాదగా ప్రవర్తించాలి. □

# కండ బలానికి..



బరువు పెరగకూడదు. కండ మాత్రం పెరగాలి అనుకుంటున్నారా? అయితే మీరు ఈ మజిల్ ఫుడ్ గురించి తెలుసుకుందాం..



**అవిసెలు:** శరీరం కొవ్వుతో నిండిపోయి ఓ ఆకృతింటూ లేకుండా బరువు పెరిగే వారు తగ్గే క్రమంలో అవిసె గింజలకి ప్రాధాన్యం ఇవ్వాలి. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులని పంచే ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. ఈ గింజలతో చేసే స్మూతీలు, లడ్డూలు మేలు చేస్తాయి.



**పెరుగు :** పెరుగే కదా అని తక్కువ అంచనా వేయొద్దు. జీర్ణశక్తి పెరగాలన్నా, బరువు తగ్గాలన్నా, ప్రొటీన్ అందాలన్నా పెరుగు తినడమే మేలైన మార్గం.

**బీన్స్:** శాకాహారులకు బి విటమిన్ మొదలుకుని ప్రొటీన్లు, పీచుని అందించి చక్కని కండ బలాన్ని అందించే ఆహారం బీన్స్ గింజలు.

**చికెన్ :** మసాలాలు వేసి వేపుళ్ల రూపంలో ఉన్న చికెన్‌ని కాకుండా.. మసాలా తగ్గించి సలాడ్ పద్ధతిలో తింటే మంచిది. కండబలం పెరుగుతుంది.



**గుడ్లు:** ఆరు నగ్రాముల ప్రొటీన్‌తో పాటు వ్యాధి నిరోధక శక్తి పెంచే జింక్, క్యాల్షియం, లూటిన్, జియాంతిన్ వంటివన్నీ పుష్కలంగా అందిస్తుంది గుడ్డు. □

# ఫోన్ ఎంతసేపు ఇచ్చారు ?



'అమ్మా బోర్ కొడుతోంది'.. ఈ మాట వినగానే చాలామంది 'కాసేపు టివి చూసుకో' అనేస్తారు. స్క్రీన్ చూపించడం ఇష్టం లేని తల్లులైతే ఆటలు ఆడుకోమనో, బొమ్మలు గేయమనో చెబుతారు. సరేనని వెళతారా..మళ్లీ కొద్ది సేపటికే 'బోర్' అంటూ విసిగిస్తారు. మనల్ని పని చేసుకోనివ్వడం లేదనో..బాగా అల్లరి చేస్తున్నారనో చివరికి ఫోన్ టీవిలకు సరేనంటే ఇక ఆ లోకంలో పడి తిండీ నిద్రనీ మర్చిపోతారు. ఇది కాస్త ఊహ తెలిసిన వారి పరిస్థితి.

**ఇక ఏ షాపింగ్‌కో..** రెస్టరంట్‌కో వెళితే.. అకనకడా ఫోన్, ట్యాబ్ ఒళ్లో పెట్టుకుని తలని దాంట్లో దూర్చేసే చిన్నరులే ఎక్కువగా కనిపిస్తారు. ప్రశాంతంగా భోజనం చేయనిస్తారు. కాసేపు విసిగించకుండా ఉంటారని అలా వాటిని చేతిలో పెడతాం. కానీ రంగుల తెరపై ఆడిపాడేఆ బొమ్మలు పిల్లల మెదళ్లపై ఎంత దుష్ప్రభావం చూపుతాయో తెలుసా? ఒకసారి ఫోన్ తీసుకుని చూడండి. కోపంతో చిందులేస్తారు. ఏడ్చి గోల చేసేస్తుంటారు. గోల ఆపుతారని తిరిగి ట్యాబ్ చేతిలో పెట్టగానే మ్యాజిక్ చేసినట్టుగా గోలంతా మాయం అంటే అది వారిని కంట్రోల్ చేస్తోందనేగా అర్థం?

**మనదే కాదు..** ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి మెడికల్ కమ్యూనిటీ వాళ్లు, పాలసీ మేకర్స్ కూడా దీన్నో సమస్యగా చూస్తున్నారు. స్వీడన్ ప్రభుత్వంమైతే పిల్లల స్క్రీన్ సమయం మీద నియమావళినీ రూపొందించిందట. దాని ప్రకారం రెండేళ్లలోపు వారికి ఫోన్ ఇవ్వడానికి లేదు. పెద్దపిల్లలైనా పరిమితికి మించి డిజిటల్ స్క్రీన్ చూపించడం నిషిద్ధమే! ఇవి పిల్లల ఆలోచనలను కట్టేయడమే కాదు..నిద్రకి దూరం చేస్తాయి. డిప్రెషన్‌కీ దారితీస్తాయి. అందుకే అది దూరమైతే కోపం, గోడవ చేయడం, ఏడవడం, ఎదుటివారిని కొట్టడం వగైరా! నిజానికి ఇది పిల్లల్లో ఇతరులపై దాడిచేసే గుణాన్నీ ప్రేరేపిస్తోందట. కాబట్టి బలవంతంగానైనా దూరంగా ఉంచండి అటోంది 'యేనిసెఫ్' ఏడ్చినా, బోర్ కొడుతోందన్నా వాళ్లనలా వదిలేయమంటోంది.

ఈ చర్య కోపాన్నీ చిరాకునీ భరించడం నేరునపతుందట. బోర్ కొట్టడమూ మంచిదేనట. వాళ్లలోంచి సృజనాత్మకతను బయటకు తీస్తుందట. ఇది చెప్పినంత సులువు కాదు. కానీ చేయక తప్పదు. చేస్తారా మరి? □

# నోరూరించే సొరకాయ రొట్టె



గుజరాతీల వంటకాలకు ఒక ప్రత్యేక రుచి పరిమళం ఉంటాయి. వాళ్ల ఆరోగ్య సూత్రాలు పాటించడం కొంచెం ఎక్కువే. అందుకే వీలైనప్పుడల్లా మట్టి పాత్రల్లో వండటానికి ప్రయత్నిస్తారు. అన్నిటినీ మించి కారం తక్కువగా వాడతారు. కూరలూ, చిరుతిళ్లూ.. ఏవీ స్పైసీగా ఉండకపోగా కొంచెం తియ్యగానే ఉంటాయి. గుజరాత్‌లో ఇష్టంగా తినే పదార్థాల్లో 8హాండవో' ఒకటి. ఇది సొరకాయతో చేసే రొట్టె. తమ తమ ఇష్టాన్ని బట్టి ఇతర దుంపలు, కూరగాయలు జతచేస్తారు. ఇంతకీ ఈ వంటకం ఎలా చేస్తారంటే..బియ్యం, కందిపప్పు, శనగపప్పు, మినపప్పు, పెసరపప్పులను నానబెట్టి గ్రైండ్ చేయాలి. అందులో కాస్త పెరుగు, కొన్ని నీళ్లు పోసి ఇడ్లీ పిండిలా తయారు చేయాఇ. సొరకాయ, క్యారెట్‌ల తరుగు, అల్లం, పచ్చిమిర్చి ముద్ద, పాలకూర, కొంత్తిమీర, ఉప్పు, కారం, పంచదార, బేకింగ్ సోడా, నిమ్మరసం..వీటన్నిటినీ పిండిలో కలిపి, అవెన్ బేక్ చేసి.. తాలింపు వేస్తే ఘుమఘుమలాడే 'హాండవో' తయారైపోతంఉది. వింటనే నోరూరుతోంది? అయితే మీరూ చేసి చూడండి. □

# సిందూర హనుమ



ఒకనాడు ఆంజనేయస్వామి.. ఆశీర్వాదం కోసం సీతమ్మతల్లి వద్దకు వచ్చాడు. సీతమ్మ పాదాలపై శిరస్సు ఉంచి నమస్కరించి తలపైకెత్తి చూడగా... ఎంతో ప్రకాశవంతమైన సీతమ్మ నుదిటిన కుంకుమను, పాపిడి మొదట్లో సింధూరం ఉండటాన్ని గమనించాడు. దాంతో హనుమ 'పాపిడిలో అలా సింధూరం ఎందుకు పెట్టుకున్నావు తల్లీ?' అని సీతాదేవిని అడిగాడు. అప్పుడు సీతమ్మ 'నా నాథుడు శ్రీరామచంద్రుని క్షేమం కోసం పెట్టుకున్నాను. ఇలా నుదిటిన సింధూరం ధరిస్తే నా ప్రభువుకి రక్షణ కవచంలా ఉంటుంది. ఆయనకు ఏ కష్టం రాకుండా కాపాడుతుంది' అని చెప్పింది. శ్రీరామునికి ప్రియమైన భక్తుడు హనుమ.. రాముని కోసం తన సర్వస్వం ధారపోసేవాడు. 'రామయ్య రక్ష కోసం సీతమ్మ తల్లి పాపిట సింధూరం ధరించింది, మరి నా దేహం అంతా రామమయమే కదా! నేనేమి చేయాలిఖి అనుకుని శరీరమంతా దట్టంగా సింధూరం పూసుకుని శ్రీరాముని వద్దకు వెళ్లి నమస్కరించాడు. హనుమంతుడి తీరు చూసి రామయ్య నవ్వుతూ 'ఇదంతా ఏమిటి హనుమా? అని అడిగాడు. దానికి తానెందుకు అలా చేసిందీ వివరించాడు హనుమంతుడు. ఆ జవాబుకి ముచ్చటపడిన శ్రీరాముడు.. 'హనుమా! నా రక్షణ కోసం నువ్వు దేహమంతా సింధూరం రాసుకున్నావు కాబట్టి.. నిన్ను సింధూరంతో పూజించిన వారికి నేను రక్షగా నిలిచి ఉంటాను' అని వరమిచ్చాడు.

ఆధ్యాత్మికం

# నూనె తక్కువా.. రుచి ఎక్కువ



కూరలూ, టిఫిన్ల తయారీలో **నూనె తక్కువగా వాడాలి.** రుచి మాత్రం అదిరిపోవాలి అనుకుంటున్నారా.. అలాంటప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా ఈ సీసాలను వాడుకోవచ్చు. వీటితో స్ప్రేచేస్తే నూనె బిందువులు పడీపడనట్లుగా.. అలా అలా పడతాయి. వంటకాలను నూనెలో ముంచి తీయాల్సిన అవసరమే ఉండదు. ఓ పక్క ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకుంటునే మరోపక్క ఎప్పటిలా రకరకాల రుచులనూ ఆస్వాదించొచ్చు. పైగా వీటిని వాడటం, శుభ్రం చేసుకోవడం కూడా తేలికే. చూడచక్కని ఈ సీసాలు వంటింట్లో ఎక్కువ స్థలాన్ని ఆక్రమించకుండా ఓ పక్కన ఒదిగిపోతాయి కూడా □

# చిన్న విషయాలూ మర్చిపోతున్నారా?



రోజూ మనం కలిసి మాట్లాడే స్నేహితురాలే అయినా ఉన్నట్టుండి ఒక్కోసారి తన పేరు వెంటనే గుర్తు రాదు. నచ్చిన సినిమాని ఎన్నో సార్లు చూస్తుంటాం. అయినా హిరోయిన్ పేరు అడిగితే టక్కుల చెప్పలేకపోతాం. కొన్ని సందర్భాల్లో అయితే ఇంటి తాళం చెవి ఎక్కడ పెట్టామో కూడా గుర్తు రాదు. చాలామందికి ఇలాంటి పరిస్థితి ఏదో ఒక సందర్భంలో ఎదురవుతుంది. ఇలా చిన్న చిన్న విషయాలను సైతం మరచిపోవడానికి వృత్తిపరమైన ఆందోళన, ఒత్తిడి వంటివి కారణమవుతాయంటున్నారు నిపుణులు. ఇలాంటి మతిమరుపును దూరం చేసుకోవాలంటే రోజుఆరీ జీవనశైలిలో కొన్ని అంశాల్ని అలవాటుగా మార్చుకోవాలంటున్నారు.

**పజిల్స్‌తో పదును..** రోజూ పత్రికలు చదవడం చాలామందికి ఉండే అలవాటు. అయితే చాల పత్రికల్లో సుడోకు, పిజిల్స్ పొడుపు కథలు, ఆజిక్‌తో ముడిపడి ఉండే ప్రశ్నలు.. వంటివి కూడా ప్రచురిస్తాం. కానీ ఇవన్నీ పిల్లల కోసమనో లేదంటే అంతగా ఆలోచించేఓపిక లేదనో వాటిని వదిలేస్తుంటారు చాలామంది. కానీ ఈ పజిల్స్ పూర్తి చేస్తున్నప్పుడు మన మెదడు చాలా చురుకుగా పనిచేస్తుంది. ఎక్కడ ఎ పదం నింపామో కూడా గుర్తుపెట్టుకుంటుంది. అందుకే రోజూ ఏదో ఒక సమయంలో వీటిని సాధన చేయడం ద్వారా మతిమరుపును దూరం చేసుకొని జ్ఞాపకశక్తిని పెంచుకో వచ్చంటున్నారు నిపుణులు.



**యోగా...** మతిమరపుకి మరో ప్రధాన కారణం తీవ్రమైన ఒత్తిడి. ఆఫీసులో పని భారం అధికంగా ఉన్నా లేదంటే ఏ పనైనా సరిగ్గా పూర్తికాకపోయినా.. ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ పనులు చేయాల్సి వచ్చినా.. మన మెదడుపై ఒత్తిడి పడుతుంది. ఈ క్రమంలో చాలా విషయాల్లో మనకు తెలియకండడానే మతిమరుపు వస్తుంటుంది. దీనికి యోగా చక్కటి పరిష్కారం అంటున్నారు. నిపుణులు. యోగా సాధన చేయడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. ఫలితంగా మనలో ఒత్తిడి తగ్గిపోతుంది. దీనితో పాటు ధ్యానం కూడా ఒత్తిడిని దూరం చేసి ఏకాగ్రతను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

**తగినంత నిద్ర.....** నిద్ర మెదడుకు పూర్తి విశ్రాంతినిస్తుంది. అందుకే సరిపడినంత సేపు నిద్రపోకపోతే మెదడు పనితీరు తగ్గిపోతుంది. ఫలితంగా సమయానికి ఏమీ గుర్తురావు. అలాగేమెదడు కూడా ఒత్తిడికి గురవుతుంటుంది. కాబట్టి రోజూ ఏడెనిమిది గంటలు కచ్చితంగా నిద్రపోవాలి. దీనివల్ల ఉదయం లేవగానే మనసుకు ఉల్లాసంగా, శరీరానికి ఉత్సాహంగా అనిపిస్తుంది. మద్ధకం దూరమై మెదడుకూ ప్రశాంతత చేకూరుతుంది. ఇవన్నీ మతిమరుపును దూరం చేసేవే! అంతేకాదు.. ఉదయాన్నే నిద్ర లేచే వారిలోనూ మెదడు చురుగ్గా పనిచేస్తుందని పలు అధ్యయనాల్లోనూ వెల్లడైంది.

**రివర్స్ చేద్దాం...** మీరు చేతికి వాచీ ఎలా పెట్టుకుంటారు? టైం చూడటానికి వీలుగా అంటారా? అయితే ఈసారి అలా కాకుండా వాచీని తిరగేసి పెట్టుకోండి. ఎందుకంటే ఇది మన జ్ఞాపకశక్తిన్ని పెంచుతుందట. తిరగేసి వాచీ పెట్టుకున్నప్పుడు మెదట్లో సమయం తెలుసుకోవడానికి కాస్త ఇబ్బంది పడతాం.కానీ అలవాటయ్యే కొద్దీ సమయం చూడడం సులభమవుతుంది. అంటే ఏదశలో వాచీ పెట్టుకున్నా సమయాన్ని గుర్తించగలిగే సామర్థం మెదడుకు అలవడుతుంది. తద్వారా మెదడు చురుకుదనం పెరుగుతుంది. రోజూ వ్యాయామం చేయడం, కాఫీ, టీలకు దూరంగా ఉండడం, నక్రియేటివిటీని పెంచుకోవడం వంటి అలవాట్ల వల్ల కూడా మెదడు చురుకై మతిమరుపు సమస్య దూరమవుతుందంటున్నారు నిపుణులు. □





07-10pg10.qxd:07-10pg10.qxd 1/1/02 6:19 AM Page 1



### డబ్ల్యూటిసి పాయింట్లలో..
# భారత్‌కు తప్పని నిరాశ
## వెస్టిండీస్‌పై గెలిచినా మెరుగుపడని ప్లేస్

**న్యూఢిల్లీ:** తొలి టెస్టులో వెస్టిండీస్ పై ఘన విజయం సాధించినా కూడా డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత స్థానం మెరుగుపడలేదు. భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తొలి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. వెస్టిండీస్ మూడు రోజులు కూడా మైదానంలో ఉండకుండా చేసింది. దీంతో, శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా భారత్ తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేసింది. అయితే, ఈ అద్భుతమైన విజయం ఉన్నప్పటికీ, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత జట్టు ఎటువంటి ఆధిక్యాన్ని పొందలేకపోయింది. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఇది టీమ్ ఇండియా ఆరవ మ్యాచ్. గతంలో, భారత జట్టు ఇంగ్లాండ్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడి, రెండింటిలో గెలిచి, అదే సంఖ్యలో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. ఇప్పుడు, వెస్టిండీస్‌ను ఓడించడం ద్వారా, టీమ్ ఇండియా 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో తన మూడవ విజయాన్ని సాధించింది. ఈ విక్టరీతో, భారత




జట్టు విజయ శాతం 46.67 నుంచి 55.56కి పెరిగింది. అయితే, పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. ఇక ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో వెస్టిండీస్ పేలవమైన ప్రదర్శన కనబరిచింది. ఇంకా ఒక్క విజయం కూడా నమోదు చేయలేదు. నాలుగు మ్యాచ్‌లు ఆడి అన్నింటిలోనూ ఓడిపోయింది. ప్రస్తుతం ఆ జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. ఇంతలో, ఇంగ్లాండ్ ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలు, రెండు ఓటములు, ఒక డ్రాతో స్టాండింగ్స్ లో నాల్గవ స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ కూడా రెండు మ్యాచ్‌లు ఆడి ఇంకా ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. అయినప్పటికీ ఒక డ్రా కారణంగా ఐదవ స్థానంలో ఉంది. నిజానికి, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా, శ్రీలంక భారత జట్టు కంటే ముందున్నాయి. రెండు జట్లు భారత జట్ట కంటే మెరుగైన విజయ శాతాన్ని కలిగి ఉన్నాయి. వెస్టిండీస్‌ను ఓడించిన తర్వాతకూడా, టీమ్ ఇండియా విజయశాతంలో ఆస్ట్రేలియా, శ్రీలంకను అధిగమించ లేకపోయింది. ఆస్ట్రేలియా ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడి మూడింటినీ గెలుచుకుంది. ఫలితంగా 100 విజయ శాతం వచ్చింది. మరోవైపు, శ్రీలంక రెండు మ్యాచ్‌లలో ఒక విజయం, ఒక డ్రాతో 66.67 విజయ శాతంతో రెండవ స్థానంలో ఉంది.


## అల్ ఐన్ మాస్టర్స్: భారత్‌కే సింగిల్స్, డబుల్స్ టైటిళ్లు

**న్యూఢిల్లీ:** అల్ ఐన్ మాస్టర్స్ 2025, మహిళల సింగిల్స్ మరియు పురుషుల డబుల్స్ టైటిళ్లను భారత్ షట్లర్లు కైవసం చేసుకున్నారు. పురుషుల డబుల్స్‌లో హరిహరన్ అంసకరుణన్ మరియు ఎంఆర్ అర్జున్ విజయం సాధించడంతో రైజింగ్ స్టార్






శ్రీయాన్షి తొలి మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. అబుదాబిలో సోమవారం జరిగిన బిడబ్ల్యూఎఫ్ టూర్ సూపర్ 100 ఈవెంట్ అయిన అల్ ఐన్ మాస్టర్స్‌లో భారత షట్లర్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ఖలీఫా బిన్ జాయెద్ స్టేడియంలో జరిగిన 49 నిమిషాల హోరాహోరీ పోరులో 18 ఏళ్ల శ్రీయాన్షి వలిశెట్టి 15-21, 22-20, 21-7 తేడాతో స్వదేశీయురాలు తస్నిమ్ మీర్‌ను ఓడించి అద్భుతమైన పునరాగమనం చేసింది. ఇది 20 ఏళ్ల మాజీ జూనియర్ ప్రపంచ నంబర్ 1 పై మూడు మ్యాచ్‌లలో శ్రీయాన్షి సాధించిన తొలి విజయంతో పాటు, తొలి బిఎఫ్‌డబ్ల్యూ సూపర్ 100 టైటిల్‌ను నమోదు చేసింది. ప్రస్తుతం ప్రపంచ 61వ ర్యాంక్‌లో ఉన్న శ్రీయాన్షి తొలి గేమ్‌లో 4-0 ఆధిక్యంతో మ్యాచ్‌ను బలంగా ప్రారంభించింది. తస్నిమ్ 21-15తో ఓపెనర్‌ను కైవసం చేసుకోవడానికి పోరాడింది. కానీ శ్రీయాన్షి రెండవ గేమ్‌ను 22-20తో తృటిలో గెలిచి పోటీని నిర్ణయాత్మక మ్యాచ్‌గా మార్చింది. చివరి గేమ్‌లో వలిశెట్టి శ్రీయాన్షి ఆధిపత్యం చెలాయించింది, 7-7తో టైను 21-7తో ఓడించింది. ఇక పురుషుల డబుల్స్‌లో, భారత జంట హరిహరన్ అంసకరుణన్-ఎంఆర్ అర్జున్ ఇండోనేషియాకు చెందిన ఐదవ సీడ్ రేమండ్ ఇంద్ర-నికోలస్ జోక్విన్‌లను 35 నిమిషాల్లో 21-17, 21-18 తేడాతో ఓడించారు. అలాగే పురుషుల సింగిల్స్‌లో, మాజీ ప్రపంచ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్ ప్రచారం సెమీఫైనల్లో ముగిసింది. మలేషియాకు చెందిన షోలే ఐదిల్ చేతిలో 4-21, 21-11, 19-21 తేడాతో ఓడిపోయాడు.



### అనిసిమోవాకు
# చైనా ఓపెన్ కిరీటం

**న్యూఢిల్లీ:** ఫామ్‌లో ఉన్న అనిసిమోవా చైనా ఓపెన్ కిరీటాన్ని గెలుచుకుంది. బీజింగ్‌లో జరిగిన చైనా ఓపెన్ ఫైనల్లో లిండా నోస్కోవాను ఓడించి, అమండా అనిసిమోవా తన కెరీర్‌లో రెండవ డబ్ల్యూటిఎ 1000 టైటిల్‌ను సాధించింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో జరిగిన ఒడిదుడుకుల నుండి కోలుకుంటూ అనిసిమోవా 6-0, 2-6, 6-2 తేడాతో నోస్కోవాను ఓడించింది. ఫిబ్రవరిలో ఖతార్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకోవడంతో పాటు, ఆ తర్వాత వింబుల్డన్ మరియు యుఎస్ ఓపెన్‌లలో ఫైనల్ ఫినిషింగ్‌లతో అనిసిమోవా ఈ సీజన్‌లో కూడా తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తోంది. కాగా క్వార్టర్ ఫైనల్స్‌లో జాస్మిన్ పావోలినిని ఓడించి, సెమీ ఫైనల్లో తన స్వదేశీయురాలు కోకో గౌఫ్‌ను 6-1, 6-2 తేడాతో ఓడించి టాప్ 10 క్రీడాకారిణులపై వరుసగా విజయాలుసాధించింది. ఫైనల్స్‌లో గౌఫ్‌తో జరిగిన మ్యాచ్‌లో అనిసిమోవా ఆపిన చోటు నుంచి పుంజుకుంది, కేవలం 23 పరుగులు మాత్రమే చేసి మొదటి సెట్‌ను కైవసం చేసుకుంది. అక్కడ ఆమె కేవలం 12 పాయింట్లు మాత్రమే కోల్పోయింది. ప్రత్యర్థి తడబడుతుండగా, ఆమె రెండవ సెట్ యొక్క 11 నిమిషాల ప్రారంభ గేమ్‌లో అనిసిమోవా బద్దలు కొట్టి రెండవ సెట్‌ను కైవసం చేసుకుంది. 20 ఏళ్ల చెక్ విజేతగా కనిపించినప్పుడు, అనిసిమోవా ఆరవ గేమ్‌లో బ్రేక్ చేసి 4-2 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆమె మరో బ్రేక్‌తో టైటిల్‌ను కైవసం చేసుకుంది, బ్యాక్‌హ్యాండ్‌తో దానిని మూసివేసింది.

### అబియా పారా బ్యాడ్మింటన్‌లో..
# ప్రమోద్‌కు ట్రిపుల్ స్వర్ణాలు




**న్యూఢిల్లీ:** ఏస్ ఇండియన్ పారా షట్లర్ ప్రమోద్ భగత్ 1వ అబియా పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్-2025లో తన అత్యుత్తమ ఫామ్‌ను ప్రదర్శించి మూడు బంగారు పతకాలను సాధించాడు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 టైటిల్‌ను భగత్ గెలుచుకున్నాడు. అబియాలో సోమవారం జరిగిన ఉత్కంఠ ఫైనల్ పోరులో మంటు కుమార్‌ను 21-7, 9-21, 21-9 తేడాతో ఓడించాడు. వ్యూహాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ భగత్ రెండవ గేమ్‌ను కోల్పోయిన తర్వాత బలంగా పుంజుకుని మూడు గేమ్‌లలో విజయం సాధించాడు. ఆ తర్వాత అతను సుకాంత్ కదమ్‌తో కలిసి పురుషుల డబుల్స్‌లో పెరూకు చెందిన గెర్సన్ జైర్ వర్గాస్ లోస్టానౌల్-దయానా రోజాస్ గోలాక్‌లను వరుస సెట్లలో 21-13, 21-17 తేడాతో ఓడించి మరో స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఇక భగత్ మూడవ స్వర్ణం మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యు5 విభాగంలో వచ్చింది. ఆరతి పాటిల్‌తో కలిసి మరో ఉత్తేజకరమైన ఫైనల్ విజయాన్ని సాధించాడు. ఇక భారత్‌కే చెందిన షట్లర్లు వివిధ విభాగాల్లో రాణించారు. పురుషుల సింగిల్స్ డబ్ల్యూహెచ్2లో నూరుల్ హుస్సేన్ ఖాన్ రజతం గెలుచుకోగా, మహిళల సింగిల్స్ ఎస్ఎల్3లో ఉమా సర్కార్ రజతం గెలుచుకుంది. మహిళల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యు5లో ఆరతి పాటిల్ మరియు ఉమా సర్కార్ ద్వయం కాంస్యం సాధించింది.

### ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్..
# నేపాల్‌పై భారత్ అద్భుతమైన విజయం

**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ జట్టు అద్భుత ప్రదర్శనతో ప్రారంభించింది. గౌహతిలో తొలి రోజు సోమవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఓపెనర్ మ్యాచ్‌లో ఆతిథ్య భారత్ నేపాల్‌పై ఆధిపత్యం చెలాయించగా, శ్రీలంక జట్టు యుఎఇపై విజయం సాధించింది. రెండవ సీడ్ అయిన భారత్ గ్రూప్ బీ ఓపెనర్‌లో 45-18, 45-17తో సులభంగా విజయం సాధించింది, అయితే శ్రీలంక జట్టు యుఎఇ చేసిన ప్రయత్నాలు




తిప్పికొట్టి 30-45, 45-34, 45-44తో గెలిచింది. 14 సార్లు ఛాంపియన్లుగా నిలిచిన చైనా, మాజీ ఛాంపియన్లు ఇండోనేషియా, దక్షిణ కొరియాలతో సహా అన్ని ఇతర అగ్ర దేశాలు తమ ప్రత్యర్థులను రెండు వరుస సెట్లలో ఓడించి తమ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాయి. మాజీ ప్రపంచ జూనియర్ నంబర్ 1 బాలుర డబుల్స్ జత భార్గవ్ రామ్ అరిగెల, విశ్వ తేజ్ గొబ్బూరు కబీర్ కెసి, సుప్రీమ్ పంటపై 9-3 తేడాతో విజయం సాధించి భారతదేశం తరపున బంతిని ముందుకు తీసుకెళ్లారు.
అలాగే బాలికల సింగిల్స్‌లో ఉన్నతి హుడా, ఆసియా అండర్19 ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత తన్వి శర్మ వారి వారి సింగిల్స్ మ్యాచ్‌లలో క్లినికల్‌గా రాణించగా, సూర్యాంశ్ రావత్, రౌనక్ చౌహాన్ పెద్ద సవాళ్లను సైతం ఎదుర్కొన్నారు. ఇక చైనా 45-14, 45-10 తేడాతో ఘనాను, కొరియా 45-22, 45-29 తేడాతో హంగేరిని, చైనీస్ తైపీ బ్రెజిల్‌ను 45-24, 45-19 తేడాతో, ఇండోనేషియా 45-27, 45-40 తేడాతో ఫిలిప్పీన్స్‌ను ఓడించాయి.

### ఐపిఒ ద్వారా లలితా జ్యుయెలరీ మార్ట్ రూ.1700 కోట్లు
# సేకరణకు సెబి అనుమతి

**విశాఖపట్నం, అక్టోబరు 6, ప్రభాతవార్త:** చెన్నైకి చెందిన లలితా జ్యువెలరీ మార్ట్, ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఒ) ద్వారా రూ.1700 కోట్లు సేకరించేందుకు మూలధన మార్కెట్ నియంత్రణ సంస్థ, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుంచి అనుమతి పొందింది. కంపెనీ ఈ యేడాది జూన్ 6న సెబీకి తమ ఐపిఒ పత్రాలను దాఖలు చేసింది. ప్రమోటర్ కిరణ్ కుమార్ ఐపిఒ ద్వారా రూ.1200 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల తాజా జారీ, మరో రూ.500 కోట్ల విలువైన షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉండనున్నాయి. దేశంలో కొత్త దుకాణాలను ఏర్పాటు చేసేందుకు మూలధన వ్యయానికి నిధులు సమకూర్చేందుకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం. రూ.1014.50 కోట్ల వరకు తాజా ఇష్యూ ద్వారా రానుంది. లలితా జ్యువెలరీ మార్ట్ 1985లో చెన్నైలోని టి.నగర్ ప్రాంతంలో తన మొదటి స్టోర్‌ను ప్రారంభించింది, ఇది పట్టు మరియు ఆభరణాల రిటైల్ అవుట్‌లెట్‌లకు కేంద్రంగా ఉంది. ప్రధానంగా బంగారు ఆభరణాలను విక్రయిస్తోంది. వెండి వస్తువులు, వజ్రాల ఆభరణాలుకూడా ఉన్నాయి. ఇది దక్షిణ భారత మార్కెట్‌కు సేవలు అందిస్తోంది,బిఐఎస్ హాల్‌మార్క్ చేసిన ఆభరణాలతో 56 స్టోర్‌ల ద్వారా పనిచేస్తుంది, వీటిలో 22 ఆంధ్రప్రదేశ్‌లో, 20 తమిళనాడులో, ఏడు కర్ణాటకలో, ఆరు తెలంగాణలో, ఒకటి పుదుచ్చేరిలో ఉన్నాయి, గత ఏడాది డిసెంబర్ 31నాటికి మొత్తం 6,09,408 చదరపు అడుగుల కార్యాచరణ ప్రాంతంలో విస్తరించి ఉన్నట్టు లలితా జ్యువెలరీ మార్ట్ పేర్కొంది. సిఎజిఆర్ పేర్కొన్న క్రిసిల్ నివేదిక ప్రకారం 2022 నుంచి 2024 ఆర్థిక సంవత్సరం, డిసెంబరు 31, 2024తో ముగిసిన తొమ్మిది నెలల్లో దేశంలోని కీలకమైన వ్యవస్థీకృత ఆభరణాల ఆటగాళ్లలో ఇది స్టోర్‌కు అత్యధిక నిర్వహణ ఆదాయాన్ని కలిగి ఉన్నట్టు సంస్థ పేర్కొంది.వినియోగదారులను ఆకర్షించే విధంగా పలు పథకాలను అమలుచేస్తోంది. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి, 420,261 మంది వినియోగదారులు నమోదు చేసుకున్నట్టు లలితా జ్యువెలరీ మార్ట్ వివరించింది. ఇది తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో తిరుముడివక్కం (కంపెనీ ద్వారా నిర్వహిస్తున్న), కాంచీపురంలోని మరైమ్మలై (దాని పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, అసిత మాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిర్వహిస్తోంది. రెండు తయారీ సౌకర్యాలను నిర్వహిస్తోంది. డిసెంబర్ నుంచి చెన్నైలోని తిరుముడివక్కంలో దాని తయారీ కేంద్రం కార్యకలాపాలను ప్రారంభించినట్టు వివరించింది. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి, ఇది 563 చేతివృత్తిదారులను నియమించుకుంది.(కంపెనీ ద్వారా 474 చేతివృత్తిదారులు, అసిత జ్యువెలరీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 89 చేతివృత్తిదారులను నియమించింది). కంపెనీ దేశంలోని అతిపెద్ద ఆభరణాల దుకాణాల్లో ఒకటి విజయవాడలో నిర్వహిస్తున్నట్టు లలితా జ్యువెలరీ మార్ట్ యాజ మాన్యం పేర్కొంది. ఇది మొత్తం 1,00,000 చదరపు అడుగుల కార్పెట్ విస్తీర్ణంలో విస్తరించి ఉంది.

### అదానిగ్రూప్ ఎసిసి కంపెనీకి
# ఐటిశాఖ భారీ జరిమానా



**ముంబయి, అక్టోబరు 6:** భారత్ కార్పొరేట్‌రంగంలో అగ్రామి బిలియనీర్ అయిన గౌతమ్ ఆదాని కంపెనీలు ఆదానిగ్రూప్ సిమెంట్ కంపెనీ ఎసిసికి ఆదాయపు పన్ను ఝలక్ ఇచ్చింది. రెండు వేరువేరు ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ.23.07 కోట్ల జరిమానా వేసింది. ఈ ఉత్తర్వుల కాపీలు కంపెనీకి ఈనెల 1వ తేదీనే అందాయి. అయితే వీటి ప్రభావం కంపెనీ కార్యకలాపాలపై ఉండబోదని, ఈ ఉత్తర్వులను సవాల్‌చేస్తున్నట్లు ఎసిసి వెల్లడించింది. ఆదానిగ్రూప్‌లో విలీనం కంటే ముందుకాలానికి సంబంధించినవని చెప్పింది. 2015-16, 2018-19 సంవత్సరాలకు సంబంధించి ఈ జరిమానాలు ఆదాయపు పన్నుశాఖ విధించింది. 2014-15లో కంపెనీ చేసిన 49.25 కోట్ల ఖర్చు క్లెయిమ్‌ను ఐటిశాఖ ఆమోదించలేదు. ఫలితంగా పన్ను 14.22 కోట్లు జరిమానాగా విధించింది. తప్పుడు ఆదాయ వివరాలు అందించిందని వర్గీకరించింది. రెండోజరిమానా పరంగా 2018-19 అసెస్‌మెంట్ సంవత్సరంలో ఆదాయపు పన్ను 12.79 కోట్ల ఖర్చు క్లెయిమ్‌చేసినా తిరస్కరించింది. ఆదాయం తక్కువ చూపించిందని రూ.8.85 కోట్లు జరిమానా వేసింది. ఈజరిమానా సంబంధిత చెల్లింపుపన్నులో 200శాతం రేటుతో విధించింది. ఈ రెండు ఉత్తర్వులను మేం అప్పీలుచేస్తామని వెల్లడించింది. నిర్ణీత గడువులోపు పన్నుకమిషనర్‌వద్ద అప్పీలు దాఖలుచేస్తామని, జరిమానా డిమాండ్లపై స్టే కోరతామని వెల్లడించింది. ఎసిసి సిమెంట్స్ ఆదాని గ్రూప్‌లో ఒకటిగా ఉంది. అంబూజా సిమెంట్స్ ఎసిసిలో 50శాతం కంటే ఎక్కువ వాటాతో ఉంది. స్విస్‌కంపెనీ హోల్సిమ్‌నుంచి అంబూజా సిమెంట్స్‌ను 6.4 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేసింది. ఎసిసి ఆదానిగ్రూప్‌లో విలీనానికి ముందే ఈ జరిమానాలు విధించిన అసెస్‌మెంట్‌సంవత్సరాలనం కంపెనీ స్పష్టంచేస్తున్నా ఆదానికి మాత్రం మళ్లీ అప్పీలుకు వెళ్లక తప్పని పరిస్థితి ఎదురయింది.

# చుక్కల్లోకి చేరిన పసిడి

### 10గ్రాములు ధర సగటున రూ.1.23 లక్షలు పైనే
### ఒక్కరోజులోనే రూ.1370 పెరుగుదల
### అదే బాటలో వెండికూడా...



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** అమెరికా షట్‌డౌన్, ప్రపంచ ఆర్థికమార్కెట్లలో అనిశ్చితులు, ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల కుదింపు వంటి అంశాలతో ఇన్వెస్టర్లు మొత్తం బంగారం మార్కెట్ వైపు దృష్టిమరల్చారు. దీనికితోడు ఈక్విటీ మార్కెట్లలో విదేశీ ఇన్వెస్టర్లు కూడా అనిశ్చితి నేపథ్యంలో ఇప్పటివరకూ 1.20 లక్షల కోట్లు విత్‌డ్రాచేసారని వినికిడి. ఒక్క నెలలోనే 60వేలకోట్లకుపైగా విత్‌డ్రాచేసారంటే గోల్డ్‌మార్కెట్ వైపు ఇన్వెస్టర్లు పరుగులు పెడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే కరెన్సీ మార్కెట్‌లో కూడా భారత్ రూపాయి భారీగా క్షీణతను ఎదుర్కొంటున్నది. దీనితో గత చరిత్రలో ఎన్నడూలేని విధంగా బంగారం ధరలు పెరిగాయి. దేశంలో సగటున పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరలు 1.23 లక్షలరూపాయలుగా పలుకుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లలోకూడా బులియన్‌ధరలు ఔన్స్ ఒక్కింటికి 3949.58 డాలర్లకుపైబడింది. హైదరాబాద్‌లో పదిగ్రాముల 24 క్యారెట్లు రూ.9700 పెరిగి 1,23,420 రూపాయలుగా నడిచింది. 22 క్యారట్ల ధరలు కూడా రూ.1250 పెరిగి రూ.1,10,700గా ఉంటే 18 క్యారెట్ల బంగారంధర కూడా రూ.1030 పెరిగి రూ.90,850గా నడిచింది. చెన్నైలో బంగారం ధరలు చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.1,20,660గా ఉంటే 22 క్యారెట్లుధరలు రూ.1,10,600గాఉంది. ఇక18క్యారెట్లు రూ.91,600గా నమోదయింది. అలాగే ముంబయిలో 10 గ్రాముల 24 క్యారెట్లగోల్డ్ ధరలు రూ.1,20,770గా ఉంది. 22 క్యారెట్లుధరలు 1,10,700గాను, 18 క్యారెట్ల పదిగ్రాముల ధరలు రూ.1030పెరిగి రూ.90,580గా నడిచింది. ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంధరలు రూ.1,30,300గా నడిస్తే 22 క్యారెట్లు ధరలు రూ.1,10,700 గా నడిచింది. 18 క్యారెట్లధరలు రూ.90,580గా నమోదయింది. బెంగళూరు మార్కెట్లు పదిగ్రాములు 1,20,820గాను, 22 క్యారెట్లు 1,10,750గాను, 18 క్యారెట్లు 90,630గాను కొనసాగింది. ఆభరణాల వ్యాపారిని ముంబయి తర్వాత అత్యంత బిజీ మార్కెట్ అయిన అహ్మదాబాద్‌లో 24 క్యారెట్లు రూ.1,20,820గాను, 22 క్యారెట్లు రూ.1,10,750గాను, 18 క్యారెట్లు ధరలు రూ.90,630గాను నమోదయింది. వెండిధకరలు కూడా కిలో ఒక్కింటికి 1.54 లక్షలుగా కొనసాగింది.
దేశరాజధానిలో అయితే 1.57,400గా నడిచింది. వెండి ఒక్కరోజులోనే 7400 పెరిగి పీక్‌స్థాయికి చేరింది. గత వారాంతంలో1.50 లక్షలున్న వెండి సోమవారానికి అకస్మాత్తుగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లోకూడా ఔన్స్ ఒక్కింటికి వెండి 48.75 డాలర్లు పెరిగింది.



### టిమ్‌కుక్ తదుపరి యాపిల్ సిఇఒ ఎవరు?

**సియాటెల్, అక్టోబరు 6:** యాపిల్ సిఇఒ టిమ్‌కుక్ వారసుడిపై టెక్కీ సర్కిళ్లలోజోరుగాచర్చలు సాగుతున్నాయి. వచ్చేనెలలో 65 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న టిమ్‌కుక్ వారసుడిగా ప్రస్తుతం యాపిల్ హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ బాధ్యతలు చూస్తున్న ఉపాధ్యక్షుడు జాన్‌టర్నస్ పేరు వినిపిస్తోంది. యాపిల్‌తో టర్నస్‌కు 24ఏళ్లు అనుబంధం ఉంది. ఆయన వయసు ప్రస్తుతం 50 ఏళ్లు. సిఇఒగా 2011లో టిమ్‌కుక్ ఛార్జితీసుకున్నపుడు కూడా ఆయనకు 50 యేళ్లే. యాపిల్ సంస్థలో కీలకనిర్ణయాలు తీసుకునే అతికొద్దిమంది వ్యక్తుల్లో టర్నస్ ఒకరు. లండన్‌లో ఐఫోన్ 17 ఈవెంట్‌లో ఐఫోన్ ఎయిర్‌ను ఆయనే మార్కెట్‌కు వదిలారు. యాపిల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లందరినీ చూస్తే ఆయనే పిన్నవయస్కుడు.మరో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌యాపిల్ సివోవో సబిహ్‌ఖాన్‌పేరుతో పాటు రిటైల్‌హెడ్ డీర్డ్రేఒబ్రెయిన్‌లపేర్లుకూడా ఉన్నాయి. కొంతకాలం అడ్‌హాక్ సిఇఒగా నియమించి ఆతర్వాతనే శాశ్వత ప్రతిపాదికన సిఇఒ నియామకంవైపుకూడా చూస్తున్నట్లు తెలుస్తోంది.

# మార్కెట్లకు కార్పొరేట్ ఫలితాల దన్ను!
### సెన్సెక్స్, నిఫ్టీలకు లాభాలజోరు..

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు వారం ప్రారంభంలో లాభాల్లో ముగిసాయి. కార్పొరేట్‌త్రైమాసిక పలితాలపైనే ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెట్టారు. నిఫ్టీ 25,070కిపైబడి ట్రేడింగ్ నిలిపివేసింది. ఐటి, హెల్త్‌కేర్, ప్రైవేటు బ్యాంకు స్టాక్స్ భారీగాపెరిగాయి. ఆర్బీఐ గత వారం తన పాలసీ విధానాలను ప్రకటిస్తూ జిడిపి అంచనాలను 6.8శాతంగా ప్రకటించింది. అలాగే ద్రవ్యోల్బణం అంచనాను కూడా 3.1 నుంచి 2.6శాతంగా ఉంటుందని ప్రకటించడంతో సూచీల్లో జోరుపెరిగింది. బిఎస్ఇ సెన్సెక్స్ 582.95 పాయింట్లు పెరిగి 81,790.12 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచీ 183.40 పాయింట్లుపెరిగి 25,077.65 వద్ద స్థిరపడింది. వరుసగా మూడు సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీలు 1.9శాతం పెరిగాయి. ఇన్ఫోసిస్ 1.98, బజాజ్ ఫైనాన్స్ 1.95, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.93శాతం చొప్పున సూచీల్లో పెరిగాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.68శాతం లాభపడితే స్మాల్‌క్యాప్‌సూచీ 0.20శాతం వెనుకబడింది. మార్కెట్లలో బిఎస్ఇ పరంగా 1827 కంపెనీలు లాభపడితే 2453 కంపెనీలు క్షీణించాయి. మొత్తం 173 కంపెనీలు స్థిరంగా కొనసాగినట్లు తేలింది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 88.82వద్ద ముగిసింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ పరంగా 1.57శాతం లాభపడింది. పదిగ్రాములు 1,19,957గా నడిచింది. యుఎస్ పదేళ్ల బాండ్ల రాబడులు 1.04శాతంపెరిగి 4.163 శాతంగా నిలిచాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు 1.11 డాలర్లు తగ్గి బ్యారెల్‌కు 65.64 డాలర్లుగాకొనసాగింది. యూరోపియన్ మార్కెట్లలో సూచీలు కొంతమేర లాభాల్లోనే కొనసాగాయి. ఫ్రాన్స్ ప్రధాని సెబాస్టియన్ ఆకస్మిక రాజీనామాపైనా దృష్టిపెట్టాయి.ఆసియా మార్కెట్లు సైతం భారీగాపెరిగాయి జపాన్ కొత్తప్రధానిగా సానై తకైయిచి ఎన్నికవడాన్ని మార్కెట్లు స్వాగతించాయి. ఇక చైనా, దక్షిణకొరియాలు మాత్రం సెలవుల కారణంగామూతపడ్డాయి. ఇక



నాస్‌డాక్ కాంపోజిట్ 0.28 శాతం క్షీణించి 22,780.51వద్ద నిలిచింది. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 238.56 పాయింట్లవద్ద క్షీణించి 46,758.28 వద్ద నిలిచింది. రస్సెల్ 2000 సూచీ కూడా 0.72శాతం పెరిగి 2476.18 వద్ద ముగిసింది. ఇక మార్కెట్లకు పేస్ డిజిటెక్ 217.50వద్దట్రేడ్ అయింది. ఇష్యూధర 2019 కాగా 0.68శాతం క్షీణించింది. సిజిహెచ్ఎస్‌రేట్లను కేంద్రం సవరించడంతో ఆసుపత్రి కంపెనీల షేర్లు భారీగాపెరిగాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.93శాతం, ఉజ్జీవన్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 1.20శాతం, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 1.20శాతం పెరిగితే బంధన్‌బ్యాంకు షేర్లు 0.42శాతం క్షీణించాయి. జుబిలియంట్ ఫుడ్‌వర్క్స్ 0.62శాతం క్షీణించింది. క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ 2.50శాతం ర్యాలీతీసింది. అలాగే పూనావాల్లా ఫిన్‌కార్ప్ కూడా 1.47శాతంపెరిగితే జెటిఎల్ ఇండస్ట్రీస్ 1.90శాతం దిగజారింది. ఫోర్స్ మోటార్స్ 2.75శాతం క్షీణించింది. ఇక ఐపిఒలపరంగా మొదటిరోజు వియ్‌వర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ తొలిరోజు 34,08,876 షేర్లకు బిడ్లు స్వీకరించింది. టాటాక్యాపిటల్‌కూడా 12,79,92,332 షేర్లకు బిడ్లు స్వీకరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.






### దేశపు తొలి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్


# 'శివాలిక్'కు విశాఖ పోర్టులో ఘన స్వాగతం

**స్వాగతం పలికిన కేంద్ర నౌకాశ్రయ, నౌకాయాన, జలరవాణా శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్**

( ప్రభాతవార్త -విశాఖపట్నం)

కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలరవాణా శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ దేశపు తొలి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్(వీఎల్జిసి) నౌక 'శివాలిక్'కు విశాఖ పోర్టులో సోమవారం ఘన స్వాగతం పలికారు. శివాలిక్ నౌక భారత జెండా కింద షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌సీఐ) సంస్థ సెప్టెంబర్ 10న నమోదు చేసింది. ఈ నౌక భారత సముద్ర, 10వ పేజీలో

# స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డును దక్కించుకున్న జీవీఎంసీ



విశాఖపట్నం అక్టోబర్ 6, ప్రభాతవార్త

2025 స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విజయవాడలో అందుకోవడం జరిగిందని సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 2025 స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో భాగంగా స్పెషల్ కేటగిరి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుగా స్వచ్ఛ మున్సిపాలిటీల కేటగిరీలో విశాఖ నగరపాలక సంస్థకు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డు దక్కిందని విజయవాడ నుండి వారు తెలిపారు. ఈ అవార్డు విశాఖ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విశాఖ నగర ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాలు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, ముఖ్యంగా పారిశుద్ధ్య 10వ పేజీలో

### ప్రజల సంపూర్ణ సహకారంతోనే..

# అద్భుత విశాఖ సాధన

**స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవంలో స్థానిక ఎంపీ శ్రీభరత్ -ఆపరేషన్ లంగ్స్ సరికొత్త మార్పునకు శ్రీకారమని ఉద్ఘాటన**




విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:

ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో కీర్తిప్రతిష్ఠలు గడించిన విశాఖ మహా నగరాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విశాఖ నగర అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా బాధ్యత పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. పరిశుభ్రత అనే విషయంలో ప్రజల్లో మార్పు రావాలని, విశాఖ విశిష్ఠతను పెంచేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ లంగ్స్' ఒక సానుకూల మార్పుకు నాంది అన్నారు. ఈ చర్యపై నిర్వహించిన సర్వేలో 80 శాతం మంది ప్రజలు మంచి నిర్ణయంగా అభిప్రాయపడ్డారని చెప్పారు. ఫుట్‌పాత్‌లు ప్రజలు 10వ పేజీలో

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను అడ్డగించిన పోలీసులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రతిపాదనలు తక్షణమే ఉపసంహరించుకోవాలని మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ధర్నాను సందర్శించేందుకు వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను నక్కపల్లిలో పోలీసులు అడ్డుకున్నారు. విశాఖపట్నం నుంచి నక్కపల్లి వస్తుండగా ఉపమాక జంక్షన్ వద్ద దీక్షా శిబిరం వద్దకు వెళ్ళ వద్దంటూ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు అడ్డుకున్న తీరుపై మండిపడ్డ రామకృష్ణ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, రాజయ్య పేటలో ఏర్పాటు చేయ తలపెట్టిన బల్క్ డ్రగ్ పార్కు వ్యతిరేకంగా మత్స్యకారులు, స్థానికులు చేస్తున్న ఆందోళన సోమవారం నాటికి 23వ రోజుకి చేరుకుంది. దీక్ష ప్రదేశానికి వెళ్లేందుకు 10వ పేజీలో



### ప్రజావసరాలకు అనుగుణంగా

# మాస్టర్ ప్లాన్ -2047

**వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**



10లో

# 14 నుంచి19 వరకు షాపింగ్ ఫెస్టివల్

**జీఎస్టీ 2.0పై విస్తృత అవగాహన కల్పించాలి -వ్యాపారస్తులు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**




10లో

### స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

# తమ బాధ్యతను మరింత పెంచింది

**రైతుబజార్ ఎస్టేట్ అధికారి వరహాలు**



10లో

### మందుగుండు తయారీ కేంద్రాలపై

# టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

**నలుగురు అరెస్ట్ .. బాణసంచా సామాగ్రి, ముడి సరుకు స్వాధీనం -నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే : విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**



10లో

# బాబోయ్ ..దొంగల బీభత్సం

**విశాఖలో భారీ దోపిడీ - వృద్ధురాల్ని తాళ్లతో కట్టేసి, ఆమె మనవడిపై దాడిచేసి చోరీ -12 తులాల బంగారం, రూ.3లక్షల నగదుతో పాటు బాధితుల కారులోనే దర్జాగా పరారీ -అంతర్ రాష్ట్ర చెడ్డి గ్యాంగ్ పనిగా అనుమానం -కంచరపాలెం క్రైమ్ పోలీసుల దర్యాప్తు**

10లో



### 9న మాజీ సీఎం వైఎస్ జగన్

# నర్సీపట్నం పర్యటనను విజయవంతం చేయండి



విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె రాజు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లు విమర్శించారు. సోమవారం ఇక్కడ వైఎస్సార్సీపీ కార్యాలయంలో జరిగిన పార్టీ 10వ పేజీలో

### కారుణ్య నియమకాలకూ..

# 'గ్రేటర్'లో అవినీతి జబ్బే..!

**పోస్టుకో ముడుపులు రేటు! -జూనియర్ అసిస్టెంటుకు రూ.1.50 లక్షలు -వర్క్ ఇన్‌స్పెక్టర్‌కు రూ.1లక్ష -సొమ్ములిస్తేనే ఫైలు కదలిక**




10లో

# ఆటో కార్మికుల కోసం అండగా కూటమి ప్రభుత్వం

**విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



10లో

## దేశపు తొలి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్

9వ పేజీ తరువాయి ..

ఇంధన రవాణా రంగంలో మరో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా సోనోవాల్, నౌక విజయవంతంగా తన తొలి ఎల్పీజీ సరుకు నిర్వహణ పూర్తి చేయడంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ(వీపీఎ) అందించిన సహకారాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, సోనోవాల్ “శివాలిక్ నౌక భారత జెండా కింద నడుస్తుండడం భారత సముద్ర యాన చరిత్రలో ఒక గర్వకారణం,” అని పేర్కొన్నారు. ఇది ఆత్మనిర్భర్ భారత్ మరియు మారిటైమ్ ఇండియా విజన్ 2030 లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, భారత నౌకాశ్రయ రంగం ప్రపంచవ్యాప్తంగా పోటీ సాధించే దిశగా సాగుతోందని తెలిపారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్, మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి “ప్రతి ఇంటికి గ్యాస్ సరఫరా” లక్ష్యాన్ని గుర్తుచేశారు. “ఈ తరహా ఆధునిక కార్యక్రమాల ద్వారా త్వరలో ప్రతి ఇంటికీ గ్యాస్ సరఫరా సాధ్యమవుతుంది” అని అన్నారు. విశాఖ పోర్ట్ అథారిటీ ఛైర్మన్ డా.ఎం.అంగముత్తు, ఐఏఎస్, మాట్లాడుతూ %ంఎ% తీసుకున్న ఈ పురోగమన చర్యను అభినందిస్తూ, పోర్ట్ అథారిటీ ఎల్లప్పుడూ అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి విశాఖపట్నాన్ని తూర్పు తీరంలోని ప్రముఖ ఎనర్జీ హబ్గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి “శివాలిక్” నౌక అధికారులతో, సిబ్బందితో సమావేశమై, వారి సేవలను ప్రశంసించారు. దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చేపడుతున్న ఆధునీకరణ చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, పోర్ట్ కార్యదర్శి టి. వేణుగోపాల్, నౌకాశ్రయ, నౌకాయాన, జలరవాణా మంత్రిత్వ శాఖ, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం పోర్ట్ అథారిటీకి చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## 14 నుండి 19 వరకు షాపింగ్ ఫెస్టివల్

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ పై ప్రజలకు విస్తృత అవగాహన కలుగజేయడంతో పాటు లబ్ధిని నేరుగా ప్రజలకు అందించేందుకు షాపింగ్ ఫెస్టివల్‌ను ఈ నెల 14 నుంచి 19వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. సోమవారం “సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్” పై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 2-వీలర్, 4-వీలర్, ఎలక్ట్రానిక్ గృహపకరణాలు, మొబైల్స్ మరియు ఫర్నిచర్ తదితర వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 19 వరకు జీఎస్టీ 2.0 పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందని, నగరంలోని వ్యాపారస్తులందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని. పాల్గొనే వారి సంఖ్యను బట్టి స్థలం నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ఏర్పాట్లు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జీఎస్టీ 2.0 వలన చేకూరే లబ్ధిని వివరిస్తూ స్టాల్స్ ముందు బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, ఫెస్టివల్‌కి వచ్చే కస్టమర్లకు ప్రత్యేక డిస్కౌంట్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించే నాలుగు రోజులు సాయంత్రం కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఫుడ్ స్టాల్స్‌ని కూడా పరిమితంగా ఏర్పాటు చేస్తామని మరియు ముగింపు రోజున క్రాకర్స్ షో ఉంటుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్, జీఎస్టీ నోడల్ అధికారి మయూర్ అశోక్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సూచనలు, సలహాలు ఆహ్వానిస్తున్నామని, వ్యాపారస్తులు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వాణిజ్య పనులు శాఖ అడిషనల్ కమిషనర్ ఎస్.శేఖర్, జిల్లా టూరిజం అధికారి మాధవి, రవాణా శాఖ అధికారులు హోటల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్, నగరంలోని 2-వీలర్, 4-వీలర్, ఎలక్ట్రానిక్ గృహపకరణాలు, మొబైల్స్ మరియు ఫర్నిచర్ తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాబోయ్ ..దొంగల బీభత్సం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖ నగరంలో దొంగలు బీభత్సం సృష్టించారు. వృద్ధురాలు కాళ్లు చేతులు ,కట్టేసి అడ్డొచ్చిన వారిపై దాడి చేసి బాధితుల కారు లోనే దర్జాగా బంగారం నగదుతో పరారయ్యారు. ఈ భారీ దోపిడీకి పాల్పడింది. అంతరాష్ట్ర చెడ్డి గ్యాంగ్ పనిగా పోలీసులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా విశాఖలో జరిగిన భారీ దోపిడీ నేపథ్యంలో ఏ మూల నుంచి ఎవరొచ్చి సొత్తు దోచుకుంటారేమనని ప్రజలు భయంగా భయంగా ఉంటున్నారు.. వివరాల్లోకెళ్తే కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్‌లో నివాసం ఉండే ఎల్లాయమ్మ (73) అనే వృద్ధురాలి ఇంట్లోకి సోమవారం తెల్లవారుజామున ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి చొరబడ్డారు. ఆమె, తన మనవడు కృష్ణ కార్తీక్ (18) కింద గదిలో నిద్రపోగా పై గదిలో మిగతా కుటుంబ సభ్యులు పడుకున్నారు. వృద్ధురాలి కాళ్లు,చేతులు తాళ్లతో కట్టేసి సుమారు 12 తులాల ఆరు బంగారు గాజులతో పాటు రెండు తులాల చైన్ లాక్కుపోయారు. అడ్డుకున్న ఆమె మనవడు కార్తీకన్ను తీవ్రంగా కొట్టి బంగారం ఉంగరం దోచేశారు. బీరువాలో ఉన్న రూ. 3లక్షల నగదుతో పాటు, బీరువాపై ఉన్న కారు తాళం తీసుకుని బయట పార్క్ చేసి ఉన్న బాధితుల కారులోనే దుండగులు పరారై పోయారు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా కంచరపాలెం నేర విభాగ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీంను రప్పించారు. పోలీస్ జాగిలాలతో దుండగుల ఆచూకీని కనిపెట్టే పనిలో ఉన్నారు. ఇది కచ్చితంగా అంతర్ రాష్ట్ర చెడ్డీ గ్యాంగ్ పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. విశాఖలోని భారీ దోపిడీ నేపథ్యంలో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల సంపూర్ణ సహకారంతోనే..

9వ పేజీ తరువాయి ..

నడవడానికి మాత్రమేనని, అవి వ్యాపార ఆక్రమణలకు వేదిక కాకూడదని స్పష్టం చేశారు. “ఇలాంటి సమస్య ఒక్క విశాఖలోనే కాదు, ఇతర రాష్ట్రాలు, దేశాల్లో కూడా ఉందని గుర్తు చేశారు. జూ పార్క్, కైలాసగిరి ప్రాంతాల్లో చేపట్టబోయే వినూత్న ప్రాజెక్టులపై అధ్యయనం కోసం సింగపూర్ పర్యటన చేసినట్లు ఎంపీ చెప్పారు. “సింగపూర్‌లోని సెంటోసా పార్కుల్లో పరిశ్రమలను పరిశీలించామని, అక్కడ 'గార్డెన్ ఇన్ ద సిటీ' అనే నినాదం ఇప్పుడు 'బియాండ్ ఫ్లెక్స్ సిటీ'గా రూపాంతరం చెందిందని వివరించారు. జంతువులతో పాటే మనుషులు జీవన విధానాన్ని ఇది ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. సింగపూర్‌లో మనుషులకే కాదు, జంతువులకూ ప్రత్యేక నడక దారులు, వంతెనలు ఉన్నాయని వివరించారు. ప్రతి వ్యక్తుల పట్ల అక్కడి ప్రజల్లో ఉన్న బాధ్యత మనకు కూడా అలవాటు కావాల్సి ఉందని అన్నారు. జీవీఎంసీ దుకాణాల తొలగింపు వెనుక మంచి ఉద్దేశం ఉందని, సింగపూర్ మాదిరిగా వెండింగ్ సముదాయాలు ఏర్పాటు చేయాలన్న ప్రణాళిక ఉందని ఎంపీ స్పష్టం చేశారు. వాటిలో ప్రజలు అన్ని రకాల వ్యాపారాలు ఒకేచోట కొనుగోలు చేయగలరని అభిప్రాయపడ్డారు. “క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణకు నడక, వ్యాయామం అవసరమని పేర్కొన్నారు. నగర డ్రైన్ నిర్మాణాలకు వందల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు తమ ప్రచార కార్యక్రమాల్లో ప్లాస్టిక్ జెండాలు, ఫ్లెక్సీలకు బదులుగా డిజిటల్ బోర్డులను వినియోగించుకోవాలని ఎంపీ భరత్ సూచించారు.

**నగర పరిశుభ్రత – ప్రజా భాగస్వామ్యంతో సాధన : దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

విశాఖపట్నం అద్భుత నగరం, నేవీతో సిటీ దీన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. నగర అభివృద్ధికి వినూత్న పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. "క్యాన్సర్ అంశంలో విశాఖ మొదటి స్థానంలో ఉండటం విచారకరం. క్యాన్సర్ మహమ్మారి నుంచి తప్పించుకోవాలంటే మంచి ఆహారపు అలవాట్లు అవసరం" అని సూచించారు. విశాఖ పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం సదుపాయాల మెరుగుదలతో పాటు రూ. 1.00 గంట వరకు హోటళ్లను కొనసాగించేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. "నగర ప్రగతికి వినూత్న నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది," అని పేర్కొన్నారు.

**ఇన్ని అవార్డులు రావటం విశాఖ గర్వకారణం : ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**

“విశాఖ మహా నగరానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ రోజు ఇన్ని అవార్డులు రావటం విశాఖ గర్వకారణం” అని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరముందని చెప్పారు. “పనికిరాని వస్తువులను కాలువల్లో వేయడం సరికాదు. ప్రజల్లో మరింత మార్పు రావాలి,” అని సూచించారు. “దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాల ప్రారంభించాం. వాటిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలి,” అని పిలుపునిచ్చారు.

**స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందుగా స్వచ్ఛాంధ్ర సాధించాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందుగా స్వచ్ఛాంధ్ర సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జిల్లాలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి మూడో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 79 పంచాయతీల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని, అందరి కృషిని గుర్తించి అవార్డులు అందజేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక యూనిట్ ఏర్పాటు చేసి విజన్ ప్రణాళికను రూపొందించామని వివరించారు. 15 శాతం వృద్ధి సాధించే దిశగా ఆధారాల కృషి చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని హితవు పలికారు. బిల్డాస్ గార్డెనింగ్‌ను ఒక ఉద్యమంలా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్దే తడి, పొడి చెత్త వేరు చేయడం ద్వారా మన ప్రవర్తనలో మార్పు రావాలని, స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రజలే ప్రధాన భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. 45 జిల్లా స్థాయి అవార్డులు, 7 రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించి విశాఖపట్నం జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. డ్రైన్ల ఇంకా సముద్రంలో కలుస్తున్నాయని, ఈ పరిస్థితి మారాలని అభిప్రాయపడ్డారు. 79 పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దుతాం అని కలెక్టర్ పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు ధన్యవాదాలు తెలుపుతూ, “స్వచ్ఛ అవార్డుల స్ఫూర్తితో మరింత లక్ష్యాలు సాధించాలి, జాతీయ స్థాయి అవార్డులు సాధించాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు నాగలక్ష్మి, రాము, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు మాట్లాడారు. సుందర నగరాన్ని తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అవార్డు గ్రహీతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, జీవీఎంసీ అధికారులు, అవార్డు గ్రహీతలు, వివిధ సమాఖ్య సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

విశాఖ పట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

తమకు స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డు రావడం తమ బాధ్యతను మరింత పెంచిందని నగరంలోని ఎంవిపి కాలని రైతుబజార్ ఎస్టేట్ అధికారి కె.వరహాలు పేర్కొన్నారు. సోమవారం విజయవాడలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఎంవిపి కాలని రైతుబజార్ కు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, ఇటువంటి అవార్డులు మెమెంటోలు తమకు తమ విధి నిర్వహణ పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా 69 మందికి అవార్డులు, మెమెంటోలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో తమ రైతు బజార్ కు దక్కిన అవార్డును మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ పి.సుధాకర్ తో కలసి తాను అందుకున్నా నన్నారు.

## మందుగుండు తయారీ కేంద్రాలపై ..

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



పేరుకు ఉపాధి.! కానీ తేడా వస్తే ప్రాణాలే సమాధి. ఏరుకోడానికి ఎముకలు మిగలవు. మనుషుల ఆనవాళ్లూ దొరకవు. అంతటి విషాదాన్ని మిగిల్చే బాణసంచా తయారీ కేంద్రాలు విశాఖలో పలు చోట్ల కుంపట్లలా మారుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించి పరిమితికి మించి వాడుతున్న మందుగుండు సామాగ్రి భయోత్పాతం సృష్టిస్తున్నాయి. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మందుగుండు తయారీ కేంద్రాలను ఏరిపారేయాలని సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఆదేశాలిచ్చారు. రంగంలోకి దిగిన సిటిఎఫ్ బృందాలు విశాఖలోని పలు చోట్ల అనాదికారి కంగా నడుస్తున్న మందుగుండు తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేసారు. టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు, అప్పలనాయుడుల నేతృత్వంలో ఎస్సై భరత్ తమ సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం 10 గంటల నుండి భీమిలి, ఆనందపురం, పద్మనాభం పోలీసుస్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించారు. ఈ మేరకు భీమిలి పీఎస్ పరిధిలో ఎగువపేట గ్రామంకి చెందిన బడిదబోయిన గంగాధర్.ఆనందపురం పీఎస్ పరిధిలోని బొడ్డపాలెం గ్రామానికి చెందిన చాలా లక్ష్మి. నెల్తేరు గ్రామానికి చెందిన దాసరి దేముడు, పద్మనాభం పీఎస్ పరిధి అచ్చుకున్నపాలెం గ్రామం కి చెందిన గేదెల రమణలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి బాణసంచా సామాగ్రి, ముడి సరుకుని స్వాధీనపర్చుకొన్నారు. అనంతరం వారిని సంభందిత పోలీస్ స్టేషన్‌లకు అప్పగించారు. బాణసంచా సామాగ్రి అమ్ముతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసారు.



### నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే..

బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే సమాచారం ఉంటే నేరుగా డయల్ -100/112 కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను అడ్డగించిన పోలీసులు

9వ పేజీ తరువాయి ..

ప్రయత్నించగా ఉపమాక చెరువు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 24 రోజులుగా మత్స్యకారులు, స్థానికులు చేస్తున్న దీక్ష వారి పరిస్థితులు, తెలుసుకునేందుకు వెళుతుంటే పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. ఆందోళన వద్దకు తీసుకెళ్లామని దారి మళ్లించారని విమర్శించారు. ఆందోళ కారులను కలవకూడదని, కలవాలంటే మూడు రోజులు ముందుగానే అనుమతి తీసుకోవాలని, 30 యాక్ట్ అమల్లో ఉందని పోలీసులు చెప్పడాన్ని ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదనే సందేహం ఏర్పడిందని రామకృష్ణ అన్నారు. ప్రతిపక్ష పార్టీగా వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చానన్నారు. ఆందోళన చేస్తున్నవారు సంయమనం పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరసన ప్రశాంతంగా నిర్వహించాలని రామకృష్ణ కోరారు. ఆయన వెంట మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, జిల్లా అధ్యక్షురాలు బూసి పరమేశ్వరి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, పాయకరావుపేట మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫణీంద్ర, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డును దక్కించుకున్న జీవీఎంసీ

9వ పేజీ తరువాయి ..

కార్మికుల అవిశ్రాంత విధుల నిర్వహణ వలనే ఈ రాష్ట్ర స్థాయి అవార్డు జీవీఎంసీకి దక్కిందని, ఈ అవార్డు విశాఖ నగర ప్రజలకు చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన దిశగా ప్రారంభమైన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రూపకల్పన దిశగా మరింత ముందుకు తీసుకువెళ్లి విశాఖ నగరాన్ని ఉత్తమ పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందిస్తామని వారు తెలిపారు.

## 9న మాజీ సీఎం వైఎస్ జగన్ ..

9వ పేజీ తరువాయి ..

విశాఖ జిల్లా సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి తలమానికం అయినటువంటి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికి ముందడుగు వేయడంతో పాటు, విద్యా రంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఆంధ్ర యూనివర్సిటీలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా విశాఖపట్నం మహానగరంలో చిన్న చిన్న షాపులు పెట్టుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి ఎంతోమంది పేదవారి పొట్టను కొట్టి వాళ్ల బ్రతుకు జీవన ఆధారం అయినటువంటి బడ్డీలను, షాపులను తొలగించి వారికి భవిష్యత్తు లేకుండా చేశారన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైద్యం, విద్య అందుబాటులో ఉండాలని సంకల్పించి నాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకొచ్చి నిర్మాణాలు చేస్తుంటే ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పీపీపీ ద్వారా ప్రైవేటుపరం చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల 9వ తేదీ ఉదయం 9 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని.. అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా నర్సీపట్నం చేరుకుంటారని పేర్కొన్నారు. అక్కడ మెడికల్ కాలేజీ నిర్మాణాలను పరిశీలిస్తారని వివరించారు. వై.యస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, సమన్వయకర్తలు మళ్ళ విజయ ప్రసాద్, వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ పాల్గొన్నారు.

## ప్రజావసరాలకు అనుగుణంగా..

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త


ప్రజావసరాలకనుగుణంగా మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని వీఎంఆర్డీఎ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం వీఎంఆర్డీఎ సమావేశ మందిరంలో మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్ తో కలిసి ఆయన మాస్టర్ ప్లాన్ -2041 పై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎంవి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, గత పాలకుల హయంలో మాస్టర్ ప్లాన్‌లో జరిగిన తప్పిదాలపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని, మాస్టర్ ప్లాన్ నూ రూపొందిస్తామన్నారు. సమీక్షలో భాగంగా పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్, కార్యదర్శి మురళీ కృష్ణ, ముఖ్య ప్రణాళిక అధికారి శిల్ప, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

## కారుణ్య నియమకాలకూ..

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

మానవత్వం అనేది జీవీఎంసీలో లేకుండా పోతోంది. జీవనాధారమైన వ్యక్తి అకస్మాత్తుగా చనిపోవడంతో.. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబీకులకు సాయం చేయాల్సిన వారే అవినీతి ముడుపులు కోసం కక్కుర్తి పడుతున్నట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. జీవీఎంసీలో కారుణ్య నియామకాల వ్యవహారంలో బేరసారాలు జోరందుకున్నాయి. పరిపాలన విభాగంలో పని చేస్తున్న ఓ ‘తేజ’స్సు కారుణ్య నియామకం ద్వారా ఇచ్చే పోస్టును బట్టి ముడుపులు ధర నిర్ణయించేసి, ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నవారితో బేరసారాలు ప్రారంభించిన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూనియర్ అసిస్టెంటుగా నియామకపత్రం ఇవ్వాలంటే రూ. 1.50 లక్షలు, వర్క్ ఇన్స్పెక్టర్ కావాలంటే రూ. 1లక్ష ఇవ్వాలని కోరుతుండటం గమనార్హం. పదవ తరగతి వరకు చదివితే, ఆఫీసు సబార్డినేట్ ఇస్తూ, విభాగాధిపతుల వద్ద ఉద్యోగం చేయించాలంటే రూ. 80 వేలవుంతుందంటూ పేర్కొంటున్నట్లు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న బాధితులు ఆరోపిస్తున్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థలో ఉద్యోగం చేస్తూ మరణించిన వారి వారసులకు కారుణ్యంలో ఇవ్వాల్సిన ఉద్యోగాలకు సంబంధించిన ప్రక్రియంతా పూర్తయి, మూడ్నెళ్లు కావస్తున్నా, వారికి ఉద్యోగాలివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఈ వ్యవహారమంతా పరిపాలన విభాగంలో ఓ ఉన్నతాధికారి స్థాయిలో జరుగుతుండటం విశేషం. మొత్తం 30 మంది నుంచి మొదట రూ. 30వేలు చొప్పున ఉన్నతాధికారి కోసం వసూలు చేయాలని నిర్ణయించారు. అయితే అంత కంటే ఎక్కువ మొత్తంలో తన విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగి వసూలు చేస్తున్నారని తెలుసుకున్న ఉన్నతాధికారి తన కోసం ఒక్కొక్కరి నుంచి రూ. 50వేలు వసూలు చేయాలని కోరినట్లు తెలిసింది. అయితే ఉద్యోగాన్ని బట్టి రూ. 80 వేలు నుంచి రూ. 1.50 లక్షలు వసూలు చేసుకున్న సదరు విభాగం ఉద్యోగి, వసూలు చేసిన నిధులు ఇవ్వకుండా, గతంలో ఇచ్చిన రూ. 30వేలు కాకుండా మరో రూ. 20వేలు వరకు అదనంగా చెల్లించాలని కోరినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై కమిషనర్ విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయి.

## పద్మనాభం గ్రామంలో ఘనంగా గౌరమ్మతల్లి సంబరాలు



పద్మనాభం, అక్టోబరు 6, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఎన్నింటి వారు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గౌరమ్మతల్లి సంబరాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. పూర్వ ఆనవాయితీ ప్రకారం గౌరమ్మతల్లి ప్రతిరూపంగా కొలుచే వరిదుబ్బును గ్రామంలో ఉన్న సంతదెప్పి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారిని సాముగరిడీలు, కోలాటంతో గ్రామంలో ఊరేగించారు. అనంతరం అమ్మవారి ఇంటిలో కొలువు దీర్చి పూజలు చేసారు. ఎన్నింటి కుటుంబ పెద్దలు నర్సింగరావు, నాయకులు తాలాడ పద్మనాభం, గాడు అప్పలరాజు, తాలాడ పైడిరాజు పాల్గొన్నారు.

## జివిఎంసి “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో 81 వినతులు

### జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి

విశాఖపట్నం అక్టోబర్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పీజీఆర్ ఎస్) కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 81 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మతో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న“ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 81 అర్జీలు/ ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 09, 3వ జోన్‌కు 14, 4వ జోన్‌కు 10, 5వ జోన్‌కు 13, 6వ జోనుకు 12, 7వ జోనుకు 01, 8వ జోన్‌కు 09, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 06, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 46, ఇంజినీరింగు విభాగమునకు 12, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 81 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఎ.ప్రభాకర రావు, డిసిఆర్ శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.శ్రీనివాసరావు సంపత్ కుమార్, గోవిందరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, డీసీపీలు-హరిదాసు, కె. వెంకటేశ్వరరావు రామ్మోహన్, మధుసూదనరావు, యుసిడి - పి ఒ పి.ప్రసన్నవాణి,డిపిఓ శాంతి కుమారి, ఏసీపీలు, ఆర్ఎఫ్ఒ సిహెచ్.కృపానంద్, సివిఒ డా.ఎల్.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ సీపీ పిజిఆర్ఎస్‌కు 80 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. అన్నీ ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాది దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు.

## ఆటో కార్మికుల కోసం అండగా కూటమి ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన 2358 మంది ఆటో డ్రైవర్స్ కు సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిధులను అందజేశారు. రిక్షా, మాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు మొత్తం రూ. 3 కోట్ల 53 లక్షల 70 వేల విలువైన మెగా చెక్కును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రారంభించిన “ఆటో డ్రైవర్ల సేవలో” పథకం కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రతీక. ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ జీవితంలో కొత్త వెలుగును నింపిందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో గోతులమయమైన రోడ్లపై ఆటో డ్రైవర్లు పడిన కష్టాలు అందరికీ తెలుసని అన్నారు. సూపర్ సిక్స్ పథకం అమలులో భాగంగా ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు లబ్ది పొందుతున్నారని, ఈ పథకం వలన ఆటో కార్మికులు నష్టపోకూడదనే సదుద్దేశంతో ఈ పథకం అమలు చేస్తుందని తెలిపారు. ఆటో కార్మికులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తమ వంతు సహాయ సహకారాలు తెలిపారు. అనంతరం ఆటో సోదరులకు ఆటో షర్టులను ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏపీడీ పద్మావతి, ఆర్టీవో దుర్గాప్రసాద్, జనసేన ఫ్లోర్ కార్పొరేటర్లు వసంతలక్ష్మి, కందుల నాగరాజు, శివప్రసాద్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్లు రూప, లక్ష్మి, కూటమి నేతలు కొల్లి సింహాచలం గాయత్రి, యజ్ఞశ్రీ, శ్రావణ్, తాతారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేజీహేచ్‌లో విద్యార్థినులను పరామర్శించిన హెూం మంత్రి అనిత



విశాఖపట్నం,అక్టోబర్ 6, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం ఏకలవ్య బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై కేజీహెచ్లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను హెూంమంత్రి అనిత పరామర్శించారు. బాధితులతో ఆమె మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో హెూం మంత్రి అనిత మాట్లాడారు. బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారని, వైద్య నిపుణులతో ఓ కమిటీ వేశామని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని, కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో మంత్రులమంతా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిశీలిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని అన్నారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ మోహన్ రెడ్డికి లేదని మంత్రి అనిత ధ్వజమెత్తారు.

## 29 మందికి కారుణ్య నియామకాలు

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

వివిధ శాఖల పరిధిలో పని చేసేందుకు కారుణ్య నియామకాల కింద 29 మందికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీ శంకర్ లతో కలిసి 16 మందికి జూనియర్ అసిస్టెంట్లు గాను, టైపిస్ట్‌లుగా 8 మందికి, 5 మందికి ఆఫీసు సబ్ ఆర్డినేట్లుగా నియమితులైన వారికి కలెక్టర్ సంబంధిత పత్రాలను అందజేశారు. బాధ్యతగా వ్యవహరించాలని, క్రమశిక్షణతో ఉండి విధుల పట్ల అంకితభావం ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ.సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్ధేశించిన గడువులోగా వినతులు పరిష్కరించాలి



### వీఎంఆర్డీఎ ఛైర్మన్ ఎంవి ప్రణవ్

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఎ ప్రజాదర్బార్‌కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం విఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులకు సంబంధిత అధికారులకు అందజేశారు. ప్రజా దర్బార్‌కి మొత్తం 9 వినతులు వచ్చాయి. జాయింట్ కమిషనర్ కె.రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

## ఆక్రమణల చెరలో ఆనందపురం మార్కెట్ యార్డ్

### షెడ్లు నిరుపయోగం... భవనాల శిథిలం...పట్టించుకోని పాలకులు



ఆనందపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రైతుల ప్రయోజనార్థం, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఆనందపురంలో ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డుని ఎవరూ పట్టించు కోకపోవడంతో ఆ ప్రాంతం కబ్జాకు గురవుతోంది. దీంతో యార్డు ముందు భాగం పూర్తిగా ఆక్రమణ పాలయింది. కంటైనర్లు, బడ్డీలు పెట్టి ప్రవేశ మార్గాన్ని మూసివేశారు. దీని వలన ఆదాయం రాలేదు సరి కదా స్థలం ఆక్రమణ పాలవు తోంది. లక్షలాది రూపాయలతో రెండు భవనాలు, 14 షెడ్లు నిర్మించి 15 ఏళ్ళు గడుస్తున్నా ప్రారంభించక పోవడంతో అవి నిరూపయోగంగా పడిఉండి శిథిలమ వుతున్నాయి. ఇదే అదునుగా కొంతమంది స్థలాలను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఆనందపురంలో రోజువారి మార్కెట్ రోడ్డుపైనే జరుగు తోంది. దీని వలన రోజు ట్రాఫిక్ సమస్య తలెత్తి ప్రమాదాలు జరుగుతుండడంతో మార్కెట్‌ను యార్డులోని షెడ్లులోకి తరలించాలని అధికారులు భావించారు. కానీ యార్డ్ పక్కనే ఉన్న రోజువారి మార్కెట్ వేములవలస పంచాయతీ పరిధిలో ఉండడం, యార్డ్ ఆనందపురం పంచాయతీ పరిధిలో ఉండడంతో మార్కెట్ తరలింపు సాధ్యపడలేదని స్థానికులు అంటున్నారు. అయితే ఇక్కడ లక్షల వెచ్చించి నిర్మానాలు ఎందుకుచేపట్టినట్టని పలువురు ప్రశ్నిస్తున్నారు. పంచాయితీల వివాదం తేలకపోవడంతో యార్డులోని భవనాలుప్రారంభం కాక పూర్తిగా నేలమట్టమయ్యే పరిస్థితి నెలకొంది. అలా కాకముందే ఇతర అవసరాలకైనా వాటిని వినియోగిం చాలని పలువురు కోరుతున్నారు. యార్డు నిర్మాణం అనంతరం ఇప్పటివరకు ఎనిమిది పాలకవర్గాలు మారినా యార్డుకు మాత్రం మోక్షం లభించలేదు. దీంతో ఎవరూ పట్టించుకోకపోవడంతో మార్కెట్ యార్డు అనాదిగా మిగిలింది. ఇదే అదునుగా కొంతమంది మార్కెట్ యార్డు ముందు భాగాన్ని పూర్తిగా ఆక్రమించి బడ్డీలు, షాపులు ఏర్పాటు చేయడంతో అసలు మార్కెట్ యార్డు అక్కడ ఉన్నట్టే ఎవరికీ తెలియడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు తర్లువాడ విద్యార్థులు



ఆనందపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని తర్లువాడ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 4న విశాఖలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు జరిగాయి. బాలికల విభాగంలో నవ్య, కీర్తన ఎంపికయ్యారు.

## నేటి నుంచి దామోదర దీపోత్సవం ప్రారంభం



ఆనందపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని గంభీరంలో ఐఐఎం రూట్లో ఉన్న హరే కృష్ణ వైకుంఠంలో శ్రీ శ్రీ రాధా మధన మోహన్ మందిరములో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి దామోదర దీపోత్సవం ప్రారంభమవుతుందని ప్రతినిధి అంబరీష దాస తెలిపారు. ఈ కార్యక్రమం నవంబర్ 11 వరకు ప్రతి రోజు సాయంత్రం 7 గంటల నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా హారతి, సంకీర్తన, ప్రవచనము, దామోదర హారతి ఉంటుందని చెప్పారు. దామోదర అష్టకమును లయ బద్ధముగా పాడుతూ భక్తులే స్వయంగా దామోదర కృష్ణునికి నెయ్యి దీపాలతో హారతి ఇవ్వనున్నారని వారికి నెయ్యి దీపాలను హరే కృష్ణ మూవ్‌మెంట్ సమాకుర్చుతుందని వివరించారు.

## భాజపా నేత దివంగత పంపాన అర్జునరావుకు ఘన నివాళి



గాజువాక,అక్టోబర్ 6,ప్రభాతవార్త

భాజపా సీనియర్ నాయకులు కీ.శే స్వర్గీయ పంపాన అర్జునరావు మొదటి సంవత్సరీకం కార్యక్రమం జరిగింది. గాజువాక ఆటోనగర్ తోకాడ రోడ్డు నంబరు 4లో వారి కుమారుడు పంపాన త్రినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు బాటా శ్రీను తదితరులు పంపాన అర్జునరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ కీ.శే పంపాన అర్జునరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. బిహెచ్.పివి ఉద్యోగిగా తన ప్రస్తానాన్ని ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి అటు పారిశ్రామిక రంగంలో, రాజకీయ రంగంలోనూ ఎంతో గొప్పగా రాణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేబ్రోలు అశోక్, జిల్లా కార్యవర్గం సభ్యులు పి.నాగేశ్వరరావు, సోషల్ మీడియా కోకన్వీనర్ మద్ది కృష్ణారెడ్డి, పలువురు విధ్యా, పారిశ్రామిక, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## 15న పద్మనాభం మండల టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం




పద్మనాభం, అక్టోబరు 6, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలలో ఈ నెల 15 న మండల టీడీపీ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ చెప్పారు. సోమవారం రహదారి బంగ్లాలలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యులతో పాటు ఇటీవల నామినేట్ పదవులకు నియమితలైన పాలకులకు సన్మాన కార్యక్రమం, బారీ బహిరంగ సభ కూడా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే పార్టీ కార్యాలయం నిర్మాణానికి సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ కె.లక్ష్మినాయుడు, నాయకులు దాము, గంగరాజు, రామరాజు, ఎం.రమణ, లీలావతి, సత్యన్నారాయణ, నందిని, ఎర్రిబాబు, నాగు, కరిమిరెడ్డి లక్ష్మి,మహేష్,బుచ్చిపంతులు పాల్గొన్నారు.

## జిఎస్‌టిపై అవగాహన ర్యాలీ




గాజువాక,అక్టోబర్ 06,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురంలో జిఎస్‌టిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతీ షాప్‌నకు వెళ్లి ఎన్‌డిఎ ప్రభుత్వం అమలు చేస్తున్న జిఎస్‌టి నూతన విధానాన్ని,అమలు పై అవగాహన కల్పించారు. కూటమి నేతల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ర్యాలీలో పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు పాల్గొని మాట్లాడుతూ డబల్ ఇంజిన్ ప్రభుత్వం వలన ప్రజలకు, వ్యాపారస్తులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. జిఎస్‌టిలో గతంలో ఉన్న స్లాబ్ విధానాన్ని మార్చి వ్యాపారస్తులకు అనువుగా మార్చడం వలన అనేక వస్తువుల ధరలు తగ్గి పేదమధ్యతరగతి వారికి అందుబాటులోకి వచ్చాయని ఇది ప్రజలకు ఎంతో ఉపయోగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలను త్వరితిగతిన పూర్తి చేయకపోతే స్థలాలను స్వాధీనం చేసుకుంటాం



పద్మనాభం, అక్టోబరు 6, ప్రభాతవార్త

మండలంలో కృష్ణాపురం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన కాలనీలను త్వరితిగతిన పూర్తి చేయకపోతే స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఎండిఒ కె.రూపేష్ కాలనీ లబ్ధిదారులకు సూచించారు. సోమవారం ఆయనతో పాటు గ్రామ సచివాలయ అధికారులు కృష్ణాపురం కాలనీలను సందర్శించి అసంపూర్త కాలనీలను పరిశీలించారు. ఈ గ్రామంలో 239 కాలనీలకు 107 మంది మాత్రమే పూర్తి చేశారని ఆయన అన్నారు.మిగిలిన కాలనీలు వివిద దశలలో ఉన్నాయని, ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు వెలుగు అధికారులు రుణాలను ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు.కాలనీలను పూర్తి చేయకపోతే స్థలాలను స్వాధీనం చేసుకుంటారని ఆయన అన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో మోసపోయిన లబ్ధిదారులకు కాలనీలు ఇప్పించండి..



పద్మనాభం, అక్టోబరు 6, ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయామాలో మోసపోయిన మండలంలో తునివలస గ్రామం లబ్ధిదారులకు కాలనీలు ఇవ్వడానికి కృషి చేయాలని ఎఎంసి డైరెక్టర్ వి.నందిని, మాజీ సర్పంచులు జి మహేష్, బుచ్చిపంతులు సోమవారం తహశీల్దారు కె.ఆనందరావును కోరారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ఎన్నకల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి పాలకులు కాలనీలను ఇవ్వడానికి పంచాయతీకి చెందిన 75 మందిని గుర్తించారని అన్నారు. వీరికి స్థలాలను ఇచ్చినట్లు కాగితాలపైన లెక్కలను చూపించి స్థలాలను కేటాయించ లేదని అన్నారు. వీరిఇ కూటమి ప్రభుత్వం ఇస్తున్న కాలనీలకు అనర్హులుగా ఆనలైన్‌లో చూపిస్తుందని, వీరికి కాలనీల స్థలాలను ఇవ్వడానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## వృద్ధుడుపై కత్తితో దాడి.. ఇద్దరి అరెస్ట్



ఆనందపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని సొంట్యాం గ్రామంలో దుర్గాదేవి నిమజ్జనోత్సవం సందర్భంగా జరిగిన ఘర్షణలో వృద్ధుడుకు తీవ్ర గాయాలు కాగా కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నెల 4న సంఘటన జరగగా ఆలస్యంగా వెలుగు చూసింది. సిఐ వాసు నాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న జగదీశ్, అప్పలరాజు అనే ఇద్దరు యువకులు, చుక్క కార్తీక్ అనే యువకుడు మధ్య వివాదం తలెత్తింది. దీంతో జగదీశ్, అప్పలరాజు కత్తితో కార్తీక్‌పై దాడికి యత్నించగా చుక్క అప్పల నాయుడు (64) అనే వృద్ధుడు అడ్డుకోగా అతడి మెడపై కత్తి పడి బలమైన గాయలయ్యాయి. ఈ మేరకు అప్పలనాయుడును చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించారు. అందిన ఫిర్యాదు మేరకు సిఐ వాసునాయుడు జగదీష్, అప్పలరాజును అరెస్ట్ చేసి కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆసుపత్రి నిర్మించనున్న టాటా మెమోరియల్


విశాఖపట్నం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

సగటు మనిషిని ఆదుకునేందుకు టాటా మెమోరియల్ నూతన ఆసుపత్రిని నిర్మించనుంది. ఈ హాస్పిటల్ ఏసిటిఆర్‌సి ఈ ప్రాంగణంలో 2.4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడనున్న 11 అంతస్తుల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ బ్లాక్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌కు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## ఏపీ రేరా చైర్మన్ అరె శివారెడ్డికి క్రెడాయ్ సత్కారం

విశాఖపట్నం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్ అరె శివారెడ్డిని సోమవారం సీఆర్ఈడీఏఐ విశాఖపట్నం చాప్టర్ ఘనంగా సత్కరించింది. రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత, వృత్తి నైపుణ్యాలను ప్రోత్సహించడంలో ఆయన చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరె శివారెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసాన్ని బలోపేతం చేయడం, స్థిరమైన వృద్ధి సాధించడానికి నియంత్రణ సంస్థలు మరియు డెవలపర్ల మధ్య సన్నిహిత సహకారం అవసరమని తెలిపారు. "నియంత్రణ మరియు పరిశ్రమ పరస్పర సంబంధం కలిగి ఉంటాయి" అని ఆయన చెప్పారు. ప్రాజెక్ట్ ఆమోదాల వేగవంతమైన ప్రక్రియలు, గృహ కొనుగోలుదారుల ప్రయోజనాలను రక్షించడంలో చేపట్టిన చొరవలను వివరించారు.




## అంబుజ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రతిఘటిస్తాం-పల్లా కార్తీక్




గాజువాక,అక్టోబర్ 6,ప్రభాతవార్త

పెద్దగంట్యాడలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై రగడ మొదలైంది. ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు చేపడుతుండగా స్థానికులు తీవ్ర ప్రతిఘటించారు. ఇప్పటికే గంగవరం కాలుష్యంతో ఎంతో మంది బాధపడుతున్నారని గాజువాక ఎమ్మెల్యే సోదరుడి కుమారుడు పల్లా కార్తీక్ అన్నారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కాలుష్యం కలిగించే పరిశ్రమలను గాజువాకలో ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని, సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## కార్మికుల సమస్యల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా : మూల మహేష్



మాధవధార, అక్టోబర్ 6,ప్రభాతవార్త

ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ సెంట్రల్ ఆఫీస్ బేరర్ గా ఎన్నిక అయ్యిన మూల మహేష్ కు పలువురు అభినందనలు తెలిపారు.సోమవారం ఆయనను 2002 ఆర్ఆర్‌బి బ్యాచ్‌లో పలువురు ఉద్యోగులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ సెంట్రల్ ఆఫీస్ బేరర్ స్థానంలో కృషి చేయాలని పలువురు ఉద్యోగులు కోరారు. భవిష్యత్తులో రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ముందుకు సాగుతూ మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.మహేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పట్నాయక్,గల్లా సురేష్,కెల్లా సురేష్,వంజంగి గిరిధర్, ప్రకాష్,నాయుడు, నారాయణ ఉన్నారు.

## ఆత్మహత్య చేసుకుందామన్న వ్యక్తికి జీవితంపై ఆశను కల్పించిన ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకుందామన్న వ్యక్తికి జీవితంపై ఆశను కల్పించి ధైర్యాన్ని నింపి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్. గోపాలపట్నం ప్రాంతానికి చెందిన ఐ కార్తీక్ ఆర్థిక సమస్యల కారణంగా చనిపోదామని నిర్ణయించుకున్నాడు. ఆ ఉద్దేశంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బీచ్ పరిసరాల్లోకి చేరుకొని చనిపోదామనుకుని నిర్ణయించుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి ఆ వ్యక్తిని సెల్ఫోన్ సాంకేతిక సాయంతో పట్టుకున్నారు. మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్ అతనికి కౌన్సిలింగ్ చేసి జీవితం ప్రాముఖ్యతను వివరించి ధైర్యాన్ని నింపారు. అనంతరం ఆ వ్యక్తిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి, వారికి కూడా సీఐ దివాకర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సకాలంలో పోలీసులు స్పందించి కార్తీక్ ను అప్పగించినందుకు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి జరిగింది.. పోలీసుల సమాచారం మేరకు పీఎంపాలెం, రామాలయం సమీపంలో నివాసం ఉంటున్న మువ్వల శివప్రసాద్ (52) సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఆమె తన స్వగ్రామం బాలగూడబ, పార్వతీపురంకు వెళ్తున్నానని భార్య పద్మజ కుచెప్పి ఇంటి నుండి బయటకు వెళ్ళాడు.ఇదిలా ఉండగా సోమవారం ఉదయం 6.30 గంటలకు, రామాలయం సమీపంలోని కల్వర్టు కింద ఓ మృతిచెంది ఉన్నట్టు భార్య పద్మజకు సమాచారం. ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని మరణించిన వ్యక్తిని తన భర్తగా గుర్తించింది. దీంతో పీఎంపాలెం పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది..తన భర్త మరణంపై తనకు అనుమానం ఉందని ఫిర్యాదుల పేర్కొంది. ఈ మేరకు పీఎంపాలెం సీఐ బాలకృష్ణ నేతృత్వంలోనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాగర తీరంలో కెనరా బ్యాంకు అధికారుల యూనిటీ మార్చ్




విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఐక్యతే బలం అనే నినాదంతో కెనరా బ్యాంకు అధికారుల సంఘ ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్డులో యూనిటీ మార్చ్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి జనరల్ సెక్రటరీ రవికుమార్ కె.అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబర్ 8, 9, 10న జరగనున్న 20వ కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ త్రైవార్షికసమావేశాలకు దేశం మెఉత్తం ఒకే మనసుతో ఒకే స్వరంతో ఘనంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉందనే సందేశాన్ని ఈయూనిటీ మార్చ్ ద్వారా కెనరా బ్యాంకు అధికారుల సంఘం దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకు అధికారుల ఐక్యతను సంఘీభావాన్ని ప్రతిభింబిస్తుంద న్నారు. ఆయన గాదిరాజు ప్యాలెస్‌లో జరిగిన మెంబర్స్ మీట్‌లో పాల్గొని సమావేశ ఏర్పాట్లు., కార్యాచరణపై సభ్యులతో చర్చించారు. వైస్ ప్రెసిడెంట్ రమాప్రసాద్, జాయింట్ జనరల్ సెక్రటరీ జీవన్ సత్యప్రకాష్, డిజియన్ రామరత్నకుమార్, ఎజియన్ రాకేష్, సెక్రటరీ ఉమామహేష్, 300మంది అధికారులు పాల్గొన్నారు.

## పెదగదిలిలో మహా అన్న సమారాధన

ఆరిలోవ, అక్టోబర్ 6, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలిలో సోమవారం దూళి రఘు ఆధ్వర్యంలో శ్రీశ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి నవరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఈ వేడుకల్లో భాగంగా పందిరి ప్రాంగణంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 5 వేల మందికి పైగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా మహోత్సవాలు ఘనంగా జరుపుతున్నా మని, విజయ దుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని దూళి రఘు తెలిపారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/6/2025 11:32 PM Page 1






## ఏపిటిడబ్ల్యు ఆర్ బాలుర పాఠశాలలో సమస్యలు తిష్ట

**అరకు రూరల్, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



అరకులోయ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల నిర్వహణ అధ్వానంగా ఉందని స్థానిక టౌన్ ఎంపిటిసి దురియా ఆనంద్ ఆరోపించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక గురుకుల పాఠశాల ను సందర్శించడం జరిగిందని, పాఠశాలలో నిర్వహణ సక్రమంగా లేదని ఆరోపించారు. ముఖ్యంగా మెనూ విషయంలో కూడా పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని విద్యార్థులు తెలియజేసినట్లు చెప్పారు. అలాగే రన్నింగ్ వాటర్ ప్రాంతం కూడా పరిశుభ్రంగా లేదని అన్నారు. పాఠశాలలో అనేక సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని , నిర్వాహకులు మాత్రం వాటిని పట్టించుకోకపోవడం తగదని పేర్కొన్నారు. గతంలో కూడా గురుకుల బాలుర పాఠశాలను సందర్శించడం జరిగిందని, అప్పటికీ, ఇప్పటికీ మారలేదు అన్నారు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు గురుకుల బాలుర పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపిటిసి దురియా ఆనంద్ కోరారు.

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కలిసిన చైర్మన్ దొన్నుదొర

- పాడేరు ఆర్టీసీ డిపో పరిసరాల స్థలాలు కబ్జాకు గురికాకుండా చర్యలు

**పాడేరు, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ దొన్నుదొర, పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ పి. శ్రీనివాసరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ తో పలు సమస్యలపై చర్చించారు. పాడేరు ఆర్టీసీ డిపో పరిసరాల స్థలాలు కబ్జాకు గురికాకుండా గిరిజనయువతి, యువకులకు లబ్ది చేకూర్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ దొన్నుదొర కలెక్టర్ తో మాట్లాడుతూ ఆర్టీసీ స్థలాల్లో ఆర్ అండ్ బి ఉందని, పంచాయితీ పరిధిలో ఉన్నాయని కొన్ని అనివార్య కారణాల వలన అనుమతికి ఇబ్బంది పడుతున్నామని, గతంలో ఇష్టానుసారంగా అనుమతి జారీచేశారని ఇప్పుడు అలా కాకుండా పారదర్శకంగా టెండర్ రూపంలో గిరిజనులకే షాపింగ్ కాంప్లెక్స్ దక్కేవిధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చైర్మన్ దొర తెలిపారు. కలెక్టర్ సూచిస్తూ దానికి సంబంధించిన వివరాలు పక్కా ప్రణాళికతో బ్లూ ప్రింట్ సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించేవిధంగా ఉండాలని, దీనికి అధికారులందరికీ సమన్వయం చేస్తూ వాటి సమస్యను పరిష్కరించే విధంగా అందరు ముందుకు వెళ్లాలని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.

## 38 ప్రాథమిక నర్సరీ కేంద్రాలు గుర్తింపు

- 2026-27 నాటికి పదివేల ఎకరాలలో కొత్త కాఫీ తోటలు లక్ష్యం
- కాఫీ బోర్డ్ లైజన్ వర్కర్లకు నా అభినందనలు
- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ

**పాడేరు,అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



కాఫీ బోర్డ్ బీడుభూమి నిర్మూలనకు రేయి పగలు కష్టపడి పనిచేసినందుకు కాఫీ బోర్డ్ లైజన్ వర్కర్లకు నా అభినందనలు తెలియజేస్తున్నానని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణిశ్రీ పూజ పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరం నందు కాఫీ బోర్డ్ లైజన్ వర్కర్లతో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 11 మండలాల నుంచి 150 కాఫీ బోర్డు లైజన్ వర్కర్లు, 17 ఫీల్డ్ కన్సల్టెంట్, 6 హార్టికల్చర్ కన్సల్టెంట్, 4 అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ లక్ష ఎకరాలలో కాఫీ తోటలు, 75 వేల ఎకరాల పాత తోటల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. కాఫీ బోర్డు నుంచి కాఫీ విత్తనం సేకరణ, టెండర్ల ద్వారా పాలిథిన్ సంచులు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. 38 ప్రైమరీ నర్సరీ కేంద్రాలు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. 202627 నాటికి పదివేల ఎకరాల్లో కొత్త కాఫీ తోట లక్ష్యంగా మరియు 15 వేల ఎకరాలలో పాత కాఫీ తోటలో పునరుద్ధరణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు. లబ్ధిదారులను తొందరగా గుర్తించి నర్సరీలో తయారు చేసిన కాఫీ మొక్కలను పంపిణీ చర్యలు తీసుకోవాలని సూచించారు. బీడుభూమి నిర్మూలనకి ఎలాగైతే కష్టపడి పగలు రేయి పని చేశారు. అదేవిధంగా కొత్త ప్రాజెక్ట్ లక్ష్యాలను సాధించడంలో కృషి చెయ్యాలని ఆదేశించారు. నవంబర్ ఫస్ట్ నుండి చేతికి వచ్చే కాఫీ పంట రైతుల నుండి చింతపల్లి మ్యాక్స్ సొసైటీ ద్వారా కాఫీ పండ్ల సేకరించుటకు లైజన్ వర్కర్స్ యొక్క సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి పి టి జి ఎం వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ కాఫీ బోర్డ్ ఎల్.బోంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో వెనుకబడిన విద్యార్థుల సులభ బోధనపై శిక్షణ

**రాజవొమ్మంగి, అక్టోబరు 6, (ప్రభాతవార్త)**



విద్యలో బాగా వెనుకబడిన విద్యార్థులకు ఆట పాటలతో కూడిన సులభమైన విద్యాబోధనపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం సోమవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రారంభమైంది. సులభంగా విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో బోధనపై రిసోర్స్ పర్శన్ లు మఠం శేఖర్ బాబు, కోటేశ్వరరావు, మఠం ఉదయ్ శిక్షణ నిచ్చారు. మండలంలో 225 మంది ఉపాధ్యాయులకు రెండు విడతలుగా శిక్షణను ఇస్తున్నట్లు యం. ఇ. ఓ. 2 సూరయ్యరెడ్డి తెలిపారు. 11 తేదీ వరకూ తెలుగు, గణితం, అంగ్లంపై శిక్షణ ఉంటుందని యం. ఇ. ఓ అన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ సూరయ్యరెడ్డి, రిసోర్స్ పర్సన్స్ మఠం శేఖర్ బాబు, కోటేశ్వరరావు, మఠం ఉదయ్ మనోహర్, సిఆర్పీలు శ్రీనివాస్, సతీష్, మంగరాజు, విష్ణువర్ధన్, ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది ఏసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింతూరులో కొండెక్కిన చికెన్ ధరలు

- బాయిలర్ లైవ్ కోడి కిలో 180రూపాయలు.ధరల నియంత్రణ కరువు

**చింతూరు అక్టోబర్ 6 ప్రభాతవార్త**



చింతూరులో చికెన్ ధరలు కొండెక్కినాయి. బాయిలర్ చికెన్ ధరలకు చింతూరులో అడ్డు అదుపులేదు. లైవ్ కోడి ధర సోమవారం రంపచోడవరంలో కిలో 139 రూపాయలు. కానీ చింతూరులో లైవ్ కోడి కిలో 180 రూపాయలు.స్కిన్ లెస్ చింతూరులో 240 రూపాయలు.రంపచోడవరం లో 200 రూపాయలు. కొన్ని రోజుల క్రితం వరకు చింతూరులో కిలో చికెన్ 260,280 రూపాయలు అమ్మినారు. ఇటీవల చింతూరులో ఒక కొత్త చికెన్ షాప్ పెట్టిన నిర్వాహకులు కిలో చికెన్ ధర 200 అని బోర్డు పెట్టి అమ్మటంతో ప్రస్తుతం చింతూరులో చికెన్ ధర కిలో 240 రూపాయలు. లైవ్ కోడి అమ్మకాల్లో కిలో కిలోకు సుమారు 50 రూపాయలు అదనంగా వసులు చేస్తున్నారు. చికెన్ వ్యాపారులు చెప్పిందే రేటు. చికెన్ అమ్మకాలు చింతూరు లో చాలా జోరుగా సాగుతాయి. ఇటీవల వరదల వల్ల కాస్త వ్యాపారం తగ్గినా, రేటు మాత్రం దారుణం. ఏ చికెన్ షాప్ వద్ద ధరల పట్టిక లేదు. రెవెన్యూ శాఖలలో ఎస్ ఓ స్థాయి అధికారి ఉండి ధరల నియంత్ర చేయాలి. కానీ ఎవరు పట్టించుకోరు. చింతూరు రంపచోడవరం నియోజకవర్గం లో ఉంది కాబట్టి చికెన్ ధరలు రంపచోడవరం ఉన్నట్టు ఉండేలా అధికారులు నియంత్ర ణ చేయాలనీ చికెన్ ప్రియులు కోరుతున్నారు. సో అధికారులు కాస్త స్పందించండి.

# ప్రతి గ్రామంలో తాగునీటిని పరీక్షించి విధిగా క్లోరినేషన్ చేయాలి

- బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, గ్రామాలలో క్రింది స్థాయి సిబ్బంది ప్రతి గృహమును సందర్శించి మరుగుదొడ్లు (ఐ హెచ్ హెచ్ ఎల్) సౌకర్యం ఉన్నాయో లేదో సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులు , మండల అభివృద్ధి అధికారులు, ఈ వో పి ఆర్ డీ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి నిరంతరం ఈ కార్యక్రమమును పర్యవేక్షణ చేసి జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రతిపాదనలు తయారుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. స్వచ్ భారత్ మిషన్ ద్వారా మండల రిసోర్స్ కోఆర్డినేటర్లలకు శిక్షణ ఇప్పించి వారిని సద్వినియోగం చేసుకొని అధికారుల సమన్వయముతో జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తయారు చెయ్యాలని పిలుపునిచ్చారు. సొంత భవనములు కలిగి ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రముఖ పర్యాటక దర్శనీయ ప్రదేశాలలో, ప్రజలు అధికముగా తిరుగాడే బహిరంగ స్థలాలలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను నిర్మించడానికి వాటిలో మౌళిక వసతులను కల్పించడానికి ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మిగిలిఉన్న మరుగుదొడ్లు, నీటి వసతి కల్పించి పనులను పూర్తి చేయడానికి పెండింగ్ లో ఉన్న బిల్లులను ఉన్నతాధికారులతో మాట్లాడి చెల్లింపులను చేపట్టాలన్నారు. ప్రతి గ్రామములో తాగునీటిని పరీక్షించి విధిగా క్లోరినేషన్ చేయాలని , ఫ్లోరిడ్ ,నైట్రేట్ , బాక్టీరియా లాంటి అవశేషాలు తాగునీటిలో కనబడకుండా నిరంతరం వాటర్ టెస్టింగ్ శాంపిల్ లను సేకరించి పరిక్షీంచాలన్నారు. కార్యక్రమములో ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ బివివి నాగేశ్వరరావు, డిఆర్డిఏ పిడి మురళి , జిల్లా వ్యవసాయ అధికారి నంద, ఏ పి ఈపిడిసియల్ ఎస్ఈ ప్రసాద్, పంచాయత్ రాజ్ ఈఈ కొండయ్య పడాల్ , మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్వచ్ఛ ఆంధ్ర పురస్కారం పొందిన హెచ్.యం

**రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాన్ని సోమవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రాజవొమ్మంగి ఎంపిపి వెంకటలక్ష్మీ చేతులు మీదుగా అందుకొన్నారు. పాడేరు వి. ఆర్.పంక్షన్ హాలులో ఈకార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి ఉన్నత పాఠశాల పాత భవనాన్ని అభివృద్ధి చేసిన హెచ్. యం ఆదిలక్ష్మీని కలెక్టర్ అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెత్త లేని సమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఇంటి నుండి ఈ కార్యక్రమం వారి బాధ్యతగా మొదలు పెట్టాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు, రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక చైర్మన్ వంపూరి గంగులయ్య, జి. సీసీ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్, రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పూజాశ్రీ,పాల్గొన్నారు.

## దూసరపాములో పోషణ్ మహా 2.0 కార్యక్రమం

**రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త**



దూసరపాము గ్రామంలో సోమవారం సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన పంచాయితీ స్థాయి పోషణ్ మహా 2.0 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మన పెరట్లో లభించే కూరగాయలు, ఆకుకూరల్లో విలువైన పోషకాలు ఉంటాయని అన్నారు. మునగ ఆకు కూడా వంటల్లో వాడాలన్నారు. నిమ్మ, జామ, బొప్పాయి వంటి సీజనల్ పండ్లు కూడా తినాలన్నారు. అనారోగ్య సమస్యలు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించుకోవాలని ఏ. ఎన్. యం కృష్ణ కుమారి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం వల్ల అధించే ఉచిత వైద్యసేవలు, ప్రోత్సాహంపై ఏ. ఎన్. యం. వివరించారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందించే సేవలపై వర్కర్స్ గడ్డమ్మ, అరుణకుమారి అవగాహన కల్పించారు. అంగన్వాడీ వర్కర్స్ స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు. చిన్నారులు, తల్లులకు సర్పంచ్ శివ స్వీట్స్‌ను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, హెల్త్ అసిస్టెంట్ అధికారి సత్యనారాయణ, మహిళా పోలీసులోతా నాగ సుబ్బలక్ష్మి ఏ.ఎన్.యం కృష్ణకుమారి, అంగన్వాడీ వర్కర్స్ లక్ష్మీప్రసన్న, గడ్డమ్మ, జి లక్ష్మీ, బి నూకాలమ్మ, యం అరుణకుమారి,చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## గిరిజన నేతను పరామర్శించడానికి ప్రజా వెల్లువ

**రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త**



గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అనారోగ్య సమస్యతో శస్త్ర చికిత్స పొంది కేశవరంలో ఇంటి వద్దే ఉంటున్నారు. మండల కేంద్రానికి 40 కి.మీ దూరంలో మారుమూల ఉన్న కేశవరం గ్రామంలో రామారావు పరామర్శించడానికి బారీగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు నిత్యం తరలి వెళ్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాటయోధుడుగా పేరుంది. ఇటీవల అల్లూరి... కాకినాడ జిల్లాలు మధ్య ఆర్ అండ్ బి రహదారి దుస్థితిపై బారీగా జన సమూహం, ప్రజాప్రతినిధులుతో కలిసి రాస్తారోకో, వంటా వార్పు కార్యక్రమ నిర్వహణ సంచలమైంది. సోమవారం పలువురు రామారావు పరామర్శించారు. కార్యక్రమంలో జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాథం, గడుఓకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు, వైయస్సార్సీపి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆద్య రమేష్, వైఎస్ఆర్సిపి నాయకులు కూంట్రు అర్జున్, కొప్పిశెట్టి దుర్గబాబు, ఆవాల యేసు, చలుమర్తి రమేష్, సిపిఎం నాయకులు తెడ్ల అబ్బాయి పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కూనవరం బస్‌స్టేషన్ ఎంపిక

**పాడేరు,అక్టోబర్6, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ చేతుల మీదుగా సోమవారం పాడేరులో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కూనవరం బస్ స్టేషన్ ఎంపికచేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛ అవార్డు ను ఏపీఎస్ ఆర్టీసీ పాడేరు డిపో మేనేజర్ మరియు జిల్లా ప్రజా రవాణా అధికారి పీ.శ్రీనివాసరావు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పీ ఓ తిరుమణి శ్రీ పూజ,జి సి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, జానపద కళలు చైర్మన్ వంపూరు గంగులయ్య,జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు,స్థానిక సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి పాల్గొన్నారు.

## చలించని ఆర్అండ్‌బి

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



మండలంలో రోడ్ల కి ఇరువైపులా పిచ్చి మొక్కలు పేరుకుపోయి వాహనాలకు ప్రమాదంగా కనిపించిన చలించని ఆర్అండ్‌బి సిబ్బంది. పేరుకుపోయిన పిచ్చి తుప్పలతో ప్రమాదాలు జరుగుతున్నాయని పత్రికలలో కథానాన్ని స్పందిస్తూ గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ బృందం ఆర్ వి నగర్ నుండి రామగడ్డ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో పిచ్చి మొక్కలను తొలగించిన పోలీస్ సిబ్బంది. వార్త కథనానికి స్పందించి రాసిన ఆర్టికల్ ఫై గూడెం కొత్త వీధి సిఐ మరియు ఎస్సై రోడ్లకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించడం జరిగింది. మరియు రోడ్ యాక్సిడెంట్స్ గురించి ప్రజలకు అవగాహన తెలుపుతూ, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచనలు ఇచ్చారు. ఆర్ అండ్ బి అధికారులు చేయలేని పనిని పోలీస్ సిబ్బంది చేసి చూపినందుకు వాహనదారులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మెరుగైన విద్యను అభివృద్ధిసించేదిశగా శిక్షణ

- అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు టార్ల్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,అక్టోబర్6, ప్రభాతవార్త**




మెరుగైన విద్యను అభివృద్ధిసించేదిశగా శిక్షణ, బోదనాభ్యసనాస్థాయి మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. పాడేరు మండలం లో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల, శ్రీ కృష్ణాపురం లో సమగ్ర శిక్ష ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్నీ స్కూల్లలో బోదనాభ్యసనా స్థాయిలు పెరగాలని, కనీస అభ్యసన స్తాయిలు అన్నీ స్కూల్ లలో మెరుపడాలని అన్నారు.అల్లూరి జిల్లా పాడేరులో ఉన్న అన్నీ ప్రభుత్వ యాజమాన్యాల ఉపాద్యాయులకు శిక్షణ సోమవారం ఈ నెల తేదీ నుండి జిల్లాలోని అన్నీ మండల కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు మరియు లెక్కలు బోధించే ఉపాధ్యాయు అందరికీ రెండు విడతలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందిమొదటి విడత శిక్షణ ఈ నెలవ తేదీ నుండి 8వ తేదీ వరకు జరుగును. రెండవ విడత శిక్షణ అక్టోబర్ 09 నుండి అక్టోబర్ 11 వరకు జరుగును.మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతులు నాన్ రెసిడెన్సియల్ మోడ్ లో జరుగుతుంది.ఈ శిక్షణ కార్యక్రమానికి మొదటి విడత లో మొత్తం 3111 మంది ఉపాద్యాయులు రెండవ విడత లో మొత్తం 3098 మంది ఉపాద్యాయులు శిక్షణ పొందనున్నారు, 128 రిసోర్స్ పర్సన్ లు పని చేయనున్నారు . రాష్ట్ర స్థాయి నుండి 80 ఎస్ ఆర్ పి లు శిక్షణ పర్యవేక్షణ కు రానున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు పదక సమన్వయకర్త డాక్టర్ వి.ఏ.స్వామి నాయుడు, జిల్లా విద్యా శాఖాదికారి బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ వి.ఏ.స్వామి నాయుడుతో పాటు పాడేరు మండల విద్యాశాఖాదికారులు, క్లస్టర్ హెడ్ మాస్టర్ లు, డిఆర్పిలు, జిల్లా సమగ్ర శిక్ష సిబ్బంది, పాడేరు మండల సిఆర్పిలు ఉన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించండి

- సిపిఎం జిల్లా కమిటీ ఖండన

**పాడేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై మతోన్మాదుల దాడికి సిపిఎం ఖండిస్తుందని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని సి. పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ పై మతోన్మాద అడ్వకేట్ ఒకరు కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతున్నదన్నారు. మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటివరకు ధ్వంసం చేస్తూవచ్చారు. ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానం. ఇదే సనాతన ధర్మం అని ప్రధానమంత్రి భావిస్తున్నారా? జాతికిదీనిపై పిఎం జవాబు చెప్పాలి. సనాతన ధర్మం పేరుతో ప్రచారం చేస్తున్న పవన్ కళ్యాణ్ దీన్ని బలపరుస్తారా వ్యతిరేకిస్తారా కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. దోషులపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి ఘటన పునరావడం కాకుండా సనాతన ధర్మ వాదులు అరికట్టాలని నిరోధించాలని సిపిఐ(యం) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని అప్పలనర్శ ఆన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎస్టీ కమిషన్ మెంబర్ కిల్లో సాయిరాం

**పాడేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని ఎస్టీ కమిషన్ మెంబర్ కిల్లో సాయిరాం దర్శిచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం కమిటీ ప్రధాన కార్యదర్శ కిల్లు కోటిబాబు నాయుడు, సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, సభ్యులు కిల్లు చంద్ర మోహన్ కుమార్, గుమస్తా సత్యనారాయ ణతదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమంతోనే కార్మిక సమస్యలు పరిష్కారం

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు - అరకులోయలో రెండు రోజులు సిఐటియు జిల్లా రెండవమహాసభలు

**అరకులోయ, అక్టోబర్ 6, ప్రభాతవార్త**






కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఐకమత్యంతో పోరాడి పరిష్కరించుకోవచ్చునని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. సోమవారం అరకలోయలో సిఐటియు నాయకుడు పడాల్ అధ్యక్షతన రెండు రోజులపాటు జరగనున్న సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా రెండవ మహాసభలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా స్థానిక గిరిజన మ్యూజియం సమీపంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిహెచ్ నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పటిష్టంగా అమలపర్చడం లేదని, దీనికి తోడు కార్మికులను ఇబ్బందులకు గురి చేసే చట్టాలను తీసుకు వస్తున్నాయని చెప్పారు. 29 చట్టాలను నాలుగు కోడ్లు గా విభజించి కార్మికులను ఇబ్బందులకు గురిచేశారన్నారు. కార్మికులకు శ్రమకి తగ్గ వేతనం ఇవ్వకపోగా పనిగంటలను పెంచడం దుర్మార్థమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని మరిచి పోయాయని, నిత్యం ప్రైవేట్ జపం చేస్తున్నాయని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ కంపెనీలను దారాదత్తం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు. విద్యా వాలంటీర్లు, గ్రామ వాలంటీర్లు, ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు, సిహెచ్‌డబ్ల్యూలు, భవన నిర్మాణ కార్మికులు ఇలా అన్ని రంగాల్లో కార్మికులు తక్కువ వేతనంతో పని చేస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతంలో రోజురోజుకీ నిరుద్యోగులు పెరుగుతున్నట్లు తెలియజేశారు. ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న వసతి గ్రహాల్లో కార్మికుల సంఖ్యను పెంచినట్లయితే, కొంతవరకు నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. కాగా వచ్చే మార్చి నాటికి లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అల్లూరి జిల్లాలో 705 సిహెచ్ డబ్ల్యూలను ఆశాలుగా మార్చుతామని రాష్ట్ర మంత్రి చెప్పినప్పటికీ, ఇంతవరకు అమలు కాలేదు అన్నారు. అలాగే ఖాళీ పోస్టుల భర్తీ విషయంలో అర్హులైన వారికి లబ్ధి చేకూరడం లేదని, రాజకీయ పెత్తనం కొనసాగుతుందని తెలిపారు. దేశ ప్రధాని మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐకమత్యంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గతంలో అనేక సమస్యలు పోరాటం ద్వారానే పరిష్కారం అయ్యాయని గుర్తుచేశారు.అరకులోయలో జరుగుతున్న సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా రెండవ మహాసభల్లో కార్మిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని చెప్పారు. అంతకు ముందు అరకులోయ ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరరావు, ఏఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, నాయకులు ఎస్ బి పోతురాజు, భగత్ రాం, మొస్య, భాగ్యలక్ష్మీ సుందర్రావు, నాగరాజు, వివోఏల నాయకుడు ఎల్ బి రాజ్ కుమార్, ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు పొద్దు బాల దేవ్ తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/6/2025 11:31 PM Page 1






## పిడుగు పడి పశువులపాక దగ్ధం పాడి గేదె మృతి

**ఎలమంచిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో తెరువుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు అధిక సంఖ్యలో పిడుగులు కూడా పడ్డాయి. ఈ తరుణంలో తుమ్మపాల పైడికొండ అనే రైతు పశువులపాకపై పిడుగు పడటంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెంది, పశువుల పాక దగ్ధమైంది. ఈ చూలుతో ఉన్న గేదెను మరో రైతుకు 95 వేల కు అమ్మి 5వేలు భజానా కూడా తీసుకొని 2 రోజు ల్లో కొనుగోలుదారుడు తీసుకు వెళ్లేందుకు నిర్ణయం జరిగిందని, ఇంతలోనే ఈ ఆగాయిత్యం జరగడంతో రైతు కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటన స్థలాన్ని స్థానిక కౌన్సిలర్ తుమ్మపాల శ్రీను, పెద్ద శ్రీను,జనసేన నాయకులు బోజా జయరామ్ తదితరులు రైతును ఓదార్చి, ప్రభుత్వం నుండి సహాయం అందించి ఈ పాడిరైతును ఆదుకోవాలని కోరారు.

## జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం

**నక్కపల్లి, ప్రభాతవార్త**




భారతదేశంలో వస్తువులు, సేవల పన్ను పరోక్ష పన్నుల వ్యవస్థలో తీసుకువచ్చిన ఒక గొప్ప సంస్కరణ అని నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య విద్యార్థులకు విద్యార్థులకు వివరించారు. ఇది ఇంతకుముందు ఉన్న ఎక్సైజ్ సుంకం వ్యాట్, సేవా పన్ను వంటి కేంద్ర రాష్ట్ర పరోక్ష పన్నులను ఒకే పన్నుగా విలీనం చేసిందని తెలిపారు. దేశం మొత్తాన్ని ఒకే దేశం ఒకే పన్ను అనే భావన అమలు చేయడం దీని లక్ష్యమని వైస్ ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణ తెలిపారు. ప్రతి విద్యార్థి జీఎస్టీ పై సంపూర్ణ అవగాహన పొందాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో "కల్లేపల్లి" కుటుంబీకులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పలు సేవా కార్యక్రమాల్లో మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన స్వర్గీయ కల్లేపల్లి సత్యనారాయణ రాజు (బ్యాంకు సత్యం) కుటుంబీకులు ముందడుగు వేస్తున్నారు. ఆయన కుమార్తె అయినంపూడి వెంకటలక్ష్మి, భర్త రవి రాజు ఈ సేవ కార్యక్రమాల్లో ముందుకు వచ్చారు. సత్యం రాజు కుమార్తె వెంకటలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఆలోచనతో భర్త రవి రాజు, కల్లేపల్లి కుటుంబీకులు పుట్టినరోజున కలసి పేదలకు సహాయం అందజేసేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా తుని లో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ,వారికి అవసరమైన వస్తువులను విశ్రాంతి ఉద్యోగి కల్లేపల్లి సుబ్బరాజు, అప్పలరాజు, వెంకటపతి రాజు, అయినంపూడి రవిరాజు, శ్రీను రాజు, మంతెన నరసింహ వర్మ లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుతున్న 270 మంది విద్యార్థినిలకు అవసరమైన భోజనకంచాలు గ్లాసు ఇతర వస్తువులతోపాటు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ పేదలకు సహాయం అందజేయడంలో కల్లేపల్లి సత్యనారాయణ రాజు( బ్యాంకు సత్యం) కుటుంబీకులు ముందుకు రావడం సంతోష దాయకమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టాలని కోరుతూ వెంకటలక్ష్మి భర్త రవి రాజు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నలీమా తో పాటు కల్లేపల్లి కుటుంబీకులు ఉన్నారు.



## ప్రాథమిక పాఠశాలను.. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జనసేన రాజు

**చోడవరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు సోమవారం రోలుగుంట మండలం వెలంకాయలపాలెం లో గల అంగన్వాడి కేంద్రాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ఎలా నడుస్తుందో పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు బెజవాడ వాసు ప్రత్యేకంగా తయారు చేయించిన ఐడి కార్డులను ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందజేశారు. రాజు విద్యార్థులతో మాట్లాడుతూ చిన్నప్పటి నుండే బాగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని గురువులు తల్లిదండ్రులు కంటే గొప్ప వారిని వారి మార్గంలో ప్రయాణించి భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారు కావాలని అన్నారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులు పాఠశాల సమయం తర్వాత కూడా పిల్లలకు నవోదయ ఎంట్రన్స్ సంబంధించిన కోచింగ్ ఎక్కువ గంటలు పని చేయడం చాలా సంతోషంగా అనిపించిందని అలాగే బొల్లాప్రగడ చంద్రశేఖర్ ఆర్ ఇ సి వరంగల్ లో బిటెక్ చదువుకుని ఉన్నత ఉద్యోగిగా పనిచేస్తూ కూడా ఉపాధ్యాయ వృత్తిలోనే తనకు సంతృప్తి కలుగుతుందని భావించి ఆయన ఉపాధ్యాయ వృత్తిలోకి మారి ఇక్కడ పనిచేస్తూ చక్కని విద్యను పిల్లలకి అందించడం అత్యంత సంతోషం అని రాజు అన్నారు. ఈ సందర్భంగా వారికి ఐడి కార్డులతో పాటు నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వాసు, పంచాది హరి, సీతా గిరి, మణికంఠ, సత్తిబాబు,ప్రసాద్, రాజశేఖర్, శివాజీ, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు హాజరైన అధికారులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఎంపీడీఓ దేండుకూరు సీతారామరాజు, తహసీల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, ఉప తాసీల్దార్ నారాయణరావు, ఎంఈఓ. నరేష్, అధికారులు హాజరయ్యారు.

# అల్లూరి స్మారక రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ విజేత

## బాల బాలికల విభాగంలో విజయనగరం ప్రథమ స్థానం.. గుంటూరు ద్వితీయ స్థానం







**గొలుగొండ, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో గల కృష్ణాదేవిపేట హైస్కూల్లో నిర్వహించిన అల్లూరి స్మారక రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో బాల బాలికల విభాగంలో ప్రథమ స్థానం విజయనగరం సాధించింది. ద్వితీయ స్థానంలో గుంటూరు, తృతీయ స్థానంలో నెల్లూరు జిల్లాలు విజేతగా నిలిచారు. ఈనెల 4న స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు మెమోరియల్ 12వ సబ్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో 13 జిల్లాల నుండి 26 జట్లుగా బాల, బాలికల విభాగంలో 413 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించిన పోటీల్లో విజయనగరం గుంటూరు నెల్లూరు మూడు స్థానాలు దక్కించుకున్నాయి. సోమ వారం ఫైనల్స్ నిర్వహించగా విజేతలుగా నిలిచిన జట్లకు ముఖ్య అతిథిగా హాజరైన నర్సీపట్నం సిఐ గోవిందరావు, సర్పంచ్ లోచుల సుజాత, నాతవరం గొలుగొండ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి రమణ, తారక వేణుగోపాల్ షీల్డ్ లను బహూకరించారు. ఈ పోటీలకు సంధాన కర్తగా ఎస్ ఐ తారకేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు తారక వేణుగోపాల్ ప్రధాన భూమికగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నర్సీపట్నం టౌన్ సి ఐ జి గోవిందరావు మాట్లాడుతూ మొదటి మూడు స్థానాలు సాధించిన బాల బాలికలకు మెమొంటోస్, కమ్యూనిటీ పోలీస్ సింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సమకూర్చారన్నారు. విజేతలుగా నిలిచిన జట్లు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడల ద్వారా చురుకైన మనస్తత్వం అలవడుతుందని తద్వారా చదువుల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు బాటలు వేస్తుంది అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ప్రోత్సహించాలని చేయూతని అందించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామస్తులు భాగస్వాములు కావడం ఈ ఆటలు పోటీలకు ఎంతో స్ఫూర్తిని నింపిందని లో మరిన్ని జాతి స్థాయి క్రీడలు కృష్ణాదేవి పేటలో జరగాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఇంత పెద్ద కార్యక్రమానికి సహాయంగా స్ఫూర్తిగా నిలిచిన పూర్వ విద్యార్థుల సంఘం, స్థానిక గ్రామ పెద్దలు, సహాయకర్తలు లను ముగింపు సమావేశానికి పిలిచి వారి యొక్క ఉద్దేశాన్ని సందేశాన్ని వినిపించారు. అనంతరం పేరుపేరునా ప్రతి ఒక్కరిని సన్మానిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తారకేశ్వరరావు, ఎంఈఓ కృష్ణప్రసాద్, సాఫ్ట్ బాల్ సంఘం నాయకులు మ్రి.రమణ, ఎం వి రమణ, శ్రీనివాసరావు, సమంత్ రెడ్డి, సూర్య దేముడు, సతీష్, భవాని, చంద్రమోహన్, కోచులు పీడీలు, విద్యా కమిటీ చైర్మన్ లగుడు రాజు, లాయర్ ప్రకాష్, అల్లూరు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు సంతోష్, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు రమణ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు న్యాయం చేయాలి: "సీరం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**





బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు వల్ల నష్టపోతున్న మత్స్యకారుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే బల్క్ పార్క్ రద్దు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి డిమాండ్ చేశారు .బల్క్ పార్క్ రద్దు కోసం మత్స్యకారులు వివిధ ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళన 23వ రోజుకు చేరుకోవడంతో నరసింహమూర్తి సంఘీభావంగా సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బల్క్ పార్క్ రద్దు అయ్యేంత వరకు ప్రభుత్వం స్పందించేటట్లు ఉద్యమిస్తామని, మీకు అండగా ఉంటామని అన్నారు. ఆయనతోపాటు మత్స్యకార నాయకులు ఎరిపిల్లి నగేష్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

### ప్రభుత్వం తక్షణమే స్పందించాలి: వైకాపా రాష్ట్ర నేత "వీసం"

మత్స్యకారులకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. బల్క్ పార్క్ రద్దు కోసం మత్స్యకారులు వివిధ ప్రజా సంఘాలు చేపట్టిన ఆందోళన 23వ రోజుకి సోమవారం నాటికి చేరుకోవడంతో రామకృష్ణ శిబిరానికి చేరుకొని వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరమైన బల్క్ పార్క్ ప్రతిపాదనలను రద్దు చేయాలని అవసరమైతే ఆ భూములను స్టీల్ ప్లాంట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు గంట తిరుపతిరావు, ఎరుపల్లి నగేష్ , భార్గవ్, నూకరాజు తదితరులు ఉన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పర్యటనకు స్థలపరిశీలన చేస్తున్న మాజీ మంత్రి గుడివాడ


**మాకవరపాలెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



మాకవరపాలెంలో నిర్మాణంలో ఆగిపోయిన మెడికల్ కళాశాలను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిశీలించేందుకు రానున్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి పర్యటన అక్టోబర్ 9వ తేదీ ఖరారు కావడంతో పార్టీ శ్రేణులు దీని సంబంధించి ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కలిసి మెడికల్ కళాశాల ప్రాంగణాన్ని సందర్శించారు. మాజీ ముఖ్యమంత్రి పర్యటన సంబంధించి ఏర్పాట్లలో భాగంగా నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు సిఐ రేవతమ్మ స్థానిక ఎస్సై దామోదర్ నాయుడుతో కలిసి సంఘటనస్థలాన్ని పరిశీలించారు. మెడికల్ కళాశాలకు కేంద్ర అనుమతులు లేవంటూ ప్రస్తుత పాలకులు చేస్తున్న ప్రకటనలకు, దీటైన సమాధానం చెప్పేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని వైసీపీ శ్రేణులు చెబుతున్నారు. మాజీ సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు సరతులతో కూడిన అనుమతులు ఇచ్చినట్లు తెలిసింది. దీనిలో భాగంగానే మాజీ సీఎం పర్యటించే ప్రదేశాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి వైసీపీ శ్రేణులకు దిశా నిర్దేశం,చేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి జిల్లాపార్టీ నాయకులతోపాటు మాకవరపాలెం మండల పార్టీ అధ్యక్షులు చిటికెల వెంకటరమణ, మాజీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు, పార్టీ సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం, బొడ్డు గోవిందరావు, మండల వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఓసీలు ఇవ్వాలంటూ స్టేట్ బ్యాంకు వద్ద డ్వాక్రా మహిళల ఆందోళన

**చోడవరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త**




తమకు వేరే బ్యాంకు ద్వారా రుణసౌకర్యం కలిగే విధంగా కోరుతూ సోమవారం చోడవరం మండలం గోవాడ స్టేట్ బ్యాంకు వద్ద డ్వాక్రా మహిళలు ఆందోళన చేపట్టి సుమారు మూడు గంటల పాటు పనులకు ఆటంకం కలిగించారు. ఎట్టకేలకు పోలీసుల చొరవతో బ్యాంకు పనులు యధావిధిగా కొన సాగాయి. తాము రుణాలు తీసుకోకపోయినా తాము తీసుకున్నట్టుగా కోరుకుంటూ ఏ బ్యాంకు నుంచి కూడా రుణ సౌకర్యం కలగకుండా చేశారని మండిపడ్డారు. బ్యాంకు వారే రుణాలు స్వాహా చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. సింహాద్రిపురం శివారు సబ్బవరపు వారి కల్లాలు కి చెందిన రామా,సిద్ధి వినాయక డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళతోపాటు మరికొన్ని సంఘాల వారు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారు. స్టేట్ బ్యాంకులో తాము రుణం తీసుకోకపోయినా తీసుకున్నట్టుగా పేర్కొన్నడతో మిగిలిన బ్యాంకులవారు రుణాలు ఇవ్వడం లేదని వాపోయారు.గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఈ సమస్య నెల కొందని కనీసం ఎన్ఓసి ఇప్పించమన్న ఇప్పించడం లేదని మండిపడ్డారు. దీంతో సిఐ అప్పలరాజు ఎస్ఐ జోగారావు తదితరులు సంఘటన స్థలం చేరుకొని మహిళలకు నచ్చచెప్పి ఆందోళన విరమింప చేశారు. నెల రోజుల్లో ఎన్వోసీలు ఇచ్చే విధంగా తాము చర్యలు తీసుకుంటామని చెప్పడంతో మహిళలు ఆందోళన విరమించారు. గోవాడ పెద్దలు కూడా ఈవిషయంలో కలగజేసుకొని మహిళలకు నచ్చ చెప్పారు.

## నియోజవర్గ అభివృద్ధికి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి

**- గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్**

**ఎలమంచిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం నాలుగు మండలాల ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో నెలలో రెండు రోజులు పాటు ఉదయం ఏడు గంటలకు అధికారులతో కలిసి పర్యటిస్తానని అన్నారు. తన పరిధిలో ఉన్న గ్రామాల్లో పరిస్థితి నిర్వాహన బాగుండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బి అచ్యుతాపురం కూడలి ఫ్లైఓవర్ పనులు సంబంధించిన నివేదిక ఇవ్వాలని సూచించారు. విద్యుత్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఫ్లైఓవర్ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కరెంటు స్తంభాలను మార్చడానికి సాధ్యసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. పోలీస్ అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ పాటు నేర నియంత్రణ అతివేగంగా వాహనాలను నడిపే వారిని పరిశీలించి కౌన్సిలింగ్ ఎప్పటికప్పుడు ఇవ్వాలని అన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్యం ఎప్పటికప్పుడు పరిశ్రమగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పి ఫోర్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రధానంగా గ్రామాలలో ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగి మీ దృష్టికి వస్తే తక్షణం వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం..

**ఎలమంచిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, కమిషనర్ ప్రసాద్ రాజు జిఎస్టి సంస్కరణలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాలతో జిఎస్టి 2.0, ఆర్థికంగా ప్రజలకు వ్యాపారస్తులకు మేలు చేకూరే విషయంపై జిమ్ లు, బ్యూటీ సెలూన్లు యోగ సెంటర్లలో జిఎస్టి స్లాబ్ రేట్లు 18 శాతం నుండి ఐదు శాతం తగ్గించిన విషయంలో అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లారమాకుమారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిఎస్టి స్లాబ్ రేట్లు తగ్గించడం వల్ల ఎంతోమంది కి మేలు చేకూరుతుందని అన్నారు. ఏ ఏ వాటిలపై ఎంతెంత జిఎస్టి తగ్గిందో అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ అధికారి స్వర్ణలత మాట్లాడుతూ యజమానులకు జీఎస్టీ తగ్గింపు విషయంలో తగుసూచనలు సలహాలు తెలియచేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎం పద్మావతి, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ శానిటేషన్ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జి.ఎస్.టీ.పై విద్యార్థులకు అవగాహనా వారోత్సవాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**




వచ్చే 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే 3 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పాటు కాబోతుందని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు. జి.ఎస్.టి.అమలు,ఆర్థిక సంస్కరణలు,అవగాహన వారోత్సవాల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు సోమవారం మండలస్థాయిలో వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పలు పాఠశాలలనుండి ఉత్సాహంగా పలువురు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన చిత్రాలు పలువురునాకట్టుకున్నాయి.ఆర్థిక రంగంలో చోటు చేసుకున్న సంస్కరణలపై ప్రతీ విద్యార్థికీ విద్యార్థి దశనుండే అవగాహనకల్పించుకోవాలని నరేష్ పేర్కొన్నారు.ఆర్థిక రంగంలో భారత్ జపాన్ ను వెనుకకు నెట్టి 4 వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని,2028 నాటికి 3 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రపంచబ్యాంకు,నీతి ఆయోగ్ నివేదికలు పేర్కొన్నాయన్నారు. ఈ పోటీలను పెదబోదుగల్లం హైస్కూల్ తెలుగు ..ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్ ఆచార్యులు నక్కపల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు టీ.వీ.రమణ లు నిర్వహించగా ఎం ఈ వో నరేష్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.విజయ ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు,టి.వి రమణ, ఎ.సత్యవతి,పట్టా వరలక్ష్మి శేషగిరిరావు,డి.శ్రీనివాసరావు,బి.నాయుడు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద తీనార్ల ,చిన్నతీనార్ల రైతు సేవ కేంద్రంలో రైతులకు సోమవారం ఖరీఫ్ సీజన్లో భాగంగా ఎరువులను స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, జనసేన నాయకులు కురం దాసు అప్పలరాజు, దేవుడు, నూకరాజు, సర్పంచ్ ముసలయ్య, మాజీ సర్పంచ్ శ్రీను, గోవిందు ,వ్యవసాయ సిబ్బంది సత్యనారాయణ, కొండల రావు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/6/2025 11:32 PM Page 1



## స్వచ్ఛంద ఆంధ్ర అవార్డు అందుకున్న అగనంపూడి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ గోపికృష్ణ

**అగనంపూడి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛంద ఆంధ్ర అవార్డులను ప్రకటించింది. డిస్ట్రిక్ లెవెల్‌లో అగనంపూడి ఏరియా ఆసుపత్రి స్వచ్ఛ ఆంధ్ర అవార్డును గెలుచుకున్న సందర్భంగా సోమవారం విశాఖపట్నం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఆసుపత్రి సూపరెంటెంట్ గోపాలకృష్ణ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాసరావు సహకారంతో, సిబ్బంది డాక్టర్స్ కృషి తో హాస్పటల్ పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో హాస్పటల్ మరిన్ని అవార్డుల్లో వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వేరు గల్లి గోవింద్ రెడ్డి, హాస్పిటల్ నర్సింగ్ సూపరెంటెంట్ హేమలక్ష్మీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా నేత అప్పలరాజు అడ్డుకోవడం దారుణం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత ఇరవై మూడు రోజులు గా మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మద్దతు గా నిలుస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ను ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో పోలీసులు గృహ నిర్బంధం చేసారు. రాజయ్య పేట మత్స్యకారులు చేస్తున్న ఆందోళన వద్దకు వెళ్లడానికి కుదరదని ఆంక్షలు విధించారు, సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని ఇంటి దగ్గర నిర్బంధించారు. విషయం తెలుసుకున్న రాజయ్య పేట బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ధర్మవరం వచ్చి సిపిఎం నాయకులు ఎం.అప్పలరాజుతో కలిసి మాట్లాడుతూ మత్స్యకారుల పోరాటానికి అండగా నిలిస్తున్న ఎం.అప్పలరాజు పై పోలీసులు ఈ విధంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం అన్నారు. బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్, పోరాట కమిటీ నాయకులు జీ.సోమేశ్వరరావు, సి.హెచ్.సోమేష్, టి.మాధవ, కాశీ రావు, బి.అప్పలరాజు, కోదండ, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన సామాజిక కార్యకర్త

**అగనంపూడి ప్రభాతవార్త**



అగరంపూడి శాంతి నగర్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి సామాజిక కార్యకర్త విశాఖ ఉక్కు మాజీ ఉద్యోగి పట్ట రామ అప్పారావు 25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఈకే చారి, ఆలయ ప్రెసిడెంట్ సాయిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరిల్లోవలో వన్య ప్రాణి సంరక్షణ వారోత్సవాలు

**గొలుగొండ, అక్టోబర్ 6,ప్రభాతవార్త**



వన్య ప్రాణి సమరక్షణ వారోత్సవాలు అరిల్లోవ అటవీ ప్రాంతంలో నర్సీపట్నం సెక్షన్ అధికారి రామాంజులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అక్టోబర్ 2నుండి 8 వరకు వన్య ప్రాణి వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అరిల్లోవ సమీపంలో సిహెచ్ ఎర్రవరం ప్రజలతో కలిసి ర్యాలీ ఏర్పాటు చేసి వన్యప్రాణుల ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ వన్యప్రాణులను ఆదరించాలని వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అంతరించిపోతున్న అనేక రకాలైన వన్యప్రాణులను మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్థానిక అరిలోవ అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రతి ఏడాది వన్యప్రాణులను గుర్తించేందుకు వాటి కాళీ ముద్రలను ఆధారంగా ఏ ప్రాణి అడవిలో జీవిస్తుందో గుర్తిస్తున్నామన్నారు. వారోత్సవాల్లో భాగంగా అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామాలు తోపాటు పరిసర గ్రామాల ప్రజలతో కూడా మమేకమై సంరక్షణకు సహకారం అందించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సెక్షన్ సిబ్బంది ఇందిరా, రమణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 52 ఫిర్యాదుల స్వీకరణ

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా మొత్తం 52 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 32, కుటుంబ కలహాలు 5, మోసాలకు సంబంధించినవి 3, ఇతర విభాగాలకు చెందినవి 12 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించాకనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని ఆయన సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విని ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావుతో పాటు ఎస్సైలు మల్లేశ్వరరావు, వెంకన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేంపాడు హైస్కూల్‌కి స్వచ్ఛపురస్కారం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ పాఠశాలలు పురస్కారానికి వేంపాడు హైస్కూల్ ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి కె నరేష్ తెలియజేశారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయకృష్ణ చేతుల మీదుగా పాఠశాల హెచ్.ఎం ఉప్పులూరి వరలక్ష్మికి ఈ పురస్కారం అందజేసినట్లు ఆయన తెలియజేశారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచటం, ఆహ్లాదకరమైన వాతావరణం లో పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన పాఠశాలలు ఒక నందనవనంలా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాఠశాలను ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం, పరిశుభ్రత కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం పర్యావరణ పరిరక్షణ కాపాడడం ప్రధాన ఉద్దేశంగా ఈ పురస్కారాలను ప్రభుత్వం ఎంపిక చేయడం జరుగుతుంది. పర్యావరణం కాపాడడం, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పన, తాగునీటి సౌకర్యం కలిగించడం, ఆరోగ్య అవగాహన, బాలికా సంరక్షణ వంటి వివిధ అంశాలపై హెచ్.ఎమ్. వరలక్ష్మి ఆధ్వర్యంలో వివిధకార్యక్రమాలను చేపట్టి పాఠశాలలో చదువుకునే వాతావరణం కల్పించడం అభినందనీయమని పలువురు గ్రామపెద్దలు కొనియాడారు.

## పాల్మన్‌పేట బీచ్‌లో పాలిటెక్నిక్ విద్యార్థి గల్లంతు

**- పోలీసుల గాలింపు- సంఘటనా స్థలాన్ని సందర్శించిన తహసిల్దార్**

**పాయకరావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



మండలంలో పాల్మన్ పేట సముద్ర తీరంలో స్నానానికి వెళ్లిన కోటఉరట్ల మండలం కే.వెంకటాపురం గ్రామానికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి పోలుపర్తి అశోక్ (19) సముద్రంలో గల్లంతయ్యారు.అతనితో కలిసి స్నానం చేస్తున్న మరో విద్యార్థి ప్రసాద్ అదే కెరటంలో చిక్కుకున్నప్పటికీ ఏదోలా తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డాడు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కే.వెంకటాపురంనకు చెందిన 12 మంది విద్యార్థులు, ఒకే ఆటోలో మండలంలోని పాల్మన్ పేట సముద్ర తీరంలో విద్యార్థులంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా పెద్ద కెరటం రావడంతో ఈ సంఘటన సంభవించింది. సముద్ర స్థానం ముగించుకుని సాయంత్రం 4.15 గంటల సమయంలో తిరిగి ఇంటికి వెళ్ళిపోయే సమయంలో ఒక పెద్దకెరటం రావడంతో పోలుపర్తి అశోక్ ( 19 ),ప్రసాద్ లు ఇరువురు సముద్రంలోకి కొట్టుకుపోయారు. కాగా ప్రసాద్ అదృష్టవశాత్తు ప్రాణాల నుండి బయటపడగా అశోక్ గల్లంతయ్యారు. గల్లంతైన అశోక్ నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో మూడో సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థుల గల్లంతు విషయం తెలిసిన వెంటనే పాల్మన్ పేట గజ ఈతగాళ్లు సహా పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, మెరైన్ పోలీస్ లు.బోటు సహాయంతో ఈ సాయంత్రం 6 గంటల వరకు అశోక్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.అయినప్పటికీ అశోక్ ఆచూకీ దొరకలేదు.పాయకరావుపేట సీఐ అప్పన్న బాబు అవర్యంలో ఎస్సై పురుషోత్తం కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.సంఘటన స్థలాన్ని సందర్శించిన తహసిల్దార్ మహేశ్వరరావువిద్యార్థి అశోక్ సముద్రంలో గల్లంతు విషయం తెలిసిన స్థానిక తహసిల్దార్ ఎస్ ఏ మహేశ్వర రావు హుటా హుటిన పాల్మన్పేటలో గల సంఘటనా స్థలానికి తరలి వెళ్ళి పరిస్థితులను పర్యవేక్షించారు. విద్యార్థి గల్లంతు తీరు గురించి తహసిల్దార్ మహేశ్వర రావు అక్కడ ఉన్న పోలీసులను అడిగి తెలుసుకున్నారు.

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

**అనంతగిరి,ప్రభాతవార్త**

ఓ హత్య కేసులోని నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10వేల జరిమానా విధించిన చోడవరం కోర్టు.. అందుకు సంబంధించిన వివరాలను అరకు సీఐ హిమగిరి, ఎస్ఐ డి.శ్రీనివాసరావు సోమవారం వెల్లడించారు. 2017 తేదిన కొర్లపు లక్ష్మిని కోరిక తీర్చలని కంటా సూరిబాబు పదేపదే వేధించేవాడు. అందుకు ఆమె నిరాకరించడంతో పాటు జరిగిన విషయాన్ని ఆమె స్థానికులకు చెబుతుండగా వెనుకనుంచి వచ్చిన కంట సూరిబాబు కత్తి తీసుకుని లక్ష్మి కడుపుభాగంలోని పొడిచి హత్య చేశాడు. దీనిపై అప్పటి అరకు సీఐ సింహాద్రినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, నిందితుడిని ఆరెస్ట్ చేశారు. తరువాత అరకు సీఐ వెంకునాయుడు చార్జిషీట్ దాఖలు చేసి చేశారు. 24 మంది సాక్షులను విచారించిన కోర్టు.. చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జీ ఎమ్.హరినారయణ తుది తీర్పును సోమవారం వెల్లడించారు. కంట సూరిబాబును దోషిగా నిర్ధారించారు. సూరిబాబుకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటుగా రూ.100 జరిమానా విధిండమే కాకుండా జరిమానా చెల్లించని పక్షంలోని అదనంగా మరో రెండు నెలల కఠిన కారాగార శిక్ష విదించాలని తీర్పునిచ్చారు. సాక్షులను సకాలంలోని కోర్టులో హాజరప రచడంలోని సహకరించిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, అరకు సీఐ హిమగిరి, అనంతగిరి ఎస్ఐ శ్రీనివాసరావును చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎమ్. హరినారయణ అభినందించారు.

## స్వచ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ఉత్తమ అవార్డు అందుకున్న మోహన్

**మోతుగూడెం ప్రభాతవార్త**



అల్లూరిసీతా రామరాజు జిల్లా చింతూరు మండలంలోని మోతుగూడెం గ్రామపంచాయితీ లో స్వచ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను మంచిగా నిర్వహించినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి గుంపెనపల్లి మోహన్ కు ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా అవార్డు ను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వారి చేతుల మీదుగా జిల్లా కేంద్రం పాడేరు లో సోమవారం నాడు ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు.మోతుగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో అనేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించడం గత ఆరు నెలల క్రితం పోల్లూరు జలపాతం వద్ద సుమారు 20 వేల మంది గిరిజనులతో నిర్వహించే వనజాతరలో కార్యదర్శి గుంపెనపల్లి.మోహన్ పారిశుద్ధ్య పనీతీరు బేష్ అనేలా అధికారుల అందరు అభినందనలప్రశంశలు వ్యక్తం చేయటం హర్షించదగిన విషయమే! నేడు జిల్లా స్థాయి లో తనకు ఉత్తమ అవార్డు దక్కినందయకు అందరికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని జిల్లా కలెక్టర్ వారి ఉత్తమ పురస్కార అవార్డును తీసుకున్న నేను పంచాయతి అభివృద్ధి తో పాటు పారిశుధ్యపనితీరును మరంతా మెరుగు పరిచెలా పనిచేస్తానని అన్నారు. అవార్డు అందుకున్న మోహన్ ను మోతుగూడెం గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిదులు సర్పంచ్ ఆకెటి.సీతా,యంపిటీసి.వేగినాగేశ్వరరావు వార్డుమెంబర్లు పెరుమాళ్ళ దెవుడు.మల్లూరి.రమాదేవి పంచాయతి సిబ్బంది జెన్ కొ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన వారియర్స్ పారిశుధ్య కార్మికులే

**- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,అక్టోబర్ 6, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన జిల్లా స్వేచ్ఛంద్ర పారిశుధ్య అవార్డు ప్రధానం కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ మాట్లాడుతూ నిజమైన వారియర్స్ పారిశుధ్య కార్మికులేనని గ్రామాలలో పారిశుధ్య కార్మికుల వల్ల ప్రజలు ఆరోగ్యాంగా ఉంచడానికి పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి పారిశుధ్య కార్మికులు కాపాడే గొప్ప వారియర్స్ అని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్,రాష్ట్ర జానపద కళ చైర్మన్ వంపూరు గంగులయ్య, సెంట్రల్ కాఫీ బోర్డు సభ్యులు కూరసా ఉమా మహేశ్వరారావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..

**గూడెంకొత్తవీధి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

గూడెం కొత్త వీధి మండలం పెదవలస గ్రామం కాఫీ రైతులు నష్టపరిహారం చెల్లించాలంటూ నిరసన చేపట్టారు. ఎన్.హెచ్.516.ఈ చేపట్టిన రోడ్డు విస్తీర్ణంలో నష్టపోతున్న కాఫీ రైతులను ఆదుకుంటామని చెప్పి ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని కాఫీ రైతులు వాపోతున్నారు. "జై కిసాన్ జై ఆదివాసి" నినాదంతో కాఫీ రైతులు పెదవలస కూడలిలో నిరాహార దీక్ష చేపట్టారు. తక్షణమే కాఫీ రైతులకు అధికారులు ఇచ్చిన హామీని నెరవేర్చి నష్టపరిహారం చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని లేనిచో కలెక్టరేట్ ని ముట్టడిస్తామని కాఫీ రైతులు అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్త రమణ, కాఫీ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీసా హక్కులను పరిరక్షించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: పీసా కమిటీ సభ్యులు

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 6(ప్రభాతవార్త):**

మండల పేసా అధ్యక్షులు కొర్ర బలరాం అధ్యక్షతన గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో పేసా మండల కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రధానంగా పీసా ఎన్నికల అనంతరం ఏర్పడిన పరిస్థితులపై చర్చించబడింది.సభలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ,ఐదవ షెడ్యూల్ పరిధిలో పేసా నిబంధనల ప్రకారం ఎన్నికైనప్పటికీ,పేసా సభ్యులకు గ్రామసభలలోనూ, ప్రభుత్వ కార్యకలాపాలలోనూ అవసరమైన ప్రాధాన్యత లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పేసా



చట్టం ఉద్దేశించిన ప్రకారమే సభ్యులకు హక్కులు కల్పించాలని,వారిని అన్ని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములుగా భావించాలని వారు స్పష్టం చేశారు.ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) దృష్టికి తీసుకెళ్లాలని,ఇందుకోసం మండలంలోని అన్ని పీసా సభ్యులచే ఒక సమిష్టి వినతిపత్రం సమర్పించాలని సమావేశంలో నిర్ణయించారు.సభలో మండల గౌరవ అధ్యక్షులు గొర్లె వీర వెంకట్, ఉపాధ్యక్షులు కొర్ర భూపతి, ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, కోశాధికారి లకే రామచంద్రుడు,కార్యవర్గ సభ్యులు చిక్కుడు అశోక్, చెర్రీకి బాలరాజు,వంతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అవగాహన పెంచే దిశగా చర్చలు సాగాయి.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

**గూడెం కొత్త వీధి,అక్టోబర్ 6, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలోని గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయితీనీ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నిక కావడంతో సోమవారం పాడేరు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్,గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి అవార్డును స్వీకరించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా రింతాడ పంచాయతీ ఎన్నిక కావడంతో స్థానిక గ్రామ ప్రజలు, సచివాలయం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల మరింత అభివృద్ధికి ఆదికర్మ యోగి దోహదం

**రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఐదేళ్ల లోపు గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పనకు నిర్వహిస్తున్న ఆది కర్మ యోగి కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి సచివాలయం వద్ద సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన ఆదికర్మయోగి గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ రమణి మాట్లాడుతూ గ్రామాల్లో కావాల్సిన ప్రభుత్వ భవనాలు, రోడ్లు, డ్రైయన్లు, ఇలా ప్రతీ సమస్యను తెలుపాలన్నారు. అసమస్యల ప్రణాళికలను తయారు చేసి ఉన్నత స్థాయి అధికారులు ద్వారా ప్రభుత్వం దృష్టికి వెళ్తుందన్నారు. ఇదేళ్ల లోపు ఆ గ్రామాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి, వార్డు మెంబర్లు, టిడిపి నేతలు మరిచర్ల గోపి, అద్దేపల్లి చిన్నారావు, చెక్కా లోవరాజు,సచివాలయ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్‌వినగర్ పాలగడ్డ నిర్మాణానికి 18 కోట్ల నిధులు విడుదల

**- ఆర్‌అండ్‌బిఏ ఈ జయరాజ్**

**చింతపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త**



ఆర్ వి నగర్ పాలగడ్డ రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిందని స్థానిక ఆర్ అండ్ బి ఏ ఈ బి జయరాజు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆర్ వి నగర్ పాలగడ్డ అంతర్రాష్ట్ర రహదారి నిర్మాణానికి ప్రస్తుతం నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. 30 కిలోమీటర్ల మేర ఉన్న రహదారి నిర్మాణానికి 18 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నెలాఖరు నాటికి పనులు ప్రారంభిస్తామన్నారు ఇప్పటికే సీలేరు ప్రాంతంలో పనులు ప్రారంభించడం జరిగిందని నవంబర్లో వర్షాలు తగ్గుతాయని పనులను వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. తొలుత రాకపోకల అంతరాయం కలగకుండా గోతులను పూడ్చివేస్తామని అనంతరం తారు రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. జనవరి నాటికి రహదారి నిర్మాణాలు పూర్తి చేస్తామనిఆయన తెలిపారు.

## టిఏఆర్‌ఎల్‌పై ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ

**చింతపల్లి, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు సరైన స్థాయిలో బోధించడం(టి ఏ ఆర్ ఎల్) పై మూడు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కోర్స్ డైరెక్టర్ పి వి వి ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు తొలి విడత టి ఏ ఆర్ ఎల్ శిక్షణ ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో ఎం ఈ ఓ 2 పోవడం నాయుడు పరిశీలకుడు గోవిందరావు రిసోర్స్ పర్సనల్ కుడుముల వెంకటరమణ మునిస్వామి, బి సంజీవరావు, కె సంజీవరావు, కె మహేష్, నాయుడు, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జలగల గడ్డ గ్రామానికి రహదారి నిర్మాణానికి సర్వే

**చింతపల్లి అక్టోబర్ 6, ప్రభాతవార్త**



చింతపల్లి మండలం, లంబసింగి పంచాయితీ, జలగల గడ్డ గ్రామా రహదారి నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సర్వేను నిర్వహించారు. స్థానిక గిరిజనులు రహదారి సదుపాయం లేకపోవడం వల్ల పడుతున్న అవస్థలపై వారు సర్వే నిర్వహించారు. పక్కా గృహాలు ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ నిర్మాణ సామాగ్రి తరలించేందుకు మార్గం లేకపోవడంతో పనులు చేసుకోలేకపోతున్నామని మీకోసంలు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం గ్రామస్తులు అందజేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ జి ఆనందరావు ఆదేశాలతో సోమవారం రహదారి నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు సర్వేను నిర్వహించారు అయితే లంబసింగి జంక్షన్ గిరిజనులు రహదారి నిర్మాణానికి అభ్యంతరం తెలిపారు. తమ పట్టా భూముల్లో రహదారి నిర్మించేందుకు అనుమతించబోమని లంబసింగి జంక్షన్ ప్రజలు ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. అయితే తమ గ్రామానికి రహదారి నిర్మాణానికి సహకరించాలని జలగల గడ్డ గిరిజనులు విజ్ఞప్తి చేశారు. కాగా రహదారి నిర్మాణానికి లంబసింగి జంక్షన్ ప్రజలు అభ్యంతరం తెలిపిన విషయాన్ని తహసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్తామని టీ డబ్ల్యూ ఫర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు తెలిపారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడుగా శోభన్ బాబు ఏకగ్రీవ ఎన్నిక

**చింతపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



చింతపల్లి మండలం, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడుగా వంపురు శోభన్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామ సచివాలయ ఉద్యోగుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు అధ్యక్షునితోపాటు ఉపాధ్యక్షులుగా లింగేటి మోహన్, కార్యదర్శి కిముడు నవమోహన్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా సోనాయి లలిత, కోశాధికారిగా గూడెపు మనోహర్, సహాయ కోశాధికారిగా కినబరి పవన్ కుమార్, స్టీరింగ్ కమిటీగా బి సాయి భాను ప్రకాష్, రవీంద్రబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సచివాలయ ఉద్యోగులకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక పర్యటన

**చింతపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



మండలంలోని తాజంగి, లోతు గడ్డ, లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి విశ్వేశ్వర నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఆయన మండలం లో తాజంగి లోతు గడ్డ లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల నిల్వలను చూశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధులకు సక్రమంగా హాజరు కావాలని ఉద్యోగులందరూ ముఖ హాజరు ఉదయం 9 గంటలకు అలాగే సాయంత్రం నాలుగు గంటల తర్వాత వేయాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. రిఫరల్ సర్వీస్ మరియు అంబులెన్స్ నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఏమైనా సమస్యలు సిబ్బంది ద్వారా ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చునని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి లక్ష్మణ్, ఫార్మసీ ఆఫీసర్ ఎస్ సంజీవరాజు పాల్గొన్నారు.

## చట్టాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం

**రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త**

గంజాయి, పోక్సో చట్టాలపై ప్రజలకు రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ అవగాహన కల్పించారు. సోమవారం దూసరపాము గ్రామంలో సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన చట్టాలపై ఎస్. ఐ. ప్రజలకు వివరించారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలుపాలన్నారు. దొంగతనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## జిఎస్టి రేట్ల తగ్గుదలతో రైతుల ఆర్థిక అభివృద్ధి పెరుగుదల

### ఏపీ మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబర్ 6, ప్రభాతవార్త



జీఎస్టీ రేట్ల తగ్గింపు రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బంగార్రాజు అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం క్యాంపస్లో సోమవారం నియోజకవర్గస్థాయి రైతులకు జీఎస్టీ తగ్గింపు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారు రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో బంగారు రాజు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నాయని, రైతుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ప్రధానంగా రైతులు ఉపయోగించే వ్యవసాయ యంత్ర పరికరాలు, పురుగు మందులు తదితర వాటిపై 18 శాతం నుంచి ఐదు శాతానికి, మరికొన్ని వస్తువులపై 12 శాతం నుంచి ఐదు శాతానికి జీఎస్టీ పన్ను తగ్గించిన ఈ మార్పు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చిందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బంగార్రాజు సూచించారు. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. రైతులు ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో రైతుల ఆర్థిక స్థాయి పెరిగిందని రవి శేఖర్ వివరించారు. సువ్వాడ రవి శేఖర్ తోపాటు పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గేదెల గాయత్రి, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ భారతి, చీపురుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎన్ కోటేశ్వరరావు, ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, ఎంపీడీవో కేరామకృష్ణ రాజు, తాసిల్దార్ కే శ్రీకాంత్, డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాధ రావు, నాలుగు మండలాల మండల వ్యవసాయ శాఖ అధికారులు పి శ్రీలక్ష్మి, టి సంగీత, హైమావతి, నీలిమ, వ్యవసాయ విస్తరణ అధికారులు, పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

గరివిడి అక్టోబర్,6 ప్రభాతవార్త



ఆరోగ్య వంతమైన సమాజానికి మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ గరివిడి శాఖ ప్రాజెక్టు అధికారి ఎన్ ఆరుద్ర అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ కార్యక్రమంలో భాగంగా మండలం లోని నడిపేనపేటలో జరిగిన ప్రజా అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యంపై గ్రామస్థులకు ఆమె అవగాహన కల్పించారు. చిన్నారి తల్లితండ్రులుతో సమావేశ మైన ఆమె ప్రీ స్కూల్ ప్రాధాన్యతను వివరించారు. ఆటపాట లతో విద్య అందించే అంగన్వాడీ బడి ప్రాము ఖ్యతను ఆమె చెప్పారు. తల్లి బిడ్డకు అందించే ఆహారంపై పలు సూచనలు చేశారు.మహిళలు ఆరోగ్యంతోనే సమాజం, కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మల్లాజ్యోషుల జ్యోతి, భారతి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో ప్రమాదంలో యువకుడు మృతి

గరివిడి అక్టోబర్,6 ప్రభాతవార్త



మండలంలోని తోంద్రంగి గ్రామానికి చెందిన పెనుమజ్జి కుమార్(25) అనే యువకుడు ఆటో ప్రమాదంలో మృత్యు వాత పడ్డాడు. తమగ్రామంలో ఒకరు ఇంటి నిర్మాణానికి గాను, గ్రామానికి ఇనుప లోడుతో వచ్చిన ఆటో ఇసుక మట్టిలో కూరుకుపోయిన సందర్భంగా ఆటోను ముందుకు తోసే ప్రయత్నంలో ఆటో ఒక్కసారిగా కుమార్ పై పడింది. ఇనుము లోడుతో ఉన్న ఆటో యువకుడుపై పడటంతో యువకుడు తీవ్ర గాయాలకు గురయ్యారు. క్షతగాత్రుడైన యువకుడుని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికి యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కేసుని గరివిడి ఏఎస్ఐటిఎస్ఎన్ రాజు దర్యాప్తు చేస్తున్నారు.

## జిఎస్టి తగ్గించడం వలన రైతులకు మేలు

### ఎంపిపి చొక్కాపు లక్ష్మణ్ రావు

రామభద్రపురం, అక్టోబర్,6 ప్రభాతవార్త



ఎంపీపీ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జీఎస్టీ2.0 కరపత్రాలను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి జీఎస్టీ రేట్లు తగ్గడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు. సెప్టెంబర్ 25వ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు పలుదపాలలో జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేశారు. ఎంపీడీవో రత్నం, డిప్యూటీ ఎంపీడీవోసన్యాసి రావు, ఏవో అమర శివ ఎంఈఓ-1తిరుమల ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జెడ్పీ చైర్పర్సన్

విజయనగరం, అక్టోబర్ 6 ప్రభాతవార్త



సోమవారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారిని ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), అయన సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొని పైడితల్లి అమ్మవారిని దర్శించి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయ పండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేద పండితులచే ప్రత్యేక పూజలు జరిపి, వారి అశ్వీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు, విజయ నగరం జిల్లా ప్రజల ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## 1998 ఎంటీఎస్ టీచర్స్ విజ్ఞాపన దీక్షను విజయవంతం చేద్దాం..

సాలూరు అక్టోబర్ 6 ప్రభాతవార్త



ఈనెల 11న విజయవాడలో ఎంటీఎస్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరపతలపెట్టిన విజ్ఞాపన దీక్షను విజయవంతం చేయాలని 1998ఎంటీఎస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొల్లి.రామకృష్ణ పిలుపునిచ్చారు.అందులో భాగంగా చౌక్ వద్ద విజ్ఞాపన దీక్ష పేరుతో రాష్ట్రంలోని ఎంటీఎస్ టీచర్స్ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తమ న్యాయమైన డిమాండ్లను తీసుకువెళ్లాలని రాష్ట్ర యూనియన్ నిర్ణయించిందని సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు.ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో 25 ఏళ్ల సర్వీస్ కోల్పోయామని,అన్ని అర్హతలున్నా తమకు గతప్రభుత్వం మినిమం టైం స్కేల్ ప్రాతిపదికన ఉద్యోగాలు ఇచ్చిందన్నారు.అలాగే ఏడాదిలో 11నెలలకే జీతాలు చెల్లిస్తున్నారని దీని వలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అంతేకాకుండా ఇప్పటికైనా తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేసి, 12నెలల జీతం చెల్లించడంతో పాటుగా రిటైర్మెంట్ ఏజ్ 62ఏళ్లకు పెంచాలన్న తదితర డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.అందువలన రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 1998 ఎంటీఎస్ టీచర్స్ శాంతియుతంగా జరుగనున్న విజ్ఞాపన దీక్ష కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతులకు అండగా నిలవాలి : ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,అక్టోబర్6,ప్రభాతవార్త



పీఏసీఎస్ ఛైర్మన్ పదవి చేపట్టిన వారంతా రైతులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సోమవారం ఎస్.కోట పరిధిలో ఒక ఫంక్షన్ హాల్లో జరిగిన ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన జీఎస్ నాయుడు, డైరెక్టర్లు గెదెల శ్రీను,వబ్బిన గౌరీశ్వరిని ఎమ్మెల్యే కోళ్ల అభినందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్,ఎస్.కోట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ,కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డ్స్ అందజేసిన విశ్రాంత ఎచ్ఎం

లక్కవరపుకోట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో ఎచ్ఎంగా పని చేసి పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు బాదిరెడ్డి సత్య సముద్రం జడ్పీ హైస్కూల్ పరిసర ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గుర్తింపు కార్డులు తయారు చేయించి సోమవారం కొట్యాడ సర్పంచ్ ఇతర నాయకులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అందజేశారు. సుమారు 400 గుర్తింపు కార్డులు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు. జడ్పీ హైస్కూల్ కొట్యాడ ప్రస్తుత ఎచ్ఎం జామి అప్పలనాయుడు ఇతర ఉపాధ్యాయులు వైసీపీ నాయకులు కొట్యాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటాది : జిల్లా ఇంచార్జి మంత్రి అచ్చన్నాయుడు

కురుపాం,అక్టోబర్6 ప్రభాతవార్త



గురుకుల పాఠశాలలో బాధిత విద్యార్థినిల కుటుంబాలకు అన్ని విధాల అడ్డాగా ప్రభుత్వము ఉంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అన్నారు. సోమవారం కురుపాం లో గల గురుకుల పాఠశాలను కళాకారులను పరిశీలించారు. బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తూ ఆదర్శ గురుకుల పాఠశాల, కళాశాలగా తీర్చిదిద్దుతామని ఇన్చార్జి మంత్రి కింజరపు అచ్చన్నాయుడు అన్నారు.. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావుకు, గిరిజన సంక్షేమ అధికారులకు విద్యార్థులు అస్వస్థతకు గల కారణాలు అడిగి తెలుసుకుని సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారనిన్నారు. అయితే విద్యార్థులకు దసరా సెలవులు సమయంలో ఇలా జరగడంతో విద్యార్థులందరూ వారి గ్రామాలకు వెళ్లడంతో కొంత ఇబ్బందికరం అయ్యింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై కలెక్టర్ ద్వారా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామనిన్నారు. విద్యార్థులు అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని అన్నారు.వాటర్ శాంపిల్ కూడా విజయవాడ పంపించామని ఎలా విద్యార్థులకు వ్యాప్తి చెందిందో రెండు రోజుల్లో నివేదిక వస్తుందనిన్నారు. అంతేకాకుండా ఆహారం వల్ల ఏమైనా వ్యాప్తి చెందిందా అనేదానికి కూడా ప్రత్యేక బృందాలు వేసామనిన్నారు. ఆ నివేదికలు వచ్చిన తర్వాత దీనిని కేస్ట్ రెడీగా తీసుకొని రాష్ట్రంలో ఎక్కడా కూడా ఇటువంటి సంఘటన పునరావతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.సరైనటువంటి మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అంతేకాకుండా ఉపాధ్యాయులు సిబ్బంది ఉండడానికి కూడా కనీసం సౌకర్యాలు లేకుండా ఉన్నాయనిన్నారు. నాబార్డు నిధులు కింద మంజూరైనటువంటి అదనపు భవనాలకు ఉన్న అలాగే ఉన్నాయని అంతేకాకుండా కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు కూడా సరిపడిన అన్ని లేవని గత ప్రభుత్వ హయం లో ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినటువంటి ఒక డిప్యూటీ సీఎం పాఠశాల సమస్యలను అప్పుడు అభివృద్ధి చేయడం మానేసి ఇప్పుడు ఎత్తిచూపడం ఎంతవరకు సమంజసము వారికే విడిచిపెడుతున్నాను. తప్ప రాజకీయం చేయడం లేదని అన్నారు.విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరచర్ల వీరేశ్ చంద్ర దేవ్, ఇంజనీరింగ్, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## చలో విజయవాడకు పయనం.. ఆర్థిక బకాయిలు చెల్లించకపోతే పోరుబాటను ఉధృతం చేస్తాం..

రామభద్రపురం, అక్టోబర్,6 ప్రభాతవార్త




ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో విజయవాడ ...పోరుబాట రాష్ట్ర స్థాయి ధర్నాకు రామభద్రపురం మండలం నుండి 10 మంది ఉపాధ్యాయులు ప్రయాణమయ్యారు. వీరికి ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు జె సిరాజు, మండల నాయకులు బొప్పే రవికుమార్, శర్మ, కృష్ణంనాయుడు, రామభద్రపురం బస్ కాంప్లెక్స్లో వారికి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులు రోడ్డుమీదకువచ్చి ధర్నాలు చేయటానికి ప్రభుత్వమే కారణమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.కనుకనే ఉపాధ్యాయులు పోరుబాట పట్టేరన్నారు. ఆర్థిక బకాయిలు తీర్చకపోతే పోరుబాట తీవ్రతరం చేస్తామన్నారు.

## జ్యామెట్రీ పార్క్ ప్రాజెక్ట్ - బెస్ట్ గణిత ప్రాజెక్ట్ అవార్డు.. జరజాపు పేట విద్యార్థుల ప్రతిభ

నెల్లిమర్ల, అక్టోబర్ 6, ప్రభాతవార్త



విజయనగరం ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లో నగర పంచాయతీ పరిధిలోని జరజాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన "జ్యామెట్రీ పార్క్" ప్రాజెక్ట్ గణిత విభాగంలో ఉత్తమ ప్రాజెక్ట్గా ఎంపికైంది.ఈ ప్రాజెక్ట్ను 8వ తరగతి విద్యార్థులు మిథిలేష్, తరుణ్ లతో రూపొందించి ప్రదర్శించారు. వీరికి గణిత ఉపాధ్యాయుడు శివకు బంగారయ్య గైడ్ టీచర్ గా వ్యవహరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులు ఆడుతూ పాడుతూ గణితాన్ని నేర్చుకునే వాతావరణం కలుగుతుంది. త్రిభుజాలు, వృత్తాలు, కోణాలు, ఘనాలు వంటి ఆకారాలను మోడల్స్ రూపంలో ప్రదర్శించారు. సమస్యల పరిష్కారం, సృజనాత్మక ఆలోచన, సమూహ సహకారం పెంపొందించే క్రియాత్మక విధానం అలవడుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులు గణితాన్ని పుస్తకాలలో కాకుండా ప్రత్యక్ష అనుభవం ద్వారా సులభంగా నేర్చుకునే అవకాశాన్ని అందించారని న్యాయ నిర్ణేతలు ప్రశంసించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జరజాపుపేటకి ఈ విజయం ప్రతిష్ఠాత్మక ఘనతను తెచ్చిపెట్టింది. ప్రాజెక్టు ప్రదర్శించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.

## గురుకుల పాఠశాలను పరిశీలించిన మెజిస్ట్రేట్

కురుపాం, అక్టోబర్6 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలను సోమవారం కురుపాం జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. సౌమ్య జోస్ఫిన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల గల కిచెన్, విద్యార్థులు ఉంటున్న తరగతి గదులు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి విజయలక్ష్మితో మాట్లాడి విద్యార్థులు అనారోగ్యం బారిన పడి మృతి చెందడానికి గల కారణాలను ప్రస్తుతం వైద్యం పొందుతున్న విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం మరియు పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

## టీకాలు వేయించుకొని పశుసంపదను కాపాడుకోవాలి : పశు వైద్యాధికారిణి గాయత్రి

వేపాడ, అక్టోబర్ 6, ప్రభాతవార్త



వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున పశువులకు వ్యాధులు రాకుండా టీకాలు వేయించుకొని పశు సంపదను కాపాడుకోవాలని మండల పశువైద్యాధికారిని డాక్టర్ కోరాడ గాయత్రి కోరారు. సోమవారం మండలంలోని కృష్ణారాయుడుపేట గ్రామంలో పశు ఆరోగ్య, గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సిహెచ్ ముసలి నాయుడు ( బాల బాబు), పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## గోల్డ్ స్టార్ట్ జంక్షన్లో షాప్ల అక్రమ కూల్చి వేతపై పోలీసుకు ఫిర్యాదు చేసిన షాప్ యజమాని

లక్కవరపుకోట,అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలం లోని జమ్మదేవి పేట పంచాయతీ పరిధి గోల్డ్ స్టార్ట్ జంక్షన్ వద్ద సోమవారం ఉదయం సినీ పక్కీ లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీ లతో వచ్చి జంక్షన్ లోని కొన్ని షాప్లను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా లోపల మనుషులు వున్నా వారిని పట్టించు కోకుండా మొత్తం షాప్ లను ద్వాంసం చేశారు విషయం తెలుసు కున్న షాప్ యజమాని ఆర్ జి పేట గ్రామ వాసి అయిన క్రిష్టమ్మ దొర అతని కుటుంబ సభ్యులు హుటా హుటిన షాప్ల దగ్గరకు వచ్చి విషయాన్ని పోలీస్లకు తెలుపగా ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో సంఘటన స్థలంకి చేరుకున్నారు దానితో ఎవరైతే షాప్లను దగ్గర ఉండి జేసిబితో కూల్చి వేసారో వారు అక్కడ నుంచి పరుగులు పెట్టారు పోలీసులు అలాగే అక్కడ వున్నా వారు పారి పోతున్న వారిలో కొందరిని పట్టుకొని పోలీస్లకు అప్పగించారు. స్థల వివాదం కారణంగా ఇతర ప్రాంతాల నుంచి రెల్లి కులస్తులను తెప్పించి షాపులను ఎటువంటి సమాచారం లేకుండా దౌర్జన్యంగా కూల్చి వేయడం జరిగింది అని పోలీసులు వెంటనే వచ్చి ఉండక పోతే తమను కూడా కొట్టడమో చంపడమో చేసి వుండే వారుఅని షాప్లు వున్నా భూమి యాజమాని క్రిష్టమ్మ దొర తెలిపారు. ఈ స్థలం 1969 లో కొనుగోలు చేసామని కోర్ట్ ద్వారా అన్ని హక్కులు పొందాము అని అయినా తమ గ్రామంకి చెందిన అప్పన్న దొర రాము అనే వారు ఈ స్థలం మాది అంటూ అనవసరం గా తమతో గొడవలు పడుతూ ఇలాంటి దౌర్జన్యాలు చేస్తున్నారు అని కృష్ణమ్మ దొర విలేకర్ల వద్ద తమ భాదను తెలిపారు. 2015లో ఇలాంటి దౌర్జన్యం చేయబోతే అప్పుడు పోలిసుల ద్వారా అడ్డుకున్నామని ఇప్పటికి వారి దగ్గర ఎటువంటి భూమి పత్రాలు లేక పోయిన మరల ఇప్పుడు ఇలా రౌడీలు గుండాల ద్వారా ఈ భూమిని అన్యాయంగా లాక్కోవాలని చూస్తున్నారు అని పోలీస్లకు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు షాప్ యజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు ధర్యప్తు చేస్తున్నామని కేసు నమోదు చేసిన ఆనంతరం నిందితులను అదుపులోకి తీసుకుంటామన ఏ ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు ఎటువంటి సమాచారం లేకుండా షాప్లు కూల్చి వేయడంతో షాప్లో సామానులు విలువైన మెషిన్లు పాడయి పోవడంతో అద్దెకు వున్నా దుకాణధార్లు కన్నీళ్లు పెట్టుకోవడం చూపరులను కలచి వేసింది భూమి కోసం ఇద్దరు వ్యక్తులు మధ్యలో ఇలాంటి పేదలు నష్టపోయారు.

## భక్తుల రాకపోకలకు, దర్శనానికి ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విజయనగరం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

శ్రీపైడితల్లి అమ్మవారు సిరిమాను పండగ సందర్భంగా సోమవారం జరుగుతున్న తోలేల్లు ఉత్సవాలు మరియు మంగళవారం సిరిమాను ఉత్సవం ప్రజలందరూ దర్శనం చేసుకోవడానికి, సులభంగా వెళ్లి రావటానికి వీలుగా బార్కేడింగ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఎస్పి ఏ.ఆర్.దామోదర్తో కలిసి కోట వద్ద నుండి అమ్మవారి గుడి వెనుక భాగాలలో, అంబటి సత్రం కూడలి వరకు పరిశీలించారు. ఏర్పాటు చేస్తున్న బారికేడ్ల ఎత్తును, వాటి పటిష్టతను పరిశీలించారు. ఆర్అండ్బి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10:30 గంటలకు సిరిమాను రథం హుకుంపేటలో బయలుదేరి అమ్మవారి గుడి చేరుకోవాలని, అక్కడ రథం ఏర్పాట్లను పూర్తి చేసి మూడు గంటలకు సిరిమాను ప్రారంభించాలని సూచించారు.ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ సామాన్య భక్తులందరికీ సులభ దర్శనం కలిగే విధంగా 2,600 మందితో ఏర్పాటు చేశామని, ప్రజలకు సుఖ దర్శనం కలిగే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని, పక్కన ఉన్న పాడు పడిన భవనాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎటువంటి అవరోధాలు లేకుండా సిరిమాను సాఫీగా తిరిగే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.ఈ పర్యటనలో ఏఎస్పీలు, సౌమ్యలత, షహబాజ్ అహ్మద్, దేవదాయ శాఖ ఏసీ శిరీష, ఆర్డీవో కీర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం
శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన తేదీలు

| | |
|---|---|
| తే॥ 06-10-2025 దీ | తొలేళ్ళు ఉత్సవము |
| తే॥ 07-10-2025 దీ | సిరిమాను ఉత్సవము |
| తే॥ 14-10-2025 దీ | తెప్పోత్సవము |
| తే॥ 21-10-2025 దీ | ఉయ్యాలకంబాల ఉత్సవము |
| తే॥ 22-10-2025 దీ | చండీహోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణ (వనంగుడి వద్ద) |

శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం

| | |
|---|---|
| 1. రూ. 5,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 10 మందికి అన్నదానం |
| 2. రూ. 2,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 4 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 2 మందికి అన్నదానం |
| 4. రూ. 200/- లు చెల్లించి వారములో ఒక రోజున | 4 మందికి అన్నదానం |
| 5. రూ. 100/- లు చెల్లించి వారములో ఒక రోజున | 2 మందికి అన్నదానం |

విరాళములు స్వయముగా గాని, మనియార్డరు / బ్యాంకు డి.డి. ద్వారా శ్రీ కార్యనిర్వహణాధికారి, శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం విజయనగరం వారి పేరునగాని ఆన్లైన్ (కెనరా బ్యాంకు అకౌంట్ నెం. 35812200022986, IFSC Code - CNRB 0013581, ద్వారా కానీచెల్లించి రశీదు పొందవచ్చును.
గమనిక : రూ. 5,116/- లు లేదా అంతకంటే ఎక్కువ విరాళము చెల్లించినవారికి 10 సం॥ల వరకు మాత్రమే అన్నదానం ఇంటిమేషన్లు పంపబడును.
గమనిక : ఆన్లైన్ ద్వారా పై పూజలు చేయించుకొనుటకు గాను భక్తులు aptemples.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా గాని లేదా HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744 కు పై రుసుము చెల్లించి, శ్రీ పైడితల్లి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది.
ఈ-హుండీ చెల్లింపు కొరకు : aptemples.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా గానీ లేదా Union Bank A/cNo. 060910100027235 IFSC Code: UBIN 0806099 కు చెల్లించవలసినదిగా కోరడమైనది.
ఈ-డొనేషన్ చెల్లింపు కొరకు : aptemples.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా గానీ HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744కు చెల్లించవలసినదిగా కోరడమైనది.
గౌ॥ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గారు అనువంశిక ధర్మకర్త మరియు చైర్మన్
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ శుభాకాంక్షలు
ద్వారపూడి గ్రామ పురప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
వెన్న శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, ద్వారపూడి గ్రామం, విజయనగరం.

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
శ్రీ సాయి సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్
ఆర్.టి.సి.కాంప్లెక్స్ దరి, ఎల్.టి.బి.రోడ్, విజయనగరం.
ఫోన్: 08922 - 221234, 225723
డా॥ ఎ.శ్రీరామమూర్తి
M.S (Ortho)
ఎముకలు, కీళ్ళనరములు & పోలియో వ్యాధి నిపుణులు
ఎన్టిఆర్ వైద్యసేవ ద్వారా ఆపరేషన్లు చేయబడును

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
Dr. K.N.మూర్తి
కంటి వైద్యనిపుణులు M.S.,D.O
Specialisation - IOL Surgery
సంప్రదించు వేళలు :
ఉ॥ 9గం॥ల నుండి మ॥ 1గం॥ వరకు RTC Complex ఎదురుగా, విజయనగరం.
సా॥ 5గం॥ల నుండి రా॥ 9గం॥ల వరకు తిరుమల కంటి ఆసుపత్రి, మూడులాంతర్ల దరి, విజయనగరం.
08922 229664, Cell: 8499951664

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
ఎన్టిఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడును
శంకర్ ఆర్థోపెడిక్ & ఫిజియోథెరపి క్లినిక్
డా॥ ఎం.శంకరరావు M.S.(Ortho)
జిడ్డువారి వీధి, విజయనగరం
ఫోన్: 08922 232227, 9440192848

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విజయనగరం జిల్లా భక్త జనకోటికి, తోటి సిబ్బందికి శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
రాజేష్ SBS సెంటర్
(కిరాణా, ఫ్యాన్సీ & స్టోర్స్)
షాపు నెం. 77, మున్సిపల్ కాంప్లెక్స్, విజయనగరం. ఫోన్: 233751(S)

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
MVGR COLLEGE OF ENGG (A)
810 Job Offers 90% PLACEMENTS FOR B.TECH
77 Companies IT-37, CORE-40
5.2 Lakhs AVG. PACKAGE
SVK Sathvik CSE 25 LPA CATALOG
Sk Azeem Pasha CSE 25 LPA CATALOG
Pyla Sowmya IT 20 LPA Pennant Tech
SVS Sathish CSE 20 LPA Pennant Tech
62 All India Ranks GATE - 2025
10 < 1000 AIR GATE - 2025
21 < 3000 AIR GATE - 2025
N.T Manikantha AIR XE 60
A Rakesh AIR EC 73
D Naveen AIR IN 272
M Vinodh AIR XE 280
Industry-Focused Trainings
- GOOGLE Developer Group
- Amazon Web Services (AWS) Academy
- CISCO Networking Academy
- SALESFORCE J2E
- SERVICE NOW
- Society for Automotive Engineers (SAE) Club
- EDUSKILLS Academy
- SWETCHA AP Learning Center - MVGR
- Central Tool Room & Training Centre (CTTC)
Programs offered - Course Code
- Computer Science & Engineering - CSE
- CSE (AI & ML) - CSM
- CSE (Data Science) - CSD
- CSE (IoT, Cyber-security & BCT) - CIC
- Computer Science & IT - CIT
- Information Technology - INF
- Electronics & Communication Engineering - ECE
- Electrical & Electronics Engineering - EEE
- Mechanical Engineering - MECH
- Chemical Engineering - CHEM
- Civil Engineering - CIVIL
- M.TECH (Structural Engg) & MBA
MVGR COLLEGE OF ENGG (A)
Vijayaram nagar Campus
Chintalavalasa, VZM, AP
EAPCET CODE MVGR
Separate Hostels for Boys & Girls, Transport facilities
8639457769 / 9502092248 / 9440018657

6-10-TERA PAGE 8.qxd:6-10-TERA PAGE 8.qxd 1/1/02 6:13 AM Page 1



తెర

# 2025లోనే హైయెస్ట్ గ్రాసింగ్ మూవీ..!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన అవైటెడ్ చిత్రం 'ఓజి". మన తెలుగు సినిమా నుంచి ఎలాంటి ఓపెనింగ్స్ అందుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఒక్క సరైన సినిమా పడితే పవర్ స్టార్ పవర్ ఏంటో చూపించిన సినిమా ఇది. ఇలా 150 కోట్లకి పైగా ఓపెనింగ్స్ తో మొదలైన మోత ఇపుడు టాలీవుడ్‌లో ఈ ఏడాది హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచి దుమ్ము లేపింది. దీనితో ఓజి చిత్రం భారీ గ్రాసర్ గా ఇప్పుడు నిలిచింది అని చెప్పాలి. ఈ ఏడాదిలో తెలుగు నుంచి బిగ్గెస్ట్ గ్రాసర్ గా 303 కోట్లకి పైగా గ్రాస్ తో వెంకీ మామ సంక్రాంతికి వస్తున్నాం నిలిచింది.

మరి దానిని క్రాస్ చేసి ఓజి సరికొత్త గ్రాసర్ గా నిలిచి అదరగొట్టింది అని మేకర్స్ నుంచి వచ్చిన అప్డేట్ తో కన్ఫర్మ్ అయ్యింది. లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ ఓజీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రెస్పాన్స్ అందుకుందో అందరికీ తెలిసిందే.

పవర్ స్టార్‌ను ఎలాగైతే చూడాలని అభిమానులు కోరుకున్నారో అలాగే చూపెట్టాడు దర్శకుడు సుజీత్. ఇక ఓజీతో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీ సృష్టించాడు పవన్ కళ్యాణ్.

11 రోజుల ముగిసే సరికి ఈ మూవీ వరల్డ్‌వైడ్‌గా ఏకంగా రూ.308 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు కలెక్ట్ చేసినట్లు మేకర్స్ తాజాగా వెల్లడించారు. దీంతో ఈ సినిమా రూ.300 కోట్ల క్లబ్‌లోకి అధికారికంగా ఎంట్రీ ఇచ్చింది. ఈ వసూళ్లతో 2025లోనే హైయెస్ట్ గ్రాసింగ్ తెలుగు సినిమాగా ఓజీ సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది.

పవన్ పవర్‌ఫుల్ యాక్షన్‌కు థమన్ సాలిడ్ సంగీతం అండగా నిలిచింది. ఇమ్రాన్ హష్మి, ప్రియాంక మోహన్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్ తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రొడ్యూస్ చేశారు .

# 'రాజాసాబ్' ట్రైలర్‌కు బ్లాక్‌బస్టర్ రెస్పాన్స్


ప్రభాస్

రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" ట్రైలర్ కు బ్లాక్ బస్టర్ రెస్పాన్స్, ఇక మిగిలింది బాక్సాఫీస్ రికార్డ్స్ వేటే ంబల్ స్టార్ ప్రభాస్ భారీ పాన్ ఇండియా మూవీ "రాజా సాబ్" ట్రైలర్ రీసెంట్‌గా రిలీజై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ సినిమా మీద అప్పటికే స్కై రేంజ్ ఎక్స్ పెక్టేషన్స్ ఉండగా..ట్రైలర్ రిలీజ్ తర్వాత ఈ అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. ట్రైలర్‌లో రెండు డిఫరెంట్ షేడ్స్ లో ప్రభాస్ కనిపించిన తీరు రెబల్ ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. టెర్రిఫిక్ రాజా సాబ్ క్యారెక్టర్ తో పాటు వింటేజ్‌లుక్‌లో ప్రభాస్ వెర్సటైల్‌గా కనిపించి ఆకట్టుకున్నారు. రాజా సాబ్ ట్రైలర్‌లో కనిపించిన వరల్డ్ క్లాస్ మేకింగ్ క్వాలిటీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ స్టాండర్డ్స్ ను చూపించింది. దర్శకుడు మారుతి ప్రభాస్ తో వన్స్ ఇన్ ఎ లైఫ్ టైమ్ అనిపించే సినిమా రూపొందించినట్లు రాజా సాబ్ ట్రైలర్ ప్రూవ్ చేస్తోంది. తనకు ఇష్టమైన రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో తన ఫేవరేట్ హీరో ప్రభాస్ ను మారుతి వెర్సటైల్‌గా చూపించారు. తమన్ బీజీఎంలోని వేరియేషన్స్ రాజా సాబ్ ట్రైలర్ కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. ముగ్గురు హీరోయిన్స్ మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ రాజాసాబ్‌కు కావాల్సినంత గ్లామర్ ను యాడ్ చేస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి9న థియేటర్స్ లోకి రాబోతున్న రాజా సాబ్ కోసం టాలీవుడ్ బాక్సాఫీస్ ఎదురుచూస్తోంది. ప్రేక్షకులతో పాటు ట్రేడ్ వర్గాల్లోనూ రాజా సాబ్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు రాజాసాబ్ ను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేందుకు వెయిట్ చేస్తున్నారు .



# డైట్ పై రాశి ఖన్నా క్రేజీ కామెంట్స్ !

గ్లామర్ హీరోయిన్ రాశిఖన్నా తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పింది. ముఖ్యంగా తాను గతంలో లావు ఉండేదాన్ని అని ఆమె తెలిపింది. ఈ విషయం గురించి రాశిఖన్నా ఇంకా మాట్లాడుతూ.,చిన్నప్పట్నుంచి నాకు ఫుడ్ అంటే ఇష్టం. పరాఠా, మఖాన్ బాగా తినేదాన్ని. అందుకే లావుగా ఉండేదాన్ని. సినిమాల్లోకి వచ్చిన తర్వాత స్క్రీన్‌పై అందంగా కనిపించాలి. మొదట్లో నాకు ఇది అర్థం కాలేదు. ఆ తర్వాత అర్థమైంది అని రాశి ఖన్నా తెలిపింది. రాశి ఖన్నా ఈ విషయం గురించి ఇంకా మాట్లాడుతూ, నాకు నేనే లావుగా కనిపించాను. తగ్గాలని నిర్ణయించుకున్నాను. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మెల్లగా తగ్గాలనుకున్నాను. జిమ్ కు వెళ్లడం ప్రారంభించాను. ఇప్పుడు నా జీవితంలో జిమ్ ఓ భాగమైపోయింది. ఐతే, స్లిమ్ గా మారే క్రమంలో నేను డైట్ మార్చలేదు. చిన్నప్పట్నుంచి ఏవి తింటున్నానో, వాటినే ఇప్పుడు కూడా తింటున్నానని, కానీ అన్నీ కొంచెం కొంచెం తింటున్నానని రాశి ఖన్నా చెప్పుకొచ్చింది.

# 'వాషింగ్టన్ సుందర్' తొలిసాంగ్ రిలీజ్



సెన్సేషనల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా 'వాషింగ్టన్ సుందర్' తొలిసాంగ్ రిలీజ్ సత్య వినుగొండ, అనుశ్రీ, శీతల్ భట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'వాషింగ్టన్ సుందర్' యస్.యస్. మూవీ కార్పొరేషన్ బ్యానర్ పై బిపేట ప్రేమ్ కుమార్ సమర్పణలో నిర్మిస్తున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సిద్ధపడుతున్నారు. సత్య వినుగొండ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందన్ రాజ్ బొబ్బిలి చక్కటి సంగీతాన్ని అందించారు. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మొదటి సాంగ్‌ని సెన్సేషనల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు సత్య వినుగొండ మాట్లాడుతూ, చిన్నప్పుడు తన సొంత ఊరును వదిలిపెట్టి పారిపోయిన కుర్రాడు మళ్లీ 15 ఏళ్ల తర్వాత ఆ ఊరికి ఎందుకొచ్చాడు? వచ్చిన ఆ కుర్రాడు ఆ ఊరికి ఏం చేశాడు? మళ్లీ తన సొంత ఊరును వదిలి హైదరాబాద్‌కు ఎందుకు వెళ్ళిపోయాడు? అనేదే 'వాషింగ్టన్ సుందర్' సినిమా కథ. ఈ సినిమాకి ప్రధానంగా సంగీతం హై లైట్ కానుంది. నందన్ రాజ్ బొబ్బిలి చక్కని సంగీతాన్ని అందించారు. ఈ చిత్రంలో నటించిన చక్కటి నటీనటులు అందరూ తమా తమ పాత్రల్ని సమర్థవంతంగా పోషించారు. సినిమా ఆద్యంతం హాయిగా సాగుతూ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుంది. ఈ 'వాషింగ్టన్ సుందర్'. పక్కాగా మాస్‌తో మేళవించిన చక్కటి ఎంటర్ టైనర్ అని చెప్పొచ్చు. నిర్మాణానంతర పనులన్నీ పూర్తి చేసుకొని అతిత్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అని తెలిపారు. ఈ సినిమాకి డీఓపీ : మధు బసిరెడ్డి, శ్రీనివాస్ విన్నకోట, ఎడిటర్ : మేనగ శ్రీను, కోరియోగ్రఫీ : గణేష్ మాస్టర్, ఫైట్స్ : నందూ, డిఐ : యమ్ బి ప్రకాష్. 5.1 కాలీఎస్.ఆర్ అశోక్, సహ నిర్మాతలు : అంజయ్య దన్నారం, జీవన్ రెడ్డి పోతులూరి, అనిల్‌కుమార్ గుజ్జరి.

# సూర్యతేజ బర్త్ డే రోజు 'మన ఊరి ప్రేమాయణం' లోగో లాంచ్

టాలీవుడ్ హీరోవిక్టరీ వెంకటేష్ వీరాభిమాని అయిన సూర్యతేజ పసుపులేటి కథానాయకుడిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలోకి కెరటంలా దూసుకొస్తున్నారు. ఆయన హీరోగా స్వీయ నిర్మాణ దర్శకత్వంలో 'మన ఊరి ప్రేమయాణం' అనే చిత్రం తెరకెక్కుతోంది. అలమేలుమంగమ్మసమర్పణలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన టైటిల్,లోగోని హీరో సూర్యతేజ పసుపులేటి జన్మదినోత్సవం సందర్భంగా ఫిలిం ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రఖ్యాత సీనియర్ నటుడు సుమన్ లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిర్మాత కె.ఎన్ రాజు, డీఓపీ ఎడిటర్ ఉదయ్‌కుమార్ జి. ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ మూవీ టీమ్ తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సూర్యతేజ పసుపులేటి మాట్లాడుతూ, 'మన ఊరి ప్రేమయాణం' ఓ చక్కటి ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా రూపొందింది. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించే అంశాలు ఈ చిత్రంలో ప్రేక్షకులకు కనువిందు చేయనున్నాయి. నా జన్మదినోత్సవం సందర్భంగా ఫిలిం ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రఖ్యాత సీనియర్ నటుడు హీరో సుమన్ టైటిల్, లోగోని లాంఛ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే నిర్మాతలుకె.ఎన్‌రాజు, రామ సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించడం మరచిపోలేను. హీరోగా వస్తున్న నన్ను ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపకుంటున్నాను. ఇక సినిమా విషయానికొస్తే. ఇంటిల్లిపాదినీ ఆకట్టుకునే చిత్రమిది. పూర్తి వినోదాత్మకంగా సాగే ఈ చిత్రంలో నటించిన ప్రతి ఒక్కరూ తమతమ పాత్రలకు పూర్తిన్యాయం చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే అంశాలతో ఈ 'మన ఊరి ప్రేమ యాణం' తెరకెక్కింది. ఎక్కడా రాజీ పడకుండా.. ప్రేక్షకులు శబాష్ అనేలా అన్ని హంగులతో అందమైన ప్రదేశాల్లో చిత్రీకరణ జరుపుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ సినిమా చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ చిత్రానికి కథ, కథనం, మాటలు, నిర్మాత, దర్శకత్వం : సూర్యతేజ పసుపులేటి, నిర్మాత: కె.ఎన్ రాజు, డీఓపీ : ఎడిటర్ : ఉదయ్‌కుమార్ జి. సంగీతం : శ్రీ వెంకట్,



# బ్యాడ్‌బాయ్ టీజర్ రిలీజ్



హీరో నాగశౌర్య కంప్లీట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బ్యాడ్‌బాయ్ కార్తీక్‌లో పవర్ ఫుల్ పాత్రలో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆయన బర్త్ డే సందర్భంగా విడుదలైన అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశారు. నూతన దర్శకుడు రామ్ దేసినా (రమేష్) దర్శకత్వంలో శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు సూపర్ హిట్ అయ్యాయి. మేకర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ నాగ శౌర్యను రగ్గడ్, ఇంటెన్స్ స్టైలిష్ న్యూ అవతార్‌లో ప్రజెంట్ చేస్తుంది. యాక్షన్ సన్నివేశాలు, హైఆక్టేన్ మూమెంట్స్‌తో మాస్ పాత్రలో పరిచయం చేస్తోంది. ఈ టీజర్‌లో శౌర్యతో పాటు విధి, సముద్రఖని, నరేష్ వికె, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రంలో ఇంటెన్స్ డ్రామా, హ్యూమరస్ కామెడీ కలగలిసి ఉన్నాయి. నాగశౌర్య స్క్రీన్ ప్రెజెన్స్, షార్ప్ డైలాగ్ డెలివరీ, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అదిరి పోయింది. వెన్నెల కిషోర్ క్యారెక్టర్ మంచి హ్యూమర్ ని ప్రామిస్ చేస్తోంది. దర్శకుడు రామ్ దేసినా అద్భుతమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను అందించారు. రసూల్ ఎల్లోర్ డైనమిక్ సినిమాటోగ్రఫీ బ్రిలియంట్ గా వుంది. హారిస్ జయరాజ్ ఎనర్జిటిక్ మ్యూజిక్ ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా వున్నాయి. బ్యాడ్ బాయ్ కార్తీక్ త్వరలో బిగ్ స్క్రీన్స్ లోకి రానుంది.

నటీనటులు: నాగశౌర్య, విధి, సముద్రఖని, నరేష్ వీకే, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్‌తదితరులు.

# 'ట్రాన్ ఆరెస్' సరైన సమయంలో వస్తుంది

డిస్నీ రాబోయే సైఫై చిత్రం ట్రాన్: ఆరెస్ ఈ వారంలో థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. దీని ప్రధాన థీమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కావడంతో, లీడ్ యాక్టర్ జారెడ్ లెటో ఈ చిత్రం 'సరైన సమయంలో' వస్తుందని నమ్ముతున్నారు. లండన్ ప్రీమియర్ సమయంలో జారెడ్ డిజిటల్ స్పైతో మాట్లాడుతూ, "ఒక విధంగా చూస్తే, ఎఐ ఒక పెద్ద సంభాషణగా మారిన సరైన సమయంలో వస్తుంది. మేము ఈ సినిమా పై 910 సంవత్సరాల క్రితం పని చేయడం మొదలుపెట్టాము. అప్పుడు ఎఐ గురించి ఎవరూ మాట్లాడేవారు కాదు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ దాని గురించి మాట్లాడుతున్నారు. ప్రతి ఒక్కరూ దాన్ని ఉపయోగిస్తున్నారు. వారు తెలిసినా లేదా తెలియకపోయినా, అది మన జీవితాల్లో ఏదో ఒక రూపంలో భాగమైపోయింది. కాబట్టి ఈ సినిమా ఈ సమయంలో వస్తుండటం ఆసక్తికరంగా ఉందని నేను భావిస్తున్నాను" అని చెప్పారు.

జారెడ్ దాదాపు ఒక దశాబ్దం పాటు ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్నవారు. అతని కోస్టార్ జోడీ టర్నర్‌స్మిత్ ఈ చిత్రం ఎఐఎథిక్స్ అన్వేషణ ప్రొడక్షన్ సమయంలో మరింత సమయోచితంగా మారిందని పేర్కొన్నారు. జోడీ మాట్లాడుతూ, "మేము దీన్ని ఒకటిన్నర సంవత్సరాల క్రితం షూట్ చేశాము. దీన్ని ఒక విధంగా ముందుగా చూసేలా చేశారు అని వివరించారు.

"సినిమా మొదట్లో ఉన్నప్పుడు మేము ఎఐ సంభాషణలో లేము. అంటే, జారెడ్ దాదాపు ఒక దశాబ్దం పాటు ఈ బౌల్డర్‌ను కొండ మీదకు నెట్టుతున్నాడు. కానీ వారు ఈ సినిమాను ప్రస్తుతం, సంబంధితంగా ఉన్న సంభాషణలో ఉంచడంలో విజయవంతమయ్యారు. అది నిజంగా అద్భుతం అన్నారు. జోడీ మరింత చెప్పుతూ "ప్రపంచస్థితిలో ఎఐకి, మాకు ఏ జవాబులు లేవు. కానీ మేము ప్రశ్నలో జీవిస్తున్నాము. మేము ప్రజలను మాతో పాటు ఎథిక్స్ గురించి, ఎఐని మానవ కేంద్రీకృతంగా ఎలా ఉంచాలి అనే ప్రశ్నలో ఉండమని అడుగుతున్నాము." ఆమె" అది అంతా డూమ్, గ్లూమ్ కావాల్సిన అవసరం లేదు అని చెప్పారు. మానవులు ఎఐని "ప్రపంచాన్ని మంచిగా మార్చడానికి ఉపయోగించగలిగితే అన్నారు. ఈ టెక్నాలజీ ఎవాన్ పీటర్స్ నటించిన జూలియన్ డిల్లింజర్ వంటి ఎథిక్స్ లేని వ్యక్తి చేతిలో ఉంటే ఏమవుతుంది. కాబట్టి ఇది గొప్పది, సంబంధితమైనది, ప్రస్తుతమైనది, ముఖ్యమైనది. జారెడ్ లెటో, జోడీ టర్నర్‌స్మిత్, గ్రెటాలీ, ఎవాన్ పీటర్స్, హాసన్ మిన్హాజ్, జెఫ్ బ్రిడ్జెస్ నటించిన ట్రాన్. ఆరెస్ 2025 అక్టోబర్ 10న ఇండియన్ థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది.



# 'సీతా పయనం' నుంచి ప్రిన్స్ ధ్రువ ఫస్ట్ లుక్



మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ సీతా పయనం. శ్రీరామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య,అర్జున్, నిరంజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. అర్జున్, ధ్రువ సర్జా పవర్ ఫుల్ పవర్ ఫుల్ పాత్రల్లో కనిపించనున్నారు.

ఈ రోజు ధ్రువ సర్జా బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఆయన ఫుల్ ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. ధ్రువ సర్జాని యాక్షన్ హల్క్ ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్ అదిరిపోయింది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్‌రాజ్, కోవైసరళ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. డిఓపి: జి బాలమురుగన్, ఎడిటర్ : అయూబ్ ఖాన్, డైలాగ్స్: సాయిమాధవ్ బుర్రా. తారాగణం: ఐశ్వర్యఅర్జున్, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్‌రాజ్, కోవై సరళ, అర్జున్, ధ్రువసర్జా. సాంకేతికబృందం:కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకత్వం: అర్జున్‌సర్జా, బ్యానర్: శ్రీరామ్. ఫిల్మ్స్ : ఇంటర్నేషనల్: సంగీతం: అనుప్ రూబెన్స్ డిఓపి: జి బాలమురుగన్ఎడిటర్: అయూబ్ ఖాన్ డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా సాహిత్యం: చంద్ర బోస్, కాసర్లశ్యామ్, పీఆర్వో: వంశీశేఖర్ : డిజిటల్ మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'ది ప్యారడైజ్ ' కోసం రాఘవ్ జూయాల్ రెడీ !




ఇప్పుడు నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ది ప్యారడైజ్ ' చిత్రంలో కూడా రాఘవ్ విలన్ గా నటిస్తున్నాడు. ప్రస్తుతం ది ప్యారడైజ్ షూటింగ్ జోరుగా సాగుతోంది. తాజాగా శ్రీకాంత్ ఓదెల తో రాఘవ్ జూయాల్ స్క్రిప్ట్ రీడింగ్ సెషన్‌లో పాల్గొన్నారు. రా సీన్స్ ను చూసి రాఘవ్ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఇక రాఘవ్ జూయాల్ త్వరలో ఈ సినిమా సెట్స్ లో చేరడానికి రెడీగా ఉన్నాడు. కాగా, రాఘవ్ జూయాల్, తన పాత్ర గురించి మాట్లాడుతూ.. దర్శకుడు శ్రీకాంత్ పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇక ఈ చిత్రంలో మోహన్ బాబు కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషలలో ఈ సినిమా విడుదలవుతోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ మార్చి 26, 2026న థియేటర్లలో విడుదల కానుంది. కాగా ఈ చిత్రానికి అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్నారు.